
GIRIDHARI Date of Posting is 1st of every month.
Postal L.C.No.H/RMY/05/2009-2011. Registered with Registrar of
News Papers of India, New Delhi. Regn.No.44892/85-1/261/05/R-III
Dated 5-1-2006 Licensed to post without prepayment











Printed by M.V.Bhadra Rao, Published by Swami Sundara Chaitanyananda on behalf of Sarvagna Cultural Trust at Hyderabad and Printed at Sri Laxmi Ganapathi Binding Works, Kovvur. Editor: C.H.Padma M.A. (Litt).

గిరిధారి

ఫిబ్రవరి 2011

శాశ్వత చందా : రూ.750/-
10 సం॥ లకు



గీతాధారి

ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి : 26 సంచిక : 3

వ్యవస్థాపకులు:

శ్రీ స్వామి సుందర చైతన్యానంద

సంపాదకులు: శ్రీమతి సి. పద్మ, M.A.

ఇందులో

ప్రార్థన 1
విషయ సూచిక 2
ఆప్త వాక్యం 3
స్వామీజీ కార్యక్రమం 12
సంపాదకీయం 13
సూర్య భగవానుడు 16
యతి పంచకం 17
స్పందన 20
భక్త విజయం 25
చైతన్య ప్రభంజనం 27
ఆశ్రమ నూతన ప్రచురణలు 40
స్వామీజీ లేఖ 41

ముఖచిత్రం :
వరంగల్ యజ్ఞ సమాపనోత్సవం
పూజ్య స్వామీజీకి సువర్ణ గండపెండేర పురస్కారం


జీవిత సభ్యత్వం - రూ. 750 /-
(10 సంవత్సరములు)

డి.టి.పి. & కవర్ డిజైన్
సుందర చైతన్యాశ్రమం, హైదరాబాద్

ప్రింటింగు : బైండింగు
శ్రీ లక్ష్మీ గణపతి బైండింగ్ వర్క్స్, కొవ్వూరు

వివరములకు: సర్వజ్ఞ కల్చరల్ ట్రస్ట్, సుందర చైతన్యాశ్రమం,
దుండిగల్ రోడ్, హైదరాబాద్ - 500 043. ఫోన్ : (08418) 255777, 255355

Visit us at : www.sundarachaitanyam.org (email : admin@sundarachaitanyam.org)



ఆప్తవాక్యం

బుద్ధిలో జ్ఞానం ఉండి, అట్టి జ్ఞానాన్ని బ్రతుకులో ఉపయోగించుకొనే వాడే బుద్ధిమంతుడు. అతడే జ్ఞానవంతు డవుతాడు.

ఆలోచించడం చేత గాక, అజ్ఞానం నిండిన బుద్ధితో అవసరాలు తీర్చుకోవడమే పరమావధిగా పెట్టుకొని బ్రతికేవాడు అయోగ్యుడు లేదా అభాగ్యు డవుతాడే గాని బుద్ధిమంతుడు కాలేడు. జ్ఞానవంతుడు కాబోడు.

దేహంలో రక్తం చక్కగా, సహజంగా, నిరాటంకంగా ప్రవహిస్తూ ఉంటే, వ్యక్తి ఆరోగ్యంగా ఉంటాడు. అలాగే, బుద్ధిలో నడిచే భావాలు ధర్మయుతంగా ఉంటే, బ్రతుకులో శాంతి నెలకొని ఉంటుంది.

మనం ఎక్కడ బ్రతుకుతున్నాం?
మన బ్రతుకులో ఏమి జరుగుతోంది? అనేది ముఖ్యం కాదు.

మన బుద్ధిలో ఏం జరుగుతోంది?
మన మనస్సు ఏం ఆలోచిస్తోంది? అనేదే ప్రధానం.

ఈ విధమైన అంతరేక్షణలో అవగాహన శుద్ధి పడుతుంది. బుద్ధి కుదుట పడుతుంది. బ్రతుకు శాంతి నిలయ మవుతుంది. ఇదంతా ధర్మం. ధర్మజీవనం.

సుఖం చ న వినా ధర్మాత్
తస్మాత్ ధర్మ పరో భవేత్,

ధర్మం లేని చోట సుఖం మిగలదు.
కనుక, ధర్మపరుడవై జీవించు అన్నది శాస్త్రం.

ధర్మాలు ఎన్నో ఉన్నాయి. ధర్మావగాహన బ్రతుకుకు ప్రాణవాయువు లాంటిదే అయినా, ధర్మాన్ని అందరూ అర్థం చేసుకోలేరు. శుద్ధి పడిన బుద్ధి లోనే ధర్మం పల్లవిస్తుంది. శుద్ధ బుద్ధి గల భాగ్యవంతుల బ్రతుకుల లోనే అది ఫలిస్తుంది.

యస్మాత్ న ఉద్విజతే లోకః
లోకాత్ న ఉద్విజతే చ యః - మన వల్ల లోకం బాధ పడకూడదు. అలాగే లోకం వల్ల మనకు కూడా బాధ లేకుండా చూసుకోవాలి, చేసుకోవాలి అనే ధర్మాన్ని, తల్లి బిడ్డకు



210 వ జ్ఞాన యజ్ఞము



కర్నూలు

మున్సిపల్ హైస్కూలు


ఎగ్జిబిషన్ మైదానములో

30-1-2011 నుండి 6-2-2011 వరకు

పూజ్య గురుదేవులు

శ్రీశ్రీశ్రీ స్వామి సుందర చైతన్యానందుల వారిచే

అమృతోపన్యాసములు



సాయంత్రం :- 6.30 నుండి 8.15 వరకు

భగవద్గీత - 12 వ అధ్యాయము - భక్తి యోగము

ఉదయం :- 6.00 నుండి 7.15 వరకు

శ్రీ ఆదిశంకరాచార్య స్వామి విరచితం **శ్రీ దక్షిణామూర్తి స్తోత్రము**


ప్రారంభ సభ : 30-1-2011 ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు

13-2-2011. .... ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు

హైదరాబాద్ సుందర చైతన్యాశ్రమంలో పూజ్య స్వామీజీ ఉపన్యాసము



211 వ జ్ఞాన యజ్ఞము



రాజమండ్రి

సుబ్రహ్మణ్య మైదానములో

20-2-2011 నుండి 27-2-2011 వరకు

పూజ్య గురుదేవులు

శ్రీశ్రీశ్రీ స్వామి సుందర చైతన్యానందుల వారిచే

అమృతోపన్యాసములు

సాయంత్రం :- 6.30 నుండి 8.15 వరకు

శ్రీమద్భగవద్గీత - 15 వ అధ్యాయము - పురుషోత్తమప్రాప్తి యోగము

ఉదయం :- 6.00 నుండి 7.15 వరకు

భగవాన్ శ్రీ రమణ మహర్షి విరచితం **ఉపదేశసారము**

ప్రారంభ సభ : 20-2-2011 ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు

సంపాదకీయం

ప్రార్థనా కుసుమం

ఆదిత్యుడు నిత్యము తూరుపునే ఉదయిస్తాడు. పడమర లోనే అస్తమిస్తాడు. కాల కడలిలో ఎన్నో యుగాలు దొర్లిపోయాయి. మరెన్నో నూతన సంవత్సరాలు అలల్లాగా లేచి, పడి పోయాయి. అయినా ప్రతి ఉషస్సులో అదే శోభ. అదే సౌందర్యం. అదే వైభవం. అందుకే ప్రతి రోజూ సూర్యోదయం నిత్య నూతనమే.

పక్షులు పాడే సుప్రభాతాలతో, వృక్షాలు చేసే పుష్పార్చనలతో, మంచు బిందువుల అభిషేకాలతో, పైరు పంటలు సమర్పించే నైవేద్యాలతో, వాయుదేవుడు వీచే వింజామరలతో ఆదిత్యుడు ప్రతి నిత్యము ఒక ఉత్సవంగా ఉదయిస్తాడు. ఇది దినరాజు వైభవం. లోకనాథుని ప్రాభవం.

సృష్ట్యాది నుండి ఉన్న సూర్య భగవానుడు పురాతనుడు, సనాతనుడు. సూర్యుడు ప్రకాశింప చేసే ప్రపంచం మాత్రం అటు సనాతనమూ కాదు; ఇటు వినూతనమూ కాదు. ప్రపంచం ప్రవాహ నిత్యత్వం కలది. నిన్న ఉన్నట్లు నేడు లేకున్నా, నేడు ఉన్నట్లు రేపు ఉండక పోయినా - నీరు మారుతున్నా నది కొనసాగినట్లు - ప్రపంచం నిత్యము మార్పు చెందుతూనే తన మనుగడను సాగిస్తూ ఉంటుంది. నీరు ఇంకిపోతే నది లేదు. మనిషి తరించినా, అంతరించినా ప్రపంచం లేదు.

నిద్ర లేచింది మొదలు 'రోజులు మారిపోయాయి, ప్రపంచం మారిపోయింది' అని మనిషి వాపోతుంటాడు. సృష్టిలో చూడగా ఏదీ మారలేదు. ఉదయాస్తమయాలు మారలేదు. ఋతువుల క్రమం మారలేదు. గ్రహాల గమనాలు మారలేదు. గిరులు, తరువులు మారలేదు. పశుపక్ష్యాదులూ మారలేదు. మనిషి తానే మారాడు. మనిషి మనస్సు మారింది. అతని ఆలోచనా సరళి మారింది. అలవాట్లు మారాయి. అభీష్టాలు మారాయి. జీవిత విలువలు మారాయి. జీవన విధానం మారింది.

మనిషి తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చూస్తున్నాడే గానీ ప్రపంచాన్ని చూసే తనను చూడలేక పోతున్నాడు. మారే ప్రపంచంలో తానూ ఒక భాగమే నని; ప్రపంచం లోని మార్పులకు తాను కూడా కారణమే నని; ప్రపంచం అంటే తన గృహం బయట ఉన్నదే కాదు, తన దేహేంద్రియ మనోబుద్ధులు కూడా ప్రపంచమే అనే సత్యాన్ని గుర్తించలేక పోతున్నాడు. ప్రపంచం మరో విధంగా ఉండాలని ప్రపంచాన్ని సృష్టించిన పరమాత్మే అనుకోవడం లేదు. మరి మనిషి ఎందుకు అనుకుంటున్నాడు? ప్రపంచంలో ఉన్న వాటిని

పాలు పట్టించినట్లు, గీతామాత గీతా భక్తునికి పట్టించింది. ఈ రెండు విషయాలను ఈ మాసం ఆప్తవాక్యంగా చెప్పుకుందాం.

ఈ ప్రపంచంలో ఉన్నవి, లేదా ఉన్నవారు మూడు విధాలుగా మన దృష్టికి అందడం జరుగుతోంది. (1) మనకు నచ్చేవి (2) మనకు నచ్చనివి (3) అటు ఇటు గాక తటస్థంగా ఉండేవి.

నచ్చేవి కంట బడితే మనకు సంతోషం కలుగుతుంది. నచ్చనివి ఎదురైతే బాధ లేదా దుఃఖము సంభవిస్తుంది. తటస్థాలు ఉదాసీనతను కలిగిస్తాయి.

వస్తు ప్రపంచంలో ఏవేవో ఉన్నాయి. ఎవరెవరో ఉన్నారు. ఇవేవీ మనం సృష్టించినవి కావు. మనం పుట్టక ముందే విషయ ప్రపంచం ఉంది. మనకు అర్థం కాకపోయినా, అది అలా ఉండటంలో అర్థం ఉంది. అదే నియతి. అదే ధర్మం.

ఏది ఎలా ఉందో, ఎవరు ఎలా ఉన్నారో, అవి అలా ఉండటం వెనుక ఉండేది ఏదో కాదు; ధర్మమే. ఇదే మనం అర్థం చేసుకో దగింది. జీవితంలో ఆచరణ యోగ్యమైనది.

ఒక వ్యక్తి - భార్య కావచ్చు, భర్త కావచ్చు, అమ్మ కావచ్చు, నాన్న కావచ్చు, అధికారి కావచ్చు - వారు మన దుఃఖానికి కారణం అని మనం అభిప్రాయ పడినపుడు, వారు మారడం వల్లే మనం సుఖ పడగలం అని భావిస్తాము. వారు మారక పోవడం వల్లే మనకు దుఃఖం ప్రాప్తించింది అని నిర్ణయించు కుంటాము.

ఇది వాస్తవమా?
కానే కాదు. ముమ్మాటికీ కాదు. వారు మారక పోవడం వల్ల కాదు మనకు దుఃఖం. వారు మారలేరు, మారే స్థితిలో లేరు అనే సత్యం తెలియక పోవడం వల్లనే దుఃఖం.

మన భావాలకు అనుగుణంగా అన్యులు ప్రవర్తించక పోవడమే మన దుఃఖానికి కారణమైతే, మనల్ని దుఃఖపెట్టింది అన్యులు కారు. వాళ్ళు అలా ఉండాలి అని ఆశించిన మన భావనే మనల్ని దుఃఖానికి గురి చేసింది అనేది అక్షర సత్యం.

ఇతరుల హితమును కాంక్షించి, వారు అలా ఉండాలి - ఇలా ఉండాలి అని మనం ఆశించడంలో తప్పు లేదు. మనం ఊహించినట్లు వాళ్ళు ఉండలేక పోతున్నారు. ఉండగలిగితే ఉండే వారే నేమో! ఉండలేక పోవడం వ్యక్తి అశక్తత కావచ్చు. అసమర్థత కావచ్చు, అలవాట్లు కావచ్చు, మరేదైనా కావచ్చు. ఇంతకీ మనం నిందించేది వ్యక్తి అశక్తతనా? లేక అశక్తత గల వ్యక్తినా? ఇది కాస్త లోతుగా ఆలోచించ దగిన విషయం.

ఒక వ్యక్తిని ఆజ్ఞాపించే హక్కు మన కెక్కడిది?

అతడు ఇలాగే ప్రవర్తించాలి అని శాసించడంలో ఔచిత్య మేపాటిది?

ఈ విధమైన హక్కు సముచితమే అనుకుందాం. ఆ హక్కును అతడు కూడా మన విషయంలో వినియోగించుకొనే అవకాశం ఉంటుంది కదా? మనమే మారాలని అతడు వాదిస్తే, మనం చేయ గలిగింది ఏముంటుంది?

ప్రతి ఒక్కరు మరొకరి జీవితం మీద తెలిసో, తెలియకో ఇలా దాడి చేస్తూనే ఉన్నారు. ఈ ప్రయత్నాలు ఫలించేవి కావు. ఆరాటాలు అభివృద్ధిని అందించవు. పోరాటాలు ప్రశాంతతను ప్రసాదించవు. పైపెచ్చు ప్రగతిని పాడు చేస్తాయి. ఒక దశలో బ్రతుకునే పతనావస్థకు చేర్చుతాయి.

ఆవేశాలే ప్రేమలై పెళ్ళిళ్ళు చేస్తాయి.
ఆవేశాలే పగలై విడాకు లిప్పిస్తాయి.

ఎవరు ఎలా ఆలోచించినా, ఎవరు ఎలా ప్రవర్తించినా, మనం అడ్డు పెట్టకుండా వారి స్వేచ్ఛను వారికి ఉంచితే సరిపోతుంది. వాళ్ళు అలా ఆలోచించడం వెనుక, ఆచరించడం వెనుక నియతి ఉంది అనేది మనం మరచి పోకూడదు.

మార్చడం దుర్లభం
మారడం సులభం.

అయినా,
ఒకరు మరొకరితో కలిసి జీవించి నంత మాత్రాన మార్పులకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందా? ఒకవేళ ఉంటే, అలా ఉండటానికి హేతు వేమిటి? సంబంధాలా? బాంధవ్యాలా? ఎవరికి ఎవరితో సంబంధం? ఎవరితో ఎవరికి బాంధవ్యం?

విచార్యమాణే న కస్యాపి
కశ్చిత్ బంధుః।

విచారించి చూస్తే, ఎవరూ ఎవరికీ బంధువు కాదు. ఎవరికీ ఎవరి తోనూ స్థిరమైన బంధుత్వం లేదు. పుట్టక ముందు లేదు. చచ్చిన తరువాత ఉండదు. మధ్యలో ఉంది కదా అనుకుందా మంటే అదీ ఒక విధంగా లేదు.

ఉన్నవి ఏవైనా, ఏదో విధంగా, ఎప్పుడో ఒకప్పుడు వీడి పోతూనే ఉంటాయి. బ్రతికున్న కాలంలో అవి పోయాయి - ఇవి పోతున్నాయి అని ఏడుస్తూ ఉంటాము. చనిపోయే టప్పుడు మనం అన్నిటిని విడిచిపెట్టి పోతున్నామని దుఃఖిస్తూ పోతాము.

ఉండినా, పోయినా
బాంధవ్యాలన్నీ బంధాలే.

దుఃఖదాయకాలే - ఈ సత్యాలను బుద్ధికి పట్టించి బ్రతుకును కొనసాగిస్తే, ఇతరులను బాధించకుండా మన బ్రతుకును మనం సజావుగా సాగించవచ్చు.

ఇక గీతమ్మ చెప్పిన రెండో విషయం.
లోకం వల్ల మనం శోకానికి గురి కాకూడదు అనే విషయం.

ఇతరులు మనకు కష్టాన్ని కలిగించడం అనేది వారి భావాలను మనం అర్థం చేసుకోవడాన్ని బట్టి, వాళ్ళను మనం అంగీకరించి అనుమతించే దాన్ని బట్టి ఉంటుంది.

మన దుఃఖానికి
మన ఆందోళనకి
మన భయానికి కారణం మనమే గాని ఇతరులు కానే కారు.

మన ఆలోచనల మీదనే మనకు పట్టు లేదు. మన ఊహల పునాదు లెక్కడో మనకే అర్థం కావడం లేదు. ఇతరులు మన విషయంలో చేసే ఆలోచనల్ని గుర్తించడానికి, నిర్ణయించడానికి మన దగ్గరున్న కొలబద్ద ఏమిటి? ఆధార మేమిటి?

ఎవరు ఎలా ఆలోచిస్తారో వారికే తెలియదు. ఒకరి ఊహలు మరొకరి మనస్సు లోకి అనుకున్నంత సులభంగా దూరవు. ఎవరి ఊహలు వారివి. ఎవరి భావాలు వారివి.

మన విషయంలో మనపై మనకున్న అభిప్రాయాలతో శాస్త్రం చక్కగా విభేదిస్తోంది. మనల్ని గూర్చి మనం ఆలోచించే విధానమే అశాస్త్రీయ మైనపుడు, ఇతరులు మన విషయంలో చేసే ఆలోచనలను గురించి మనం ఎలా శాస్త్రీయంగా ఆలోచించగలం? ఆకాశంలో పయనించే పక్షి జాడలను పట్టుకోగల రేమో గాని అన్యుల ఆలోచనా సరళిని పట్టుకోవడం సాధ్యమా?

ఇతరుల ఆలోచనలే మనకు అర్థం కానపుడు, వారు ఆలోచిస్తున్నట్లుగా మనం లేమని నిరూపించుకోవడానికి శ్రమించడం, ఆందోళన చెందడం ఎంతవరకు సమంజసం?

మన సుఖం ఇతరుల అభిప్రాయాల మీద ఆధారపడి ఉన్నదని భావించడమే మన దుఃఖానికి ఒక ప్రబలమైన కారణము అవునో కాదో ఎవరికి వారుగా విశ్లేషించి అర్థం చేసుకోవాలి.

మన సుఖం ఇతరుల భావాలపై ఆధారపడి ఉన్నట్లైతే, మన సుఖాన్ని నిర్దేశించే వాళ్ళు

అన్యు లవుతారు. వ్యక్తులు మన సుఖానికి కారణభూతు లైతే, మన సుఖాన్ని శాసించేది ప్రపంచ మవుతుంది. ఇదే వాస్తవ మైతే, జీవితంలో మనం సుఖించడ మనేది ఎండమావి నాశ్రయించి దప్పిక తీర్చుకోవడమే అవుతుంది.

అర్థం కానివి ఎలా బాధిస్తాయి? మరో విధంగా అర్థం కావడం వల్ల బాధిస్తాయి. చేయకూడని ఆలోచనలు చేస్తూ పోతే ఎదురయ్యే వన్నీ ఆవేదనలే. అగచాట్లే.

మనల్ని గురించి అన్యులు చేసే ఆలోచనలు, మన విషయంలో అన్యులు ప్రదర్శించే ప్రవర్తన, ఇవే మన దుఃఖానికి కారణమైతే, మనల్ని బాధకు గురి చేసింది అన్యుల ఆలోచనలు కావు. వాళ్ళు ఇలా ఆలోచిస్తున్నారు అని నిర్ణయించే మన ఆలోచనే మన దుఃఖానికి కారణము.

ఇతరుల ఆలోచనలు మనల్ని బాధించ లేవు. మనల్ని దుఃఖానికి గురి చేసే టంతటి తెలివైనది కాదు ఈ ప్రపంచం. లేని విలువను మాయా ప్రపంచానికి చుట్టబెట్టి, లేని వెలుగును జగతికి అంటగట్టి, మన ప్రజ్ఞను మనమే దిగజార్చు కుంటున్నాము. మన దీపాన్ని మనమే ఆర్పుకుంటున్నాము.

ఎవరూ మార నవసరం లేదు.
మనం మారితే సరిపోతుంది.

ఎవరి ఆలోచనలు ఎటు పోయినా నష్టం లేదు.
మన ఆలోచనలు ఎటు పోతున్నాయో మనకు స్పష్టం కావాలి.

అద్భుతమైన, అనూహ్యమైన నియతితో సాగిపోయే ఈ ప్రపంచంలో ఏది ఎలా ఉన్నా, ఎవరు ఎలా ప్రవర్తించినా, వాటి వెనుక ధర్మం ఉంది. ధర్మబద్ధంగా సాగిపోయే వాటిని అంగీకరించాలే గాని, వాటితో విభేదించ కూడదు. అలా విభేదించడం వాస్తవానికి ధర్మంతో విభేదించడమే. ధర్మంతో విభేదించడము అంటే ధర్మ రూపంలో ఉన్న దైవంతో విభేదించడమే.

అర్థమైందని అనుకుంటున్నాను.
అర్థమయ్యేలా చెప్పగలిగా నని భావిస్తున్నాను.

కనుక,
మన సంకల్పాలు, సంకల్పాలు సృష్టించే సంబంధాలు ధర్మంతో ముడిపడి ఉండాలి.
మన భావాలు, భావాల నుండి జనించే బాంధవ్యాలు దైవంతో పెనవేసుకొని పోవాలి.

ఉన్నట్లుగా అంగీకరించలేక పోతున్నాడు కనుక. మార్పుకు ఆధారమైన నియతి రూపంలో ఉన్నది నియంతే నని గుర్తించలేక పోతున్నాడు కనుక.

ఉదయం పూజకు ఉపక్రమిస్తూనే, 'ఈ కలి దోష మేమిటో! పుష్పాలలో సుగంధం కూడా లేదు' అనుకుంటాడు. తన లోని భావ సౌరభాన్ని భగవంతుడికి సమర్పించ వచ్చు కదా! ఫలాలలో మాధుర్యం లేదంటాడు. తన పలుకులలో మాధుర్యాన్ని నింపవచ్చు కదా! నీళ్ళలో స్వచ్ఛత లేదంటాడు. కన్నీళ్ళతో శ్రీచరణాలను కడగవచ్చు కదా!

మనిషి ఆంతర్యంలో లేని దేమిటి? భక్తిలో సమకూరని దేది? పత్రం పుష్పం ఫలం తోయం - అన్నీ మనసు లోనే ఉన్నాయి. ప్రపంచం కలుషిత మైతే నేమి? అంతర్యం నిర్మలంగా, నిశ్చలంగా, నిరాడంబరంగా ఉండ గలిగితే మానస పూజతో పరమాత్మను వశ పరచుకో వచ్చు, పరవశింప చేయవచ్చు. బాహ్య కాలుష్యాన్ని లోనికి రానివ్వకుండా చూసుకో గలిగితే చాలు. మనసు మనసులో ఉండిపోతుంది. తనలో తాను ఉండగల మనస్సే దేవాలయం. శాంతినిలయం.

బాహ్యం లోని శబ్దాది విషయాలు మనస్సు లోకి ప్రవేశించ డానికి శ్రోత్రాది ఇంద్రియాలే ద్వారాలు. మనస్సు ఎల్లప్పుడూ శాంతినే వాంఛిస్తూ ఉన్నా, ఇంద్రియాలు వార్తాహరులుగా వ్యవహరించి మనస్సును బలవంతంగా విషయ ప్రపంచం లోకి ఈడుస్తాయి. ఇంద్రియ సంయోగం వల్ల బహిర్ముఖ మయ్యే మనస్సును అంతర్ముఖం గావించి సత్య దర్శనం చేసే సామర్థ్యాన్ని పొందేందుకు సాధకుడు పరమాత్మను ప్రార్థించాలి. పవిత్రమైన శబ్దాలు వినడం వల్ల, పవిత్రమైన దృశ్యాలు చూడటం వల్ల, పవిత్రమైన విషయాలు చింతించడం వల్ల మనస్సు పవిత్ర మవుతుంది. పవిత్రమైన మనస్సే ప్రశాంతంగా గురుబోధను ఆలకించ గలుగుతుంది. శాంతి లేకుండా చేసే శ్రవణం, శాంతి లేకుండా సాగించే మనన నిదిధ్యాసనలు ప్రమాణ ఫలాన్ని అందించ లేవు. అందుకే 'సన్న్యస్య శ్రవణం కుర్యాత్' అన్నది శాస్త్రం. లౌకికమైన విషయాలను, కుటుంబ వ్యవహారాలను, ఆకలిదప్పులను సైతం విస్మరించి గురుబోధను ఆలకించాలి. మనస్సు ఒక కాలంలో రెండు పనులు చేయలేదు కనుక పూర్ణ అవధానంతో శ్రవణం చేసిన వారికే గురుబోధ ఫలిస్తుంది.

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః ।
భద్రం పశ్యేమాక్షభి ర్యజత్రాః ।
స్థిరై రంగై స్తుష్టు వాగ్ంస స్తనూభిః ।
వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః ।
స్వస్తి నః పూషా విశ్వవేదాః ।

స్వస్తి న స్తార్క్ష్యో అరిష్ట నేమిః ।
స్వస్తినో బృహస్పతి ర్దధాతు ।
ఓం శాంతిః శాంతిః శాంతిః

ఓ దేవతలారా! మా చెవులతో శుభమైన దానినే వినెదము గాక! ఓ పూజనీయులారా! మా నేత్రాలతో శుభప్రదమగు దానినే దర్శించెదము గాక! ఓ దేవతలారా! మాకు దృఢమైన దేహమును, దేహాంగములను ప్రసాదించండి. మేము జీవించినంత కాలము మిమ్మల్ని స్తుతిస్తూ, నుతిస్తూ దేవహితంగా బ్రతుకుతాము. సనాతన ఋషులచే స్తుతింప బడిన ఇంద్రుడు మాకు శుభము నొనగూర్చు గాక! సర్వజ్ఞుడైన సూర్యుడు మాకు శుభమును కలుగజేయు గాక! కీడును తొలగించు వాయువు మాకు శుభము ననుగ్రహించు గాక! మా లోని ఆధ్యాత్మిక ఐశ్వర్యమును రక్షించి కాపాడు బృహస్పతి మాకు శుభమును ప్రసాదించు గాక!
ఓం శాంతిః శాంతిః శాంతిః.

ఆయుష్షు, ఆరోగ్యము, ఆధ్యాత్మికము - ఈ మూడూ పూర్ణంగా లభించి నపుడే మానవ జీవితం సాఫల్యాన్ని పొందుతుంది. ఇంద్రియ నిగ్రహం లేని ఆధ్యాత్మిక సాధనలు నిష్ఫలములు.

పాపానికి ప్రయత్నం అవసరం లేదు - పుణ్యానికే కావాలి.

రాగానికి ప్రయత్నం అవసరం లేదు - త్యాగానికే కావాలి.

ఇంద్రియ లోలత్వానికి ప్రయత్నం అవసరం లేదు - ఇంద్రియ నిగ్రహానికే కావాలి. జన్మజన్మలలో మనస్సు తయారు చేసుకున్న కాలుష్యాన్ని తృటిలో త్రుంచగల శక్తి పరమాత్మకి ఉంది.

'శాంతి! శాంతి!' అనే నినాదాల వల్ల మనిషికి శాంతి రాదు. 'సంయమనం పాటించండి! శాంతిగా వ్యవహరించండి!' అనే ఆదేశాల వల్ల ప్రపంచంలో శాంతి రాదు. శాంతి ఎక్కడ నుండో వచ్చేది కాదు. ఉన్నదే. శాంతి మనిషి స్వరూపం. బుద్ధిలో ప్రతిబంధకాలను తొలగిస్తే మిగిలేది, వెలిగేది శాంతే. ప్రతిబంధకాలను తొలగించు కొనేందుకే ప్రార్థనలు.

'నీ కృషిలో ఫలించనిది పరమాత్మ కృపలో ఫలిస్తుంది' - ఇది గురుదేవుల మాట. అనుభవామృత మూట. సనాతన ధర్మ బాటలో అందే విజ్ఞాన ఊట.

జై జై గురుదేవ!

సి. పద్మ

సూర్య భగవానుడు

స్వామి సుందర చైతన్యానంద

దీపం సర్వ తమోపహం - సమస్త చీకటిని పోగొట్టేది దీపం. చీకట్లో మనము సాధించే దంటూ ఏదీ ఉండదు. ఏది సాధించినా వెలుతురు లోనే. కనుకనే,

దీపేన సాధ్యతే సర్వం సంధ్యా దీప నమోస్తుతే

అని సాయం సంధ్యా సమయాన దీపాన్ని వెలిగించి నమస్కరిస్తాము. సాయంత్రాలలో ఎవరి గృహాలలో వాళ్ళు దీపాలను వెలిగించుకుంటాం. కాని ఉషోదయ సమయాన, విశాలమైన చీకటి విశ్వంలో పరమాత్మ సూర్యదీపాన్ని వెలిగిస్తున్నాడు.

అందరి కొరకు పరమాత్మ చేసిన ఈ పవిత్ర యజ్ఞ కార్యక్రమాన్ని తిలకించి, మేను పులకించి, మనస్సు పరవశించి, చేతులు జోడించి సూర్యునికి నమస్కరిస్తున్నాము. ఇదే సూర్యోపాసన. అనాదిగా ఈ పవిత్ర భారతావనిలో సాగుతున్న నిత్యదేవతారాధన.

సర్వాంతర్యామి యైన పరమాత్మను మనం వీక్షించలేము. ఆయన దివ్య విభూతులను వీక్షించట మంటే పరమాత్మ వైభవాన్ని దర్శించటమే. ఇది సుస్పష్టంగా సూర్యుని ఆరాధించుటలో గోచర మవుతుంది. కనుకనే,

సూర్యః ప్రత్యక్ష దేవతా - సూర్యుని ప్రత్యక్షదైవంగా కీర్తించారు. సూర్యుడు కేవలం వెలుతురును, వేడిని ఇచ్చే అగ్నిగోళం కాదు. జీవనాన్ని ప్రసాదించే అమృత భాండము.

వెలుగు, వేడి అనేవి విద్యుత్తు నుండి కూడా లభిస్తాయి. జీవశక్తి సూర్యుని నుండే లభిస్తుంది. భూమి నుండి ఆహారము, నీరు లభిస్తే, సూర్యుని నుండి జీవశక్తి లభిస్తున్నది. భూమి కూడా సూర్యకుటుంబము లోనిదే. ఆ సూర్యుని లోని శక్తి పరమాత్మయే. ప్రకాశం లేకపోతే సూర్యుడు లేడు. రవి లేనిచో చంద్రుడు లేడు. భూమి లేదు. ఏ శక్తి ఉండుట చేత సూర్యుడు సూర్యుడుగా ఉన్నాడో, ఏ సూర్యుడు ఉండుట చేత చంద్రుడు చంద్రుడుగా, భూమి భూమిగా మిగిలి యున్నవో - అట్టి దివ్యప్రకాశము తానే నని శ్రీకృష్ణపరమాత్మ గీత - విభూతి యోగంలో తెలిపారు.

ఆదిత్యానాం అహం విష్ణుః జ్యోతిషాం రవిః అంశుమాన్

ద్వాదశాదిత్యులలో తాను విష్ణువట. వెలిగే వాటిలో తాను రవియట.

కనుక సృష్టి స్థితిలయాలు పరమాత్మ కార్యాలైతే స్థితికి ప్రధానంగా గోచరిస్తున్న సూర్యభగవానుడు పరమాత్మ ప్రతిరూపంగా, ప్రతిమగా పూజ లందుకుంటున్నాడు.

పరమాత్మ దివ్యవిభూతులను ప్రదర్శించే పవిత్ర రూపాలలో అదితి పుత్రుడైన సూర్యదేవుడు ఆదియై ఆదిత్యుడని పిలువబడి, వారం ప్రారంభమైన ఆదివారము నాడు మన అర్చన లందుకొంటున్నాడు. తిమిరహరుడు, ప్రత్యక్ష భగవానుడు అయిన సూర్యదేవుని మనమూ అర్చించి తరించెదము గాక!



యతి పంచకము

సి.పద్మ

పూజ్య గురుదేవులు హైదరాబాద్ ఆశ్రమంలో శ్రీ శంకరాచార్య స్వామి రచించిన 'యతి పంచకము' పై జనవరి 9 వ తేది నుండి 13 వ తేది వరకు వరుసగా అయిదు రోజులు ప్రవచించారు. జంటనగర వాసులే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా సత్సంగ సభ్యులు, భక్తులు వచ్చి ఆశ్రమంలో బస చేసి ప్రవచనాలను ఆలకించారు. అయిదు శ్లోకాలపై అయిదు రోజుల పాటు సాగిన గురుదేవుల ప్రవచనాలు అయిదు డి.వి.డి.లలో పొందు పరచబడి భక్తుల వినియోగార్థం ఆశ్రమ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయి.

యతి అంటే జీవన్ముక్తుడు. సిద్ధ పురుషుడు. ఆత్మజ్ఞాని. బ్రహ్మాత్మ జ్ఞానం కలిగిన మహాముని. సిద్ధ పురుషుడి జీవన శైలి ఎలాగైనా ఉండవచ్చు. అతనిని ప్రశ్నించే సాహసం సమాజం ఎన్నడూ చేయకూడదు.

యోగరతో వా భోగరతోవా సంగరతో వా సంగ విహీనః।
యస్య బ్రహ్మణి రమతే చిత్తం నందతి నందతి నందత్యేవ ॥

'యోగంలో ఉండనీ, భోగంలో ఉండనీ, సమాజంలో మెలగనీ, లేదా ఏకాంతంలో వెలగనీ, ఎవని మనసు సదా పరమాత్మలో విలీనమై ఉందో అతడే ఆనందాన్ని పొందుతాడు'.

అతడు సకలాభరణ భూషితుడై, సర్వ ఆడంబరాలతో జనకునిలా మెలగవచ్చు. లేదా నిరాడంబరంగా, కేవలం కౌపీనాన్ని ధరించి దర్శన మివ్వవచ్చు. అతడు చక్రవర్తిలా సింహాసనం పై కూర్చోవచ్చు. లేదా పిల్లవాని వలె, పిచ్చివాని వలె తిరుగుతూ కనిపించ వచ్చు. రమణ భగవానునిలా ఆశ్రమానికి పరిమితమై మౌనంగా కూర్చోవచ్చు. లేదా ఒక వివేకానందుని లాగా, లేదా స్వామి రామతీర్థ లాగా సుడిగాలిలా సంచరిస్తూ, మేఘంలా గర్జిస్తూ ప్రపంచంలో అనుగ్రహ భాషణాలను కురిపించ వచ్చు. ఏది చేసినా ఏది చేయకున్నా తాను అకర్తే. కర్మాకర్మ వికర్మలకు అతీతమైన వాడు. కనుక యతి నిత్యముక్తుడు. ఆప్తకాముడు. కృతకృత్యుడు.

ప్రవచన సారాంశము

ఈ ప్రపంచంలో తెలుసుకో దగినవి రెండే ఉన్నాయి. ఒకటి నీవు; రెండవది నీవు కానివి. నీవు ఒక్కడివి. నీవు కానివి అనేకం. ఒక్కడి వైన నీవు, నీవు కాని అనేకమైన వాటి చేత బాధింప బడుతూ ఉన్నావు. నిన్ను నీవు ఎప్పుడూ బాధించుకోవు. నీవు కానివే నిన్ను బాధిస్తూ ఉన్నాయి. ఇదే దుఃఖం. అంటే, నిన్ను దుఃఖ పెట్టేవి ఏవైనా నీవు కానివే అని అర్థం. అవి వస్తువులు కావచ్చు, విషయాలు కావచ్చు, లేదా వ్యక్తులు కావచ్చు. చివరికి దేహానికి సంబంధించిన అనారోగ్యమైనా, మనస్సుకు సంబంధించిన ఆవేదన లైనా నీవు కానివే. అందుకే అవి నిన్ను బాధిస్తూ ఉన్నాయి. దుఃఖాన్ని కలిగించేది ఏదైనా బంధమే.

అదే సంసారం. ఎవరి సంసారంలో అయినా సుఖదుఃఖాలే ఉన్నాయి.

సంసారం లోని సుఖదుఃఖాలు మారుతూ ఉంటాయి కనుక, సంసారం ఎప్పటికీ అర్థం కాదు. *ఆగమాపాయినాః అనిత్యాః* అనిత్యమైన సుఖదుఃఖాల వలయమే సంసారం.

మరి ఇటువంటి సంసారంలో భాగ్యవంతు లెవరు? భాగ్యా లున్నవారు కూడా బాధపడుతూనే ఉన్నారు కనుక భాగ్యాలు భాగ్యాలు కావు. భాగ్యాలు, అభాగ్యాలు రెండూ దౌర్భాగ్యాలే అని తెలిసి రెండిటి నుండి విడిపడ్డ వాడే నిజమైన భాగ్యవంతుడు. ముడిపడి పోవడం బంధం. విడిపడి ఉండటం మోక్షం. నీవు కాని వాటిలో భాగ్యం లేదు. నిన్ను నీవు పొందడం లోనే భాగ్యం ఉంది. ఇక్కడ పొందడం అంటే తెలుసుకోవడం అని అర్థం. ఏమని? నీవే సుఖ స్వరూపమని. నిత్యసుఖం నీవే నని. నీ సుఖం ఒక ప్రత్యేకమైన వ్యక్తి మీద గాని, విషయం మీద గాని, సన్నివేశం మీద గాని ఆధారపడి లేదని. ఈ జ్ఞానం పరోక్షమైతే అది వస్తూ పోతూ ఉంటుంది. అపరోక్షమైతే సుస్థిరంగా నిలిచి ఉంటుంది. శ్రుతి, యుక్తి, అనుభవం - ఈ మూడూ ఉన్నప్పుడే జ్ఞానం సుస్థిరంగా నిలుస్తుంది.

యస్య స్థితా భవే త్ప్రజ్ఞా యస్యానందో నిరంతరః।
ప్రపంచో విస్మృత ప్రాయః స జీవన్ముక్తః ఇష్యతే॥

'ఎవరి జ్ఞానమైతే సుస్థిరంగా ఉంటుందో, ఎవరి ఆనందం ఎల్లప్పుడూ భగ్నం కాకుండా ఉంటుందో, ఎవరి దృష్టిలో ప్రపంచం విస్మృత ప్రాయమో అతడే నిత్యముక్తుడు'. తానే ఆత్మ అనే జ్ఞానం కలిగిన వాడు ఏది ఉన్నా, ఏది లేకున్నా భాగ్యవంతుడే. ఎందుకని? తన ఆనందానికి మరొక దాని పైన ఆధారపడని స్వేచ్ఛా జీవి కనుక. **కౌపీన వన్తః ఖలు భాగ్యవంతః** . అతడే యతి. సిద్ధపురుషుడు. కౌపీనవంతుడైనా అతడు భాగ్యవంతుడే.

అతడిది అనుభవానందం కాదు; ఆనందానుభూతి. అతడిది **దుఃఖ అస్పృష్ట నిత్య సుఖ స్వరూపం.** అంటే దుఃఖం చేత ఎప్పుడూ స్పృశింప బడనటు వంటి నిత్య సుఖ స్వరూపం అని భావం.

కదలి వచ్చిన దైవం - కళ్ళ ముందే వైభవం

ఇది, యతి పురుషుని జీవన వైభవం. అటు సిద్ధ పురుషుని ముక్త స్థితిని, ఇటు సిద్ధి కొరకు యత్నించే సాధకుని కర్తవ్యాన్ని, అంటే సాధ్యసాధనాలను రెండిటిని ఈ పంచకం విశద పరుస్తూ ఉంది. పూజ్య గురుదేవులు వరంగల్లులో సత్సంగ సభ్యుల సాధన సౌలభ్యం కోసం ఏ పన్నెండు అంశాలనైతే సూత్రప్రాయంగా అందించారో, వాటినే ఇక్కడ సమన్వయ పరుస్తూ ప్రవచించడం విశేషం. గురుదేవులు చేపట్టిన ఈ ప్రక్రియ శ్రోతలలో స్పష్టతను దేదీప్యమానం చేసింది. అంతే కాదు. రమణ భగవానుని జీవితం నుండి అద్భుతమైన సన్నివేశాలను సందర్భానుసారం వివరిస్తూ గురుదేవులు తమ శిష్యులలో వైరాగ్యాన్ని, సాధనాసక్తిని ద్విగుణీకృతం చేశారు.

అయిదవ నాడు, అయిదు శ్లోకాలు పూర్తయిన తరువాత గురుదేవులు తమకు, ఈ యతి పంచకానికి ఉన్న ఒక అవినాభావ సంబంధాన్ని హృదయం విప్పి చెప్పారు. శంకరులు రచించిన అనేకమైన పంచకాలలో గురుదేవులను అమితంగా ఆకర్షించిన పంచకం

ఈ యతి పంచకం. దీనినే **'కౌపీన పంచకం'** అని కూడా అంటారు. దీని ప్రభావమో ఏమో, పూప వయస్సు లోనే గురుదేవులకు ఎక్కడికో, దూర ప్రాంతాలకు వెళ్ళి ఏ వనాల లోనో, కొండ గుహల లోనో జన సంచారానికి దూరంగా అజ్ఞాతంగా, అనామకునిగా జీవన యాత్రను కొనసాగించాలని ఉండేదట. ఆశ్రమాలన్నా, ఉద్యమాలన్నా, ఉపన్యాసాలన్నా వారికి ఆసక్తి లేదు. పూర్ణ వైరాగ్యంతో ఇంటినే వదిలిన వానిని, ప్రపంచానికే దూరంగా పోవాలనుకున్న వానిని ప్రారబ్ధం పట్టి ఆపింది. దారి మళ్ళించింది. ఇటుగా, ఈ దశగా నడిపించింది. జన సమూహం మధ్యకి, జనుల హృదయాల లోకి మెల్లమెల్లగా అడుగులు వేయించింది. సమాజ కళ్యాణానికి కంకణం కట్టమన్నది. తనలో తాను రమించా లనుకున్న యతిని మన జీవితాలలో వెలుగై నిండి ఉండమన్నది. హృదయంలో కౌపీనవంతుడే అయినా భక్తుల హృదయ సామ్రాజ్యానికి చక్రవర్తిని చేసింది. ఇదంతా మన భాగ్యం. విధాత నిర్ణయం. మానవాళి చేసుకున్న పుణ్యం.

బోధ పూర్తైన తరువాత గురుదేవులు ఆనాడు తాము యతి జీవనానికి సిద్ధపడి నపుడు భిక్షాటనకై సిద్ధపరచు కొనిన అక్షయ పాత్రను, మరియు ప్రారంభ దశలో తమతో కలసి సంకీర్తన చేసిన ఒక వృద్ధ భక్తుడు ఇచ్చిన శ్రుతి పెట్టెను ఒక కాషాయ రంగు సంచిలో నుండి బయటకు తీసి సభకు చూపారు. అందరూ ఆశ్చర్యంతో, ఆరాధనతో చూస్తూ ఉండగా ఆశ్రమ స్వీకారం తరువాత ఇంటి నుండి తమ వెంట వచ్చినవి ఈ రెండే నని తెలిపారు.

ఒక నది గమనం - ఒక యతి ఆగమనం - ఈ రెండూ తెలుసుకోవడం సాధ్యమయ్యే పని కాదు. సుందరమై, సువిశాలమై, విస్తృత రూపంతో దర్శన మిచ్చే నది ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, ఎన్నెన్నో మలుపులు, వంకలు తిరిగి, ఎన్నో అడ్డంకులను తొలగించుకుంటూ, ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ, ఎన్నెన్నో దారులలో పయనించి మనకు కన్నుల పండుగగా దర్శన మిస్తుంది. యతి పురుషుని జీవితం కూడా అంతే. ఆ మహనీయుని వర్తమానాన్ని స్తుతించ గలమే గాని అతని గతం మనకు అవగతం కాదు. మనం ఏవేవో ఊహించుకుంటాం. ఎన్నెన్నో రూపకల్పనలు చేసుకుంటాం. అవన్నీ మన పరిమితమైన మనస్సులు చేసే విఫల ప్రయత్నాలు. కళ్ళ ముందే కనిపిస్తూ ఉన్నా ఆకాశాన్ని మనసు కొలువ గలదా? తల పైనే ఉన్నా తారలను కళ్ళు లెక్కించ గలవా? ఇదీ అంతే. ఎట్టెదుటే ఉన్న జీవన్ముక్తుని వైభవం బద్ధ జీవులకు అర్థం కాదు.

కానీ, ఒకవేళ నది నోరు విప్పి తన వృత్తాంతం చెబితే? తన తీరు తెన్నులు వివరిస్తే? యతి పురుషుడు తానే గళం విప్పి సంగతులు వినిపిస్తే? జీవిత సత్యాల్ని తన పలుకుల పల్లకీలో ఊరేగిస్తే? అంతకంటే కావలసిం దేముంటుంది? జీవితానికి ఇక కొరతే ముంటుంది? అదే అనుకున్నారు, ఆనాడు శ్రుతి మందిరంలో కూర్చొని ఉన్న భాగ్యవంతు లందరూ.

భక్త విజయం

- స్వామి సుందర చైతన్యానంద



బృందావన పుణ్యభూమిలో బాలకృష్ణుడు ప్రదర్శించిన దివ్యలీలలు అలౌకికాలు. అద్భుతాలు. భక్తులకు ఆయన అక్షయనిధి. గోపికలు ఆయనే తమ సర్వస్వంగా, ఐశ్వర్యంగా భావించి, జీవించి, తరించి పోయారు. కృతపుణ్యపుంజులైన గోపికలకు శ్రీకృష్ణునితో గల హృదయ సంబంధానికి లీలాశుకుని మదిలో మెదిలిన ఈ క్రింది సన్నివేశం అద్దం పడుతుంది.

అంగుళ్యా కః కవాటం ప్రహరతి కుటిలే మాధవః కిం వసంతః
నో చక్రీ కిం కులాలః న హి ధరణిధరః కిం ద్విజిహ్వః ఫణీంద్రః
నాహం ఘోరాహిమర్దీ కిమసి ఖగపతిః నోహరిః కిం కపీంద్రః
ఇత్యేవం గోపకన్యా ప్రతివచన జితః పాతు వ శ్చక్రపాణిః ॥

కః=ఎవడు, అంగుళ్యా=వ్రేలి చేత, కవాటం=తలుపును, ప్రహరతి=కొట్టుచున్నాడు, కుటిలే=వంచకురాలా!, మాధవః=కృష్ణుడు, వసంతః కిం=వసంతుడా ఏమి?, నో=కాదు, చక్రీ=చక్రధారి, కులాలః కిం=కుమ్మరివాడా!, న హి=కాదు కాదు, ధరణిధరః=ధరణీధరుడు, ద్విజిహ్వః ఫణీన్ద్రః కిమ్=రెండు నాల్కలు గల ఆదిశేషుడా!, న=కాదు, అహం=నేను, ఘోర+అహి+మర్దీ=భయంకరమైన కాళీయ సర్పమును మర్దించిన వాడును, ఖగపతిః అసి కిమ్=ఓహో, గరుడుడా!, నః=కాదు, హరిః=హరి, కపీన్ద్రః కిం=కోతుల నాయకుడా ఏమి?, ఇతి=అని, ఏవం=ఈ ప్రకారముగా, గోపకన్యా=గొల్లభామ యొక్క ప్రతివచన=జవాబుచే, జితః=జయింపబడిన వాడు, చక్రపాణిః=శ్రీకృష్ణుడు, వః=మిమ్ము, పాతు=రక్షించు గాక!

భావము :- శ్రీకృష్ణుడు ఒక గోపిక ఇంటికి పోయి తలుపు తట్టగా, అలా తట్టిన వాడు శ్రీకృష్ణుడని తెలిసి కూడా తెలియనట్లు అభినయిస్తూ శ్రీకృష్ణుని గోపిక ప్రశ్నిస్తోంది.

గోపిక :- ఎవరు? వ్రేలితో తలుపు కొట్టేవా రెవరు? (అంగుళ్యా కః కవాటం ప్రహరతి)
కృష్ణుడు :- వంచకురాలా! నేను, మాధవుణ్ణి. (కుటిలే మాధవః)
గోపిక :- వసంతుడా ఏమి? (కిం వసన్తో)
కృష్ణుడు :- కాదు, నేను చక్రిని. (నో చక్రీ)
గోపిక :- కుమ్మరివాడా ఏమి? (కిం కులాలో)
కృష్ణుడు :- కాదు కాదు, ధరణీధరుడను. (న హి, ధరణీధరః)
గోపిక :- రెండు నాల్కలు కలిగిన ఆదిశేషుడివా? (కిం ద్విజిహ్వః ఫణీన్ద్రః)
కృష్ణుడు :- కాదు. నేను భయంకరమైన సర్పమును మర్దించిన వాణ్ణి. (నాహం ఘోరాహిమర్దీ)

గోపిక :- ఓహో! గరుత్మంతుడవా? (ఖగపతిః అసి కిమ్)

కృష్ణుడు :- కాదు, హరిని. (నో హరిః)

గోపిక :- కోతుల నాయకుడా? (కిం కపీన్ద్రః)

ఈ విధంగా గోపిక పలికిన ప్రతివచనములచే జయింపబడిన చక్రపాణి శ్రీకృష్ణుడు మమ్ము రక్షించు గాక!

వ్యాఖ్య

ఒకనాడు బాలకృష్ణుడు ఒక గోపిక ఇంటికి వెళ్ళి వ్రేలితో తలుపు తట్టాడు. తలుపు తడుతున్నది కన్నయ్య అని తెలిసినా, తనకు తెలియనట్లు నటిస్తూ, తలుపు తట్టే దెవరు అని గోపిక ప్రశ్నించింది. తెలిసి కూడా అడుగుతూ ఉందని క్రుద్ధుడైన కృష్ణయ్య, ఓ కపటాత్ముర్రాలా! నేను మాధవుణ్ణి అని సమాధానం ఇచ్చాడు **(కుటిలే మాధవః).**

కృష్ణయ్యకు కోపం వచ్చిందని గ్రహించిన గోపిక ఇంకా ఆటపట్టించాలని భావించి మాధవుడవా! అంటే, వసంతుడా? అంది **(కిం వసన్తో?).** మాధవ శబ్దానికి కృష్ణుడని, వసంతుడని రెండు అర్థాలు. ఆమె రెండవ అర్థాన్ని గ్రహించి బదులు పలికింది.

కాదు. నేను వసంతుణ్ణి కాదు. చక్రిని **(నో చక్రీ)** అన్నాడు కృష్ణయ్య. సుదర్శన చక్రమును ధరించిన చక్రిని అని ఆయన భావం. వెంటనే ఆ గోపిక ఓహో! కుమ్మరివా? **(కిం కులాలో?)** అంది. చక్రి అంటే కృష్ణుడు అని, చక్రమును త్రిప్పే కుమ్మరివాడు అని రెండు అర్థాలు. ఆ గోపిక కన్నయ్యను ఉడికించాలని రెండవ అర్థం గ్రహించింది.

కాదు కాదు. భూమిని ధరించిన ధరణీధరుణ్ణి **(న హి ధరణీధరః)** అన్నాడు కన్నయ్య. ధరణీధరుడు అంటే భూదేవిని ధరించిన విష్ణువు అని ఒక అర్థము. భూమిని తలపై పెట్టుకొని మోస్తున్న ఆదిశేషుడని మరొక అర్థము. గోపిక రెండవ అర్థాన్ని ఎన్నుకొని, ఓహో! రెండు నాల్కలు గల సర్పరాజు, శేషుడవా? అని తిరిగి ప్రశ్నించింది **(కిం ద్విజిహ్వః ఫణీన్ద్రః ?).**

కన్నయ్య కోపం తీవ్ర స్థాయికి చేరింది. నేను సర్పాన్ని కాను. సర్పరాజైన కాళీయుణ్ణి కాళ్ళ క్రింద పడేసి త్రొక్కిన వాణ్ణి అనే అర్థాన్ని స్ఫురింప చేస్తూ, నేను సర్పాన్ని కాను, భయంకరమైన సర్పాన్ని మర్దించిన వాణ్ణి **(నాహం ఘోరాహమర్దీ)** అని జవాబిచ్చాడు కన్నయ్య. సర్పమును మర్దించేది గరుడుడు అనే భావాన్ని గ్రహించిన గోపిక, నువ్వు గరుడ పక్షివా? **(కి మసి ఖగపతిః?)** అని ప్రశ్నించింది.

ఇక లాభం లేదనుకొని నే నెవరో కాదు, హరిని అన్నాడు కృష్ణయ్య **(నో హరిః).** హరి అంటే నారాయణమూర్తి అని ఒక అర్థము. కోతి అని మరో అర్థము. గోపిక రెండవ అర్థాన్ని గ్రహించి, ఓహో వానరోత్తముడా! అన్నది **(కిం కపీన్ద్రః).**

ఇక ఏం మాట్లాడాలో, ఎలా చెప్పాలో అర్థం గాక అపజయాన్ని అంగీకరించాడట అనంతయ్య. భక్తుల చేతిలో ఓడిపోయి, భక్త విజయాన్ని భగవద్విజయంగా చూడాలనుకునే భక్తవత్సలుడు శ్రీకృష్ణుడు మనల్ని సదా రక్షించు గాక! **(పాతు వః).** భగవంతుని గెలుచుకున్న భక్తులు ధన్యజీవులు. కృతకృత్యులు.



చైతన్య ప్రభంజనం

శ్రీమతి సి.పద్మ

శ్రీ జె.బ్రహ్మం

వరంగల్ లో పూజ్య గురుదేవుల 209 వ జ్ఞానయజ్ఞము

డిసెంబరు 1991 వ సంవత్సరం, సికింద్రాబాద్ - పి.జి.కళాశాల మైదానంలో అద్భుతమైన, అసమానమైన రీతిలో సాయంత్రం శ్రీమద్భాగవతంపై, ఉదయం శ్రీమద్భగవద్గీతపై పూజ్య గురుదేవులు అనితర సాధ్యంగా ప్రవచించిన శతతమ జ్ఞానయజ్ఞము జరిగి సుమారు రెండు దశాబ్దాలు గడిచినా, ఆ తీపి జ్ఞాపకాలు ఆ నాడు యజ్ఞానికి హాజరైన శ్రోతల హృదయాలలో నేటికీ చలిస్తూనే ఉన్నాయి.

నాటికి నేటికి మధ్య, అంటే ఈ ఇరవై సంవత్సరాల కాలంలో అష్టోత్తర శత జ్ఞానయజ్ఞాలు వైభవోపేతంగా నిర్వహింప బడ్డాయి. 108 వ జ్ఞానయజ్ఞము అక్టోబరు 2010 లో విశాఖపట్టణంలో నిర్వహింప బడటంతో, అక్కడికి రెండు వందల ఎనిమిది జ్ఞానయజ్ఞాలు పూర్తయ్యాయి.

ఈ మధ్య కాలంలో భారత, రామాయణ, భగవద్గీత వంటి బృహత్తరమైన ఉద్గ్రంథాలు భక్తుల కరకమలములను అలంకరించాయి. ప్రథమ ఆశ్రమం ధవళేశ్వరం కాగా, రెండు నూతన ఆశ్రమాలు (హైదరాబాద్, విశాఖపట్టణం) స్థాపింప బడ్డాయి. వేలాది ప్రవచనాలు జరిగాయి. అసంఖ్యాకంగా ప్రకరణ గ్రంథాలు వెలువడ్డాయి. ఆడియో, వీడియో క్యాసెట్లు, డి.వి.డి.లు రాశులై వర్షించాయి. అఖిలాంధ్ర దేశంలో ఇరవై మురళీకృష్ణ భగవానుని ఆలయాలు శోభాయమానంగా వెలిశాయి.

శతతమ జ్ఞానయజ్ఞాన్ని తలపిస్తూ, మరపిస్తూ రెండు వందల తొమ్మిదవ యజ్ఞాన్ని మహోన్నతంగా నిర్వహించడానికి వరంగల్ భక్తులు నడుము బిగించారు. ఇంతటి బృహత్కార్యాన్ని నిర్వహించే భాగ్యం తమకు ప్రాప్తించిందని **వరంగల్** భక్తులు **వరం-గల** వారమైనామని పులకరించి పోయారు.

వైజాగ్‌లో నిర్వహించిన 208 వ జ్ఞాన యజ్ఞానికి వరంగల్‌లో నిర్వహించబోయే 209 వ జ్ఞానయజ్ఞానికి మధ్య నిలిచింది ఒక్క మాసమే అయినా, ఆ నాడు శతతమ జ్ఞాన యజ్ఞములో విడుదలైన 'చైతన్య భాగవతము' అనేక పునర్ముద్రణలు గావింపబడి, వేలాది ప్రతులు ప్రవాహ రూపంలో అందించబడినా, కొంత కాలంగా పునర్ముద్రణ ఆలస్యం

కావడం చేత, వరంగల్ యజ్ఞానికి సిద్ధం చేయాలని సంకల్పించిన గురుదేవులు అహర్నిశలు
శ్రమించి, గ్రంథం రెండు సంపుటాలనూ మళ్ళీ సర్వాంగ సుందరంగా టైపు చేయించారు.
ముఖ్యంగా, తేటతేనెల పోతనామాత్యుని పద్యాలకు తేలిక పదాలతో తాత్పర్యాలు జోడించి
భక్తులు భగవద్రూపంగా భావించే భాగవత గ్రంథాన్ని సిద్ధం చేశారు. వరంగల్ యజ్ఞంలో
ప్రసాదంగా అందించారు.

వరంగల్ లో వరగంగా ప్రవాహం

స్వామి వారు ఉపనిషత్ప్రబోధాలను వినిపించినా, బ్రహ్మసూత్ర భాష్యాన్ని
బోధించినా, భగవద్గీతను ప్రవచించినా, అనేక ప్రకరణ గ్రంథాలపై ప్రసంగాలు సాగించినా,
స్వామి వారిలో నిరంతరం పొంగి పొరలే భక్తి రసామృతాన్ని గ్రోలాలంటే, వారి నోట
భాగవతమే వినాలి అనే నానుడి పండిత పామరులలో ప్రబలి పోయింది. అదే భక్తుల
అభిమతం - సాధకుల జీవన శ్వాస. అలా కాకపోతే, గంగాతీరంలో శుకబ్రహ్మ గళం
నుండి భాగవత సుధ ప్రాప్తించ బోతోందని తెలియగానే భక్తజనం, మహర్షిగణం గంగాతీరాన్ని
చేరినట్లు, జ్ఞానబ్రహ్మ భాగవతం ప్రవచించ బోతున్నారని తెలిసి, దూర ప్రాంతాల నుండి,
అనేక ప్రదేశాల నుండి భక్తులు విశేషంగా వరంగల్ చేరి, బంధువుల ఇండ్లలో, వసతి
గృహాలలో, హోటల్స్‌లో సైతం యజ్ఞారంభానికి ముందే నిండి పోతారా?

డిసెంబర్ అయిదవ తేది ఆదివారం రానే వచ్చింది. వరంగల్ ఎ.వి.వి. కళాశాల
ప్రాంగణము సర్వాంగ సుందరంగా, సరస్వతీ మందిరంగా ముస్తాబైంది. సుందరమైన
వేదికపై చలువరాతి శ్యామసుందరమూర్తి కొలువయ్యాడు. ప్రాంగణంలో గ్రంథ
విక్రయశాల, స్వామి వారి ఉద్యమాన్ని ప్రతిబింబించే చిత్రప్రదర్శనశాల ఏర్పాటు చేయ
బడ్డాయి. సాయంత్రం 5 గంటల నుండే భక్తులు సభా ప్రాంగణానికి రావడం
ప్రారంభించారు. స్వామి వారి రాకకు ఒళ్ళంతా కళ్ళు చేసుకొని నిరీక్షించ సాగారు.

6.30 గంటలకు స్వామి వారు అరుదెంచారు. భక్తులతో పాటు నిరీక్షిస్తున్న ప్రణవ
పతాకానికి నమస్కరించి, ధర్మధ్వజాన్ని వినువీధులలో రెపరెప లాడించారు. విజయ ఘోషలు,
వేదనాదాలు, వాయిద్యాల సునాదాల మధ్య పూర్ణకుంభ ఆహ్వానాన్ని అందుకున్న శ్రీ
గురుదేవులు మాతృమూర్తుల హారతులను కూడా స్వీకరించి, భక్తులపై మందహాసమును
చిందిస్తూ మెల్లగా నడచి వచ్చి, వేదిక నలంకరించి, శ్రోతల విశేష కరతాళ ధ్వనుల మధ్య
జ్యోతి ప్రజ్వలనం గావించారు.

నిరాశా నిస్పృహల మధ్య అలసి పోయిన జీవుల హృదయాలలో ఆశాజ్యోతులను
వెలిగించడానికి గత నాలుగు దశాబ్దాలుగా వేలాది వేదికల నెక్కుతూ, దిగుతూ రెండు
వందల ఎనిమిది జ్ఞానయజ్ఞాలను నిర్వహించి, వేలాది ప్రసంగాలను సాగించి, శతాధిక
గ్రంథాలను రచించిన అపర వ్యాసులు, శ్రీకృష్ణ భగవానుని అనుగ్రహ పాత్రులు పూజ్య
గురుదేవులు మన హృదయ ప్రమిదలలో కూడా జ్ఞాన జ్యోతులను వెలిగించాలనే

సత్సంకల్పంతో వేదికపై జ్యోతి ప్రజ్వలనం గావించి ప్రవచనాన్ని ప్రారంభిస్తారు అని భక్తుల కరతాళ ధ్వనుల మధ్య ఆహ్వానం పలికారు శ్రీ తిరుపతిరావు గారు.

పూజ్య గురుదేవులు గంభీర స్వరంతో ప్రణవోచ్చారణం చేశారు. బ్రహ్మాది దేవతలను, బ్రహ్మాదులకు ఆదిదేవుడైన అచ్యుతుని, ఆచార్య దేవులను భక్తిపూర్వకంగా ప్రార్థించి, జీవితం **'బాధ పడటానికా? బాగుపడటానికా?'** అనే ఉత్కంఠ భరితమైన ఒకే ఒక ప్రశ్న వేస్తూ భాగవత ప్రసంగానికి శ్రీకారం చుట్టారు.

నిశ్శబ్ద ప్రశాంత వాతావరణంలో శ్రోతలు భక్తి శ్రద్ధలతో వింటున్నారు. బాగు తెలిపే గ్రంథం, బ్రతుకును భగవన్మయంగా తీర్చి దిద్దే గ్రంథం, ముముక్షువులను మోక్ష మార్గంలో నడిపే గ్రంథం, జీవుడే దేవుడని నిర్ధారణ చేసి నిరూపించే గ్రంథం, వేలాది సంవత్సరాలుగా జాతిని జాగృతం చేసిన పవిత్ర గ్రంథం, పన్నెండు స్కంధాలతో, పద్దెనిమిది వేల శ్లోకాలతో భగవద్రూపంగా అలరారుతున్న గ్రంథం శ్రీమద్భాగవతం అని ప్రారంభించి,

నిగమకల్ప తరోర్గళితం ఫలం
శుకముఖా దమృత ద్రవ సంయుతం।
పిబత భాగవతం రసమాలయం
ముహురహో రసికా భువి భావుకాః॥ - అంటూ శ్రోతలను భాగవత శ్రవణానికి సిద్ధం చేసిన పూజ్య గురుదేవులు, తమ పవిత్ర హృదయంలో నిక్షిప్తమై ఉన్న భాగవత జ్ఞానమణులను భక్తులకు వితరణ చేస్తూ, ఇరవై రోజులు అభ్రగంగా ప్రవాహంలా ప్రసంగించి డిసెంబర్ ఇరవై మూడవ తేది సాయంత్రం సమాప్తం చేశారు.

సాయంత్రాలలో భాగవతామృతాన్ని కడవలతో కడుపారా త్రాగించి, భక్తజనులను తరింప చేసిన శ్రీ గురుదేవులు ఉదయ సమయాలలో శ్రీ ఆదిశంకరాచార్య స్వామి రచించిన 'ఆత్మబోధ' పై ప్రవచించి సర్వాశ్చర్యమయంగా మేధావులను సైతం కుదిపేశారు.

వైకుంఠ ఏకాదశి - గీతా జయంతి

గీతా జ్ఞానమును ఔదల దాల్చి, గీతా ప్రబోధ మార్గంలో పయనించే వారు ఒకనాడు తప్పక వైకుంఠ పదమును పొందుతారనే పరమసత్యాన్ని జనావళికి బోధించుటకా అన్నట్లు, గీతాజయంతి, వైకుంఠ ఏకాదశి కలిసి వచ్చిన పర్వదినాన, బ్రహ్మ ముహూర్తంలో పూజ్య స్వామీజీ జన్మించారు. పరమేశ్వరుని కృపా విశేషంగా, వరంగల్‌లో నిర్వహింప బడుతున్న ఈ జ్ఞానయజ్ఞ సమయంలో మళ్ళీ ఆరు దశాబ్దాల అనంతరం డిసెంబర్ 17 వ తేది గీతా జయంతి - వైకుంఠ ఏకాదశి పర్వాలు కలిసి వచ్చాయి. పూజ్య స్వామీజీ సన్నిధిలో ఈ పండుగను జరుపు కోవడం మహాభాగ్యంగా భావించారు భక్తులు.

సాయంత్రం భాగవతోపన్యాసం సమాప్తం కాగానే వేదికపై కృష్ణపూజ నిర్వహింప

బడింది. నూతనంగా ముద్రింపబడిన భాగవత గ్రంథాన్ని పూజ్య స్వామీజీ మంగళ వాయిద్యాల మధ్య ఆవిష్కరించారు. కార్యక్రమానంతరం ప్రత్యేకంగా తయారు చేయబడిన పూలరథంపై భక్తులు ఆదిదేవుని, ఆచార్యదేవుని నిలిపి సభా ప్రాంగణంలో ఆనందోత్సాహాలతో ఊరేగించారు. భక్తులకు ప్రసాద వితరణ గావించారు.



అద్భుత లీల

వర్షాకాలంలో నదికి నలువైపుల నుండి వాగులు వంకలు, ఉపనదులు, కాలువలు, వర్షపు జలాలు తోడై నదీరూపాన్ని, వేగాన్ని పెంచినట్లు, యజ్ఞములో రోజు రోజుకు పెరుగుతున్న జన సందోహం ఇరవై రెండవ తేదికి సాగర రూపం దాల్చింది. ఆ రోజే పూజ్య గురుదేవులు దశమ స్కంధాన్ని సమాప్తం చేశారు.

పూజ్య గురుదేవుల జన్మదిన సందర్భమును పురస్కరించుకొని వరంగల్‌లో ఏర్పాటు చేయబడిన సదస్సులో పాల్గొనడానికి రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు ఇరవై రెండవ తేది సాయంత్రానికే వరంగల్ చేరి పోయారు.

మైదానం భక్తులతో క్రిక్కిరిసి పోయింది. ఆ రోజు పూజ్య గురుదేవులు ఆరోగ్యాన్ని సైతం పట్టించుకోకుండా మూడున్నర గంటలు ఏకబిగిన ప్రవాహ వేగంతో ప్రసంగించారు. సాయంత్రం ఆరున్నర గంటలకు వేదిక నెక్కిన స్వామీజీ పది గంటలకు వేదికను వీడి క్రిందికి దిగారు. ఆనాటి గురుదేవుల ప్రసంగ వైభవము మాటలకు అందనిది. మనస్సులకు చిక్కనిది. అదొక ఆనంద రసానుభూతి.

మాలాకారుడైన సుదాముని భక్తిని పరవశించి ప్రసంగిస్తున్న సందర్భంలో **'నీ పాద కమల సేవయు'** అనే పోతనామాత్యుని పద్యాన్ని ఆలపిస్తూ, **'నీ పాద'** - అని పలికి, కంఠావరోధం కాగా, రోమాంచమై, అశ్రు నయనాలతో పులకరిస్తూ, తరువాత మాటలు పలకలేని స్థితిలో ఎడమ వైపున వేదికపై నున్న మురళీకృష్ణ భగవానుని పాదములపై గురుదేవులు చూపు నిలపగానే, పని కట్టుకొని ఎవరో పడేసినట్లు, శ్యామసుందర భగవానుడు

తన శిరము నుండి పింఛమును గురుదేవులు దృష్టి నిలిపిన పాదముపై పడవేయడము సభను దిగ్భ్రాంతికి గురి చేసింది. గురుదేవులు నిశ్చేష్టు అయ్యారు. కొన్ని క్షణాలు సభ నిశ్చలమైంది. మరి కొన్ని క్షణాల్లో నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ కరతాళ ధ్వనులు మిన్ను ముట్టాయి.

అది భక్తి పయనమా? అనుగ్రహ వేగమా? భక్తి వైభవమా? భగవంతుని ప్రాభవమా? ఏమో! సరిగా ఇలాంటి సంఘటననే పదిహేడు సంవత్సరాల క్రితం పూజ్య గురుదేవులు కడపలో నిర్వహించిన భాగవత జ్ఞానయజ్ఞంలో ఇదే కథా సన్నివేశంలో శ్యామసుందర భగవానుని కరకమలము నలంకరించి యున్న మందార పుష్పము అప్రమేయంగా జారి పాదపద్మాలపై బడిన అద్భుత సన్నివేశము భక్తుల స్మృతులలో మెదిలి సభ ఆనంద కోలాహలంతో ఊగి పోయింది. పూజ్య గురుదేవుల ప్రసంగము సాగే ప్రదేశాలు త్రివేణీ సంగమమే నని మరోసారి రుజువైంది. అదొక అద్భుత లీల. అచ్యుతుని ఆనందహేల.

సమాపనోత్సవము

ఇరవై మూడవ తేది ఉదయం పూజ్య గురుదేవులు 'ఆత్మబోధ' ప్రవచనాలను సమాప్తం చేశారు. శరదృతువులో జలాలు స్వచ్ఛంగా శోభించునట్లు, సమాపనోత్సవంలో శ్రోతల హృదయాలు ఆనంద సరోవరాలై శోభించాయి.

సాయంత్రం గురుదేవులు భాగవత కథను సమాప్తం చేశారు. యజ్ఞ నిర్వాహకులు పూజ్య గురుదేవులను నిండు హృదయాలతో ఘనంగా సత్కరించారు. సత్సంగ అధ్యక్షులు డా॥ ఎన్.నరసింహారావు ఎమ్.డి. గారు, కార్యదర్శి డా॥ బి.బాపురావు ఎమ్.డి. గారు పూజ్య గురుదేవుల వామ పాదానికి సువర్ణ గండ పెండేరమును తొడిగి పుష్పాభిషేకం చేశారు (ముఖపత్రంపై నున్న చిత్రాలను చూడగలరు). శ్రీమతి విజయ బాపురావు, శ్రీమతి డా॥జయలక్ష్మి గార్లు గురుదేవులకు మంగళహారతి నిచ్చారు.

యాగ సమాప్తి - నగరోత్సవము

సుందర గురుదేవులు సకల కళా కోవిదులైనా, ఆయన కళావిన్యాసాలలో ఉన్న దంతా జ్ఞానమే. ఆత్మజ్ఞానమే. ఆ జ్ఞానమే మన లోని జ్ఞానాభిలాషను ఆకర్షిస్తూ ఉంది.

శిష్యుల బుద్ధిలో జ్ఞానవృత్తిగా పుట్టిన ఆచార్యుడు ఒకనాడు అసమాన తేజోనిధి యైన జ్ఞాన భాస్కరుడుగా శోభిస్తాడు. ఇదే జ్ఞానశోభ. ఆచార్యుని సాంగత్యంలో శిష్యుడికి సంక్రమించే జీవన శోభ. వాస్తవానికి జీవితమే ఒక యాత్ర. జీవితం జ్ఞానంతో శోభాయమానమైతే అదే శోభాయాత్ర. గురుదేవుని అనుసరిస్తూ వరంగల్‌లో సాగిన శిష్యుల ఆనంద యాత్ర.

తమ హృదయాలలో నిరంతరం వెలుగుతున్న గురుభాస్కరుని ఎత్తైన రథముపై ఆసీనుని చేసి, ఆయన శోభలో విలీనమైన నక్షత్ర మండలం లాగా, సుందర గురుదేవుల

నిర్వహించారు.
శిష్యులు ఓరుగల్లు నగర వీధులలో రథయాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు.
రథానికి ముందు, వెనుక, ఇరు ప్రక్కల కనుచూపు మేర ముందు భాగాన జ్ఞాన సూర్యుని
కాంతి కిరణాల లాగా తేజోమయమై చూపరులకు నేత్రపర్వం గావించారు.

24 వ తేది ఉదయం ఎ.వి.వి. కళాశాల ఆవరణములో ప్రత్యేకంగా నిర్మింపబడిన
యాగశాలలో మూడు రోజులుగా సాగుతున్న విశ్వశాంతి హోమానికి రంగరంగ వైభవంగా
పూర్ణాహుతి నిర్వహించారు పూజ్య గురుదేవులు. అక్కడ నుండే శోభాయాత్ర కదిలింది.
ఆ సందర్భములో వేలాది భక్త జన సందోహాన్నుద్దేశించి పూజ్య గురుదేవులు ప్రసంగించారు.

'ఆత్మబంధువులారా! నేటి సమాజం వక్ర గతిలో పయనిస్తోందని ప్రత్యేకంగా చెప్ప
నవసరం లేదు. సంక్లిష్టమైన, ప్రమాదకరమైన పరిస్థితిలో మానవ జీవనం కొనసాగుతోంది.
ఈ పరిస్థితిని, దుస్థితిని చక్కదిద్ద వలసిన అవసరం, అవకాశం మన ముందు కొచ్చాయి.
అటు సమాజ అభ్యుదయానికి, ఇటు వ్యక్తి ఔన్నత్యానికి అవిరళంగా అందరము కృషి
చేయవలసిన సమయ మిది.

ఈ ఉద్దేశం తోనే మన పూర్వీకుల జ్ఞానాన్ని, అనుభవాన్ని ఔదల దాల్చి, ఆర్షవిజ్ఞాన
సంరక్షణా మహోద్యమంలో భాగంగా, విశ్వశాంతి హోమం ద్వారా జనతను జాగృతం
చేయాలని, కలి కల్మషాన్ని కడిగేసి బాహ్యాభ్యంతరాలను పవిత్రం చేయాలనే దృఢ సంకల్పంతో,
చరిత్ర లోనే ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకొనిన ఓరుగల్లు పట్టణంలో నిర్వహింప
బడిన ఈ జ్ఞానయజ్ఞ సహిత విశ్వశాంతి యాగ కార్యక్రమంలో పాల్గొనిన ఋత్విజులు,
పట్టణవాసులు, కార్యకర్తలు, పలు ప్రదేశాల నుండి వచ్చి తిలకించి పులకించిన భక్తజనులు
ఎల్లరూ పుణ్యాత్ములు, సుకృతాత్ములు. పుణ్యాత్ములను ధన్యాత్ములుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో
భాగం గానే ఇక్కడి నుండి శోభాయాత్ర నగరోత్సవంగా సాగేందుకు సిద్ధంగా ఉంది. పవిత్ర
మైన యజ్ఞస్థలి నుండి బయలుదేరే ఈ శోభాయాత్ర పరమపావని యైన భద్రకాళి అమ్మవారి
ఆలయ ప్రాంగణములో సమాప్త మవుతుంది. గత ఇరవై రోజులుగా మన హృదయ క్షేత్రాలలో
పండించుకొనిన జ్ఞానపంటకు ఇప్పుడే ఫలం లభించ బోతోంది. నన్ను ఆశ్రయించిన మిమ్మల్ని
అమ్మకు అప్పజెప్పబోయే సమయ మాసన్న మైంది. పాలిచ్చిన అమ్మను పాలించమని, మీ
హృదయాలలో నిక్షిప్తమై యున్న జ్ఞానాన్ని అనుభూతిగా మార్చమని మీ మధ్యలోనే నిలబడి
అమ్మను, అమ్మలగన్న అమ్మను, భద్రకాళీ మాతను మీ జ్ఞానానికి భద్రతను కల్పించమని
ప్రార్థిస్తాను. కదలండి. ఇదే కైవల్యానికి కదిలే కాలిబాట' అంటూ స్వామీజీ రథ మెక్కి,
అంతకు ముందే రథంలో ఆసీనమై యున్న మురళీకృష్ణ భగవానుని పుష్పమాలాలంకృతుని
గావించి, మంగళహారతి నిచ్చారు. హారతి వెలుగును దర్శించిన భక్తులు జై గిరిధారి - జై
జై గిరిధారి అంటూ మిన్ను ముట్టేలాగ విజయ ఘోషలు చేసి, ద్వాదశాక్షరీ మహా
మంత్రోచ్చారణతో యాత్రను ముందుకు నడిపారు.

సుమారు రెండు కిలోమీటర్ల దూరము రెండు గంటలకు పైగా పురవీధులలో అతి వైభవంగా సాగిన శోభాయాత్ర, శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణమునకు చేరింది.

భద్రకాళి ఆలయ పూజారులు, దేవస్థానము యజమాన్యము, తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన స్థానిక శాసనసభ్యులు శ్రీ వినయభాస్కర్ గారు ఆలయ ముఖద్వారం వద్ద పూజ్య స్వామీజీకి ఘనంగా పూర్ణకుంభ ఆహ్వానం పలికారు.

అమ్మవారి సన్నిధానంలో విశేష పూజలు జరిపి, శేష వస్త్రంతో ఆలయ మర్యాదలతో గురుదేవులను సన్మానించారు. అనంతరం గురుదేవులను అనుసరించి వచ్చిన వేలాది భక్త జనానికి పులిహోర ప్రసాదాన్ని ఆలయ యాజమాన్యం వారు వితరణ గావించారు.

పూజ్య ఆచార్యులతో కలిసి పయనించి ఆదిశక్తిని దర్శించడం, మరువలేని మధురానుభూతిగా భక్తుల హృదయాలలో నిలిచి పోయింది.

సుందర సత్సంగ్ సదస్సు

24 వ తేది సాయంత్రం **6** గంటలకు వరంగల్ - అన్నపూర్ణేశ్వరి గార్డన్స్‌లో అఖిలాంధ్ర సుందర సత్సంగ్ సదస్సు ప్రారంభమైంది. జ్యోతి ప్రజ్వలనం గావించిన గురుదేవులు సభ నుద్దేశించి ప్రసంగించారు.

ఆత్మబంధువులారా! ఈ లోకంలో జీవిస్తున్న మనందరము తెలిసినా, తెలియక పోయినా ముముక్షువులమే. సర్వులకు మోక్షమే పరమ పురుషార్థమై, ఏకైక గమ్యమై ఉంది.

అనుభవాలు గడించడానికి, అనుభవాల మధ్య ప్రపంచం యొక్క నిస్సార మనుగడను గుర్తించి అంతర్ముఖం కావడానికి లోకం దోహద పడుతుంది. ప్రపంచం గొప్ప విలువైంది కాదని, ప్రపంచం యొక్క అర్థం ప్రపంచంలో లేదని, పరమార్థం లోనే ఉందని సుస్పష్ట మవుతుంది. ఈ సందర్భంగా పన్నెండు అక్షరాలతో శోభించే ద్వాదశాక్షరీ మహామంత్రాన్ని కొన్ని దశాబ్దాలుగా మీ చేత పలికించిన నేను, మీరు ఆలోచించడానికి, ఆచరించడానికి పన్నెండు విషయాలను మీకు చెబుతున్నాను. సావధానంగా వినండి.

సాధన సౌలభ్యానికి ద్వాదశ సోపానాలు

(1) మనకు లేని దేమిటి? మనకు కావలసింది ఏమిటి? అనే రెండు ప్రశ్నలను ఎవరికి వారుగా తమపై సంధించుకొని వాటికి సమాధానాల్ని రాబట్టు కోవాలి. మనం పొంద దగినది, పొంద వలసింది మోక్షమే అని కనుక అంతర్యం చెబితే, మరి దానిని పొందే ప్రయత్నం మనం ఏమి చేస్తున్నాము? అని తిరిగి మనస్సును ప్రశ్నించుకోవాలి. ఒకవేళ, కావలసింది మోక్షము కాదు అనిపిస్తే, మరేది అవసరమో చెప్పమని అంతర్యాన్నే నిలదీయాలి.

ఏదో ఏదో పొందాలని ఆరాటపడే వారు ఏదీ పొందలేరు. మనకు కావలసిందేమిటో మనకు క్షుణ్ణంగా తెలిసినపుడే సాధన తేజోమయ మవుతుంది. ప్రయాణం సుగమ మవుతుంది.

రాజపోషకులు
రూ.5,000/-


శ్రీమతి మనోజ్ఞ
హైదరాబాద్


శ్రీ ఎమ్.ఎస్.ఆర్.కృష్ణ
హైదరాబాద్


శ్రీమతి రజని
సికింద్రాబాద్


శ్రీ బి.నారాయణ రెడ్డి
హైదరాబాద్


శ్రీమతి డి.హైమావతి
శ్రీ డి.నాగప్రసాద్
హైదరాబాద్


శ్రీ కె.సాయికృష్ణా రెడ్డి
రామగుండం


శ్రీమతి ఎస్.లక్ష్మీకాంత
గుంటూరు


శ్రీ టి.రామస్వామి
హనుమకొండ


శ్రీమతి ఎమ్.దేవి
ఖమ్మం


శ్రీమతి బి.పుష్ప
శ్రీ బి.జగదీశ్వర్
నిజామాబాద్


డా॥ శ్రీమతి పి.లక్ష్మీతాయారు
విజయవాడ


డా॥ బి.వి.జె.రాజు
గుంటూరు


శ్రీమతి ఎన్.సరోజనమ్మ
శ్రీ ఎన్.రామయ్య
సికింద్రాబాద్


కుమారి పి.అనూష
రామగుండం


శ్రీమతి డా॥ కళ్యాణి
శ్రీ డా॥ కాంతికిరణ్ రెడ్డి
హైదరాబాద్


శ్రీమతి పి.శాంతమ్మ
హైదరాబాద్


శ్రీ పి.కృష్ణయ్య
హైదరాబాద్


శ్రీమతి ఎమ్.శైలజ
హైదరాబాద్


శ్రీమతి జి.సత్యరమాదేవి
శ్రీ జి.సత్యగోపాల్
హైదరాబాద్


శ్రీమతి జి.నవనీత
శ్రీ జి.మహిపాల్ రెడ్డి
నిజామాబాద్


చి॥ కె.అచ్యుత్ రామ్‌రెడ్డి
హైదరాబాద్


శ్రీమతి పి.శీనమ్మ
నెల్లూరు


శ్రీ ఎమ్.లింబాద్రి
మెట్‌పల్లి


చి॥ కె.కృష్ణచైతన్య రెడ్డి
హైదరాబాద్


శ్రీమతి ఎస్.రేణుక
శ్రీ ఎస్.శివకుమార్
సిద్ధిపేట

(34వ పేజీ తరువాయి)

(7) దేనిపై మమతను పెంచుకున్నా, అది బుద్ధిలో సమతను దెబ్బ తీస్తుంది. ఎవరిని అతిగా ప్రేమించినా అది జీవన యానాన్ని వక్రగతి వైపు నడిపిస్తుంది. ప్రేమ మంచిదే. అతిప్రేమే అనర్థదాయకం. స్నేహం మంచిదే. అతిస్నేహం (అభిస్నేహం) నిరర్థకం. అతిప్రేమలు సమస్యలకు శ్రీకారం చుడుతాయి. సంతాపాలను పెంచి పోషిస్తాయి.

(8) ప్రపంచాన్ని గూర్చి అలసిపోయే టంతగా ఎందుకు ఆలోచిస్తావు? ఎంత మందిని గూర్చి ఆలోచిస్తావు? ఎందరిని నీ బుద్ధిలో ఇముడ్చుకో గలవు? వారందరూ నీవు ఆలోచించ దగిన వారేనా? ఈ ఒక్క ఆలోచన చక్కగా చేయ గలిగితే, అన్ని ఆలోచనలు ఆవిరై పోతాయి. ఆవేదన లన్నీ అడుగంటి పోతాయి. మిత్రమా! ఎవరిని గురించి గాని అదే పనిగా ఆలోచించడం మానేయ్. నువ్వు ప్రపంచాన్ని గూర్చి ఎంత అతిగా ఆలోచించినా, ప్రపంచం మాత్రం నిన్ను పట్టించుకోదు. నిన్ను గురించి ఆలోచించే స్థితిలో ఇతరులు లేరు. అర్థం చేసుకో.

(9) మొక్కల్ని పెంచినట్లు, కుక్కల్ని పెంచినట్లు కోరికల్ని పెంచుకోవద్దు. కోరికల్ని పెంచుకుంటూ పోతే అవి ఒక దశలో పెరిగి నాలుగు నలభై అవుతాయి - నాలుగు వందలూ అవుతాయి. ఆ దశలో అవి తీరే అవకాశం లేక, తీర్చుకొనే శక్తి మనకు లేక బ్రతుకు బండబారి పోతుంది. అలా కాకుండా, ఉన్న కోరికల్ని పెంచుకోకుండా త్రుంచుకుంటూ వస్తే, ఒక దశలో, తలపై మూటల్ని దించుకున్నట్లు తలలోని తలపుల్ని కూడా దించుకో గలుగుతాం. ఆ దశలో హృదయంలో ప్రశాంతతే రాజ్య మేలుతుంది.

(10) కాలం చాలా విచిత్ర మైంది. కాలం లోనే అన్నీ మారి పోతాయి. కాలం లోనే అన్నీ కారి పోతాయి. కాలం సాగేదే గాని ఆగేది కాదు. కాలంలో పనితనమే గాని కనికరము లేదు. కాలం తెలివైంది కాకపోవచ్చు. కాని, కాలం చాలా విలువైంది. దాని విలువెంతో తెలిసే లోగా కాలం కారి పోతుంది. కరుగుతూ కనుమరుగయ్యే కాలానికి ఖరీదెంతో కాలం ఉన్నప్పుడే నిర్ణయించుకోవాలి. కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం లోనే మనం కాలాతీతులం కాగలము. కాలాన్ని దుర్వినియోగం చేసుకుంటే మళ్ళీ కాటిలో కాపురమే.

(11) ప్రాయశ్చిత్తాలు, పశ్చాత్తాపాలు జీవితాన్ని ప్రభావితం చేయవు. అవన్నీ బాధల గతాన్ని గుర్తు చేసి బాధించేందుకే ఉపకరిస్తాయి. మనిషి పొంగి పోయేందుకు, మనస్సు క్రుంగి పోయేందుకే సహకరిస్తాయి. దురద ఉన్నవాడు దేహాన్ని గోకుతూ ఉంటాడు. పశ్చాత్తాప పడేవాడు మనస్సును గోకుతూ ఉంటాడు. ఒక దశలో దానిని మానని గాయంగా మార్చుకుంటాడు. పశ్చాత్తాపాలను ప్రక్కన పడేసి తప్పిదాల నుండి పాఠాలు నేర్చుకొనే అధ్యయన లక్షణాన్ని అలవరచు కోవాలి. పశ్చాత్తాపాలు, ప్రాయశ్చిత్తాలు పునః పాప జీవనానికి శ్రీకారం చుట్టే ప్రమాదం లేక పోలేదు. పాఠాలు నేర్చుకున్నప్పుడే పరివర్తన జరుగుతుంది. బ్రతుకు ప్రభావిత మవుతుంది.

(12) నిద్ర లేవగనే బ్రతుకును భగవంతునితో ఆరంభించండి. **కరాగ్రే వసతే లక్ష్మీః** -

అనే శ్లోకాన్ని పఠిస్తూ, **కరమధ్యే తు గోవిందః** - అంటూ అరచేతిలో అచ్యుతుని దర్శించండి. 'భగవాన్! నా చేతలు నా చేతుల్లో ఉంటే ఏ ప్రమాదమైనా జరగవచ్చు. బ్రతుకు భగవన్మయం కావాలంటే, నా చేతలన్నీ చేతిలో ఉన్న నీ ఆజ్ఞలకు లోబడే ఉండాలి. నీవు నడిపినట్లే నడవాలి. భగవాన్! ఈ రోజు నాది కాకుండా నీది కావాలి' అంటూ మనల్ని మనం పరమేశ్వరునికి సమర్పించుకోవాలి' అంటూ శ్రీ గురుదేవులు విస్తరించి గంటసేపు ప్రసంగించిన 'సాధన సౌలభ్యానికి ద్వాదశ సోపానాలు' అనే విషయాన్ని స్థాలీ పులాక న్యాయంగా టేపు నుండి గ్రహించి మీకు అందించాము.

పూజ్య స్వామీజీ సందేశానంతరం స్వామీజీ 63 వ జన్మదినానికి గుర్తుగా చైతన్య మాతృమండలి - వరంగల్ శాఖ మాతృమూర్తులు వివిధ వస్తువులతో తయారు చేసిన చిత్ర విచిత్రమైన రంగురంగుల మాలలతో గురుదేవులను అలంకరించి అర్చించారు. సత్సంగ సభ్యులు, వృద్ధులైన స్వామీజీ భక్తులు శ్రీ సోమలింగం గారు బాలకృష్ణునికి ఇష్టమైన వెన్నతో స్వామీజీని తులాభారం చేశారు.

జన్మదినోత్సవం

25 వ తేది ఉదయం ఎనిమిది గంటలకే అన్నపూర్ణేశ్వరి గార్డన్స్ భక్త జనంతో క్రిక్కిరిసి పోయింది. పూజ్య స్వామీజీ సభా స్థలికి చేరుకోగానే మంగళ వాయిద్యాలతో, విజయ ఘోషలతో భక్తులు ఘనంగా పూర్ణకుంభ ఆహ్వానం పలికారు. వేదిక నలంకరించిన గురుదేవులు ముందుగా భక్తుల చేత సంకీర్తనము చేయించి, ఆ తరువాత తమ సందేశాత్మక ప్రబోధాన్ని అనుగ్రహించారు.

ప్రవచనా నంతరము 'గిరిధారి' మాసపత్రిక 25 వ వార్షికోత్సవాన్ని (రజతోత్సవం), చైతన్య భగవద్గీత ప్రథమ వార్షికోత్సవాన్ని రెండిటిని మేళవించి హైదరాబాద్ ఆశ్రమంలో శ్రీరామ నవమి సందర్భముగా అద్భుతమైన రీతిలో అయిదు రోజుల పాటు సత్సంగ మేళా నిర్వహించ నున్నట్లు భక్తుల కరతాళ ధ్వనుల మధ్య తెలియ చేశారు. ఈ సందర్భముగా గురుదేవులు తమ దివ్య సంకల్పాన్ని వ్యక్తం చేశారు :

ఆత్మబంధువులారా! నేను పరిమితమైన ఉపాధి కలిగిన వాణ్ణి. కాని, 'గిరిధారి' పత్రిక ద్వారా యావత్ ముముక్షు లోకానికి ప్రవాహ రూపంలో విస్తృతంగా సేవ లందించాలనే సత్సంకల్పంతో, సదాశయంతో నా మనోభీష్టాన్ని మీ ముందు ఉంచుతున్నాను.

ఏప్రిల్‌లో నిర్వహింపబోయే 'గిరిధారి' రజతోత్సవ వేడుకలలో అంటే, ఇరవై అయిదవ వార్షికోత్సవ సభలో 'గిరిధారి' ఇరవై ఐదు వేల మంది జీవిత సభ్యులతో అలరారుతుంటే చూడాలనేదే నా మనోభీష్టం. ప్రగాఢమైన అభిలాష.

ఏదైనా ప్రయత్నము తోనే సాధింప బడుతుంది. మీ మీ ప్రాంతాలలో ఈ మహత్తర సేవకు మీరు నడుం బిగిస్తేనే కార్యం సఫల మవుతుంది. ఇదొక పవిత్రమైన సేవా కార్యం. ఇక రాబోయే రోజులలో మన సేవా కార్యక్రమాలు ఉద్యమ రూపంలో విశ్వరూపాన్ని ధరించ బోతాయి. అద్భుతమైన ఆర్ష సంస్కృతీ పునర్వైభవ వెలుగును ఋషి బిడ్డ లందరూ దర్శించి, తృప్తి చెంది, వారూ భాగస్వాములై ఉద్యమంలో పాలు పంచుకోవాలి అంటే, వారిని 'గిరిధారి' పత్రికకు సభ్యులను గావించి, వారిని కూడా మన వాసుదేవ కుటుంబంలో సభ్యులుగా చేర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

రసీదు పుస్తకాలు ముద్రింపబడి సిద్ధంగా ఉన్నాయి. ఇరవై లేదా అంతకు పైగా జీవిత సభ్యులను చేర్పించిన వారికి అందమైన జ్ఞాపికలను బహూకరించి తృప్తి చెందాలని ఆశ్రమం భావిస్తోంది. సమాజ అభ్యుదయాన్ని, లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ, ఈ పవిత్ర కార్యక్రమంలో మీ శక్తి వంచన లేకుండా శ్రమించండి. ఇదే నేను మీ నుండి ఆశించే గురుదక్షిణ' అని కరతాళ ధ్వనుల మధ్య ఆదేశించారు.

గురుదేవుల ఆదేశాన్ని శిరోధార్యంగా భావించి, వివిధ సత్సంగ శాఖల ప్రతినిధులు వారి వారి ప్రదేశాల నుండి చేర్పించ దలచిన 'గిరిధారి' సభ్యత్వ సంఖ్యను సభాముఖంగా ప్రకటించారు.

చివరగా, గురుదేవులకు వరంగల్ శాఖ పక్షాన అధ్యక్షులు డా॥ ఎన్.నరసింహారావు గారు, కార్యదర్శి డా॥ బి.బాపురావు గారు పాదపూజ చేశారు. తదనంతరము సత్సంగ శాఖల ప్రతినిధులు గురుదేవులను భక్తి శ్రద్ధలతో సన్మానించు కున్నారు.

కార్యక్రమం చివర మంత్రివర్యులు శ్రీ బస్వరాజు సారయ్య గారు, పార్లమెంటు సభ్యులు శ్రీ రాజయ్య గారు సభాస్థలికి వచ్చి పూజ్య గురుదేవులకు పుష్ప గుచ్ఛములను సమర్పించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



కార్యక్రమానంతరం భక్తు లందరు పసందైన విందును ఆరగించారు. గురుదేవులు పంచిన ప్రేమను, జ్ఞానామృతమును కడుపార గ్రోలి తృప్తి చెందిన భక్తులు, సత్సంగ సభ్యులు నిండైన హృదయాలతో వారి వారి ప్రాంతాలకు ప్రయాణాలను సాగించారు. గురుదేవులతో గడిపిన కాలము రోజులే అయినా, ఆ దివ్యానుభూతి ఈ సంవత్సరానికి సరిపోతుందని భావిస్తూ ఆనంద డోలికలలో ఊగుతూ వరంగల్ పట్టణాన్ని విడిచి గృహోన్ముఖు లయ్యారు.

జై జై గురుదేవ!

ఆశ్రమ నూతన ప్రచురణలు

భాగవతోపన్యాసములు - వి.సి.డి. లు

డిసెంబర్ 5 నుండి 23 వ తేది వరకు వరంగల్‌లో జరిగిన 209 వ జ్ఞానయజ్ఞంలో పూజ్య స్వామీజీ ప్రతి రోజు సాయంత్రం **శ్రీమద్భాగవతం** పై ప్రసంగించిన ఉపన్యాసముల వి.సి.డి.లను వరంగల్ లో పూజ్య స్వామీజీ విడుదల చేశారు. భక్తుల సౌలభ్యం కొరకు తగ్గింపు ధరకు ఇవ్వడం జరిగింది.

1. ప్రథమ, ద్వితీయ స్కంధములు (6 వి.సి.డి.లు). . . . వెల **రూ.300/-**
2. తృతీయ, చతుర్థ స్కంధములు (8 వి.సి.డి.లు). . . . వెల **రూ.400/-**
3. పంచమ, షష్ఠ స్కంధములు (4 వి.సి.డి.లు). . . . . వెల **రూ.200/-**
4. సప్తమ, అష్టమ, నవమ స్కంధములు(6 వి.సి.డి.లు). వెల **రూ.300/-**
5. దశమ, ఏకాదశ, ద్వాదశ స్కంధములు (10 వి.సి.డి.లు) వెల **రూ.500/-**

34 వి.సి.డి.ల సెట్టు . . వెల రూ.1700/-

డి.వి.డి.లు - యతి పంచకము

శ్రీ శంకరాచార్య స్వామి రచించిన **'యతి పంచకము'** పై పూజ్య స్వామీజీ జనవరి 9 వ తేది నుండి 13 వ తేది వరకు హైదరాబాద్ ఆశ్రమంలో ప్రవచించారు. అయిదు శ్లోకాలపై అయిదు రోజుల పాటు సాగిన గురుదేవుల ప్రవచనాలు అయిదు డి.వి.డి.లలో పొందు పరచబడి భక్తుల వినియోగార్థం ఆశ్రమ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయి. . . . . **5 డి.వి.డి.ల సెట్టు . . వెల రూ.375/-**

సుందర చైతన్యాశ్రమం,
దుండిగల్ రోడ్,
హైదరాబాద్ - 500 043.
☎ : 08418 - 255777, 255355



స్వామీజీ లేఖ

ఆత్మ బంధువులారా,
ఓం నమో భగవతే వాసుదేవాయ.

పందొమ్మిది వందల ఎనభై ఐదవ సంవత్సరం నవంబరు మాసంలో 'గిరిధారి' ప్రథమ సంచిక ఆవిర్భవించింది. రెండువేల పదకొండవ సంవత్సరము ఫిబ్రవరి సంచికను మీరు నేడు చదువుతున్నారు. 'గిరిధారి'కి ఇరవై ఐదు సంవత్సరాలు పూర్తి అయ్యాయి.

నా ముప్పై ఎనిమిదవ ఏట 'గిరిధారి' సంపాదకత్వాన్ని చేపట్టాను. ప్రస్తుతం అరవై నాల్గవ సంవత్సరంలో ప్రవేశించాను. ఇరవై ఐదు సంవత్సరాలు నిర్విరామంగా గిరిభారాన్ని భుజాల కెత్తుకొని మోసాను.

అస్మిన్ మహామోహమయే కటాహే
సూర్యాగ్నినా రాత్రిది వేన్ధనేన
మాసర్తు దర్వీ పరిఘట్టనేన
భూతాని కాలః పచతీతి వార్తా ॥

ఈ ప్రపంచము మోహముతో నిండిన ఒక పెద్ద బాన. రాత్రియందు అగ్నిని, పగటిపూట సూర్యుని వంటచెరకుగా వినియోగించుకుంటూ, మాసాలు, ఋతువులు అనే గరిటెతో త్రిప్పుతూ కాలపురుషుడు జీవులను వండుచున్నాడు. ఇది వార్త. ఈ శ్లోకం మహాభారతం వనపర్వంలో ఉంది.

ఇది వార్త. కాల దోషం పట్టని వార్త. దేశ దోషం అంటని వార్త. వస్తుదోషము సోకని వార్త. ఈ వార్తను చేర వేసే వార్తాపత్రిక 'గిరిధారి' మాసపత్రిక. అంతేకాదు,

కాలాగ్నిలో పడి కరిగి పోకుండా, కాలి పోకుండా జీవనకళను సంతరించుకొని కైవల్య ధామానికి చేరే మార్గాన్ని తెలిపే జీవన యాత్రా మార్గదర్శి 'గిరిధారి'.

కష్టాల్లో పుట్టిన పత్రిక 'గిరిధారి'
కన్నీళ్ళతో పెరిగిన నా పుత్రిక 'గిరిధారి'.

అమ్మాయి అందచందాలకు కొదవ లేదు. అందరూ మెచ్చే లాగ ఉంది. నచ్చే లాగ ముస్తాబై ఉంది.

ఎలా నడుస్తుందో!
రేపు ఎలా గడుస్తుందో! అనే బాధ లేదు. ఎలా బ్రతుకుతుందో! అనే బెంగ లేదు.
సొగసైన పత్రిక
సుగుణాల పుత్రిక - ఎలాగైనా హాయిగా బ్రతికేస్తుంది. పంపడమే నా పని. పోయిన చోట పసిడిలా శోభిస్తుంది.

పురిటి నొప్పుల నుండి పెళ్ళిపీటల వరకు పుట్టినింటిలో అన్నీ కష్టాలే అయినా, మెండైన సొగసుతో, నిండైన సంపదతో మెట్టినింటిలో సాటిలేని మేటి అనిపించుకుంది. కన్నీళ్ళతో కుమిలి పోతూ బండెక్కినా, దిగే చోట కళకళ లాడుతూ కాలు పెట్టింది. తనతో పాటు దివిని కూడా భువికి దించేసింది.

కని, పెంచినందుకు ఫలితం కనిపించింది.
తినిపించింది బాగుందని చెవికి వినిపించింది. ఇంకా ఏం కావాలి?

నిండు జాబిలి లాగా ఎందరో జీవితాలను దండిగ పండించిన 'గిరిధారి' మాసపత్రిక పాతిక వసంతాలు పూర్తి చేసుకున్నది.

పెద్ద స్థాయి కలిగిన చిన్న పత్రిక	గిరిధారి
చిన్న పెద్ద తేడా తెలియని వన్నె పత్రిక	గిరిధారి
అన్ని హంగులున్న అందాల పత్రిక	గిరిధారి
శ్రమతో పెరిగిన ఆశ్రమ పత్రిక	గిరిధారి
అధ్యయనానికి అనువైన పత్రిక	గిరిధారి
ఆదాయము లేని ఆదర్శ పత్రిక	గిరిధారి
సంపాదనే ఎరుగని సిరి గల పత్రిక	గిరిధారి
కూడిన వారిని దరి చేర్చే పత్రిక	గిరిధారి
కైవల్య మొసగే కామాక్షి	గిరిధారి
వాణీ విలాసాల మాగాణి	గిరిధారి
నెల నెల కాసే చల్లని వెన్నెల	గిరిధారి
నెల అంతా కాసే అసమాన కళ	గిరిధారి
అంబర విభవాన్ని అవనికి దించింది	గిరిధారి
భూమాత తలలో జాబిల్లిని తురిమింది	గిరిధారి
అవని తలముపై తిమిరాన్ని తరిమింది	గిరిధారి
తెలుగు గుండెలలో వెలుగులను నింపింది	గిరిధారి

నేల మారినా
నెలవులు తప్పినా
వత్సరాలు దొరలినా
నిరుత్సాహ మెరుగని నిత్య సౌభాగ్యవతి గిరిధారి
అసమాన సౌందర్య అపురూప కళావతి గిరిధారి.

గ్రంథాలు గుట్టలై పడుతున్నా ఆరని సిరాయే పత్రిక రక్తం
అవరోధాలు ఎదురౌతున్నా అవిద్య అంతం చూడా లనేదే తన పంతం

ఏది పలికినా, ఎలా పలికినా పద పదము వేదోక్తం
మాట కదిలినా, పాట కులికినా ఏదైనా అది ఋషిప్రోక్తం

పలికే పదాలలో
కులికే వాక్యాలలో
పాడే గీతాలలో
దోగాడే భావాలలో - ఎక్కడ చూచినా, ఏది స్పృశించినా
వాక్యాలలో ఒదిగిన తియ్యని పలుకులే గాని
పలుకుల కొరకు కదిలిన వాక్యాలు లేని వేదాల ఒరవడి గిరిధారి
సరస రాగాల సవ్వడి గిరిధారి.
మాసం మాసం
తీర్థంలా పోస్తూ ఉన్నా
వర్షంలా కురుస్తూ ఉన్నా
అరగని గిరి గిరిధారి
తరగని సిరి గిరిధారి.


నాకు చేతనైన దంతా చేతులు నొప్పి పుట్టే లాగా చేశాను. మీ అందరి ఉత్సాహ ప్రోత్సాహాలు నాకు నిరంతరం తోడుగా నిలిచాయి.
వేడుక లెన్నో చూశాను. వేదన లెన్నో చవి చూశాను. వెన్నునికి నా వేడుకోలును ఎంత గానో 'గిరిధారి' ద్వారా వినిపించాను.

అందులో ఏదో ఉంది
ముఖ్యంగా నా ఎద ఉంది.



వైకుంఠ ఏకాదశి - గీతాజయంతి వేడుకలు















ఆశ్రమంలో జనవరి 9 వ తేది నుండి 13 వ తేది వరకు సాగిన ప్రవచనములు













శ్రీ ఆది శంకరాచార్య స్వామి విరచితం
యతి పంచకము

















నవనీత
తులాభారం

స్పందన



ప్రేమమూర్తులు, జ్ఞానస్వరూపులైన

పూజ్య గురుదేవులకు

శత శతకోటి ప్రణామములు. శ్రీ గురుభ్యోనమః.

ఓం నమో భగవతే వాసుదేవాయ.

నా జీవితాన్ని ప్రభావితం చేసిన జ్ఞానత్రయాన్ని తెలియ చేయాలని ఈ లేఖ వ్రాస్తున్నాను. అవి (1) మీరు హైదరాబాద్‌లో నిర్వహించిన 100 వ జ్ఞానయజ్ఞము (2) మీరు రచించిన 'చైతన్య భగవద్గీత' (3) వరంగల్ సుందర సత్సంగ్ సదస్సు.

(1) 100వ గీతా జ్ఞానయజ్ఞములో మీరు చేసిన అద్భుతమైన ప్రవచనములు నా జీవిత ఒరవడినే మార్చివేశాయి. జీవిత గమ్యాన్ని, మార్గాన్ని సుస్పష్టంగా నిర్దేశించాయి. కృతజ్ఞతా భావంతో శిరస్సు వంచి మీకు మరల మరల నమస్కరిస్తున్నాను.

(2) మీ అమృతహస్తాల నుండి వెలువడిన చైతన్య భగవద్గీత 'వ్యామిశ్రేణ ఇవ వాక్యేన' - ఆధ్యాత్మిక గందరగోళంతో ఉన్న స్థితి నుండి నన్ను ఒక స్పష్టమైన స్థాయికి చేర్చింది. జీవితంలో నిండు వెలుగులను నింపింది. గీతా హృదయాన్ని బుద్ధికి పట్టించింది.

వ్యాస, శంకరుల తరువాత ముముక్షు లోకానికి అంతగా సేవ లందించింది నా గురుదేవులు మాత్రమే అనే దానికి శాశ్వత సాక్ష్యం 'చైతన్య భగవద్గీత'. నా శ్రీకృష్ణుడు, నా సుందర గురుదేవులు వేరు వేరని భావించే నా భేదబుద్ధిని తొలగించి సమబుద్ధిని ప్రసాదించిన గ్రంథము 'చైతన్య భగవద్గీత'. గురుదేవా! కృతజ్ఞతా భాష్పాలతో మీ పాదపద్మాలను అభిషేకిస్తున్నాను.

(3) దయాసింధువులైన మీరు మీ అనుభవ పిండితార్థాన్ని వరంగల్‌లో పన్నెండు ఆధ్యాత్మిక సందేశ మణుల రూపంలో ముముక్షువులకు ప్రేమతో అందించారు. ఈ ప్రపంచంలో తల్లిదండ్రులు, అమ్మమ్మ నాయనమ్మలు, తాతముత్తాతలు, సోదర బంధుమిత్రాదులు, తోటి సత్సంగ సహచరులు - అందరి ప్రేమను కలిపి కలబోసినా, డిసెంబర్ 24 వ తేది సాయంత్రం వరంగల్ సదస్సులో మీరు పంచిన ప్రేమలో సహస్రాంశమే అవుతుంది. మీరు ప్రసాదించిన మంత్ర రూపాలైన పన్నెండు విషయాలు వాస్తవానికి ముముక్షువులకు బుద్ధి దీపాలు.

మీరు వితరణ చేసిన ఆ ద్వాదశ అనుభవ జ్ఞానమణులు నన్ను గాలిలో తేలియాడేటట్లు చేస్తున్నాయి. అసలు నా పాదాలు భూమి మీద ఉన్నవా? లేవా? అనేది నిర్ధారించుకోవడానికి భూమిని నా కాలుతో ప్రత్యేకించి తాకవలసి వస్తోంది. కృతజ్ఞతతో పులకరించి పోతున్నాను.

సుందర గురుదేవులకు పునః పునః ప్రణామాలు.

గురుచరణ ధూళి

శ్రీధర్

వివేకానందనగర్ సత్సంగ్, హైదరాబాద్

మహారాజ పోషకులు
రూ.10,000/-



శ్రీమతి ఎ.యశోదమ్మ
శ్రీ ఎ.హృషీకేశ్ శర్మ
వైజాగ్, రూ.75,000/-



డా॥ శ్రీమతి కె.సుకన్యా రెడ్డి
అమెరికా
రూ.50,000/-



శ్రీ ఎమ్.అమరేశ్వర రావు
హైదరాబాద్
రూ.50,000/-



శ్రీమతి డి.సురేఖ
అమెరికా
రూ.50,000/-



శ్రీమతి ఎమ్.విమల
శ్రీ ఎమ్.నరసింహా రెడ్డి
మంచన్‌పల్లి, రూ.25,000/-



శ్రీమతి పి.భాగ్యమ్మ
శ్రీ పి.వి.రాంరెడ్డి
హనుమకొండ, రూ.25,000/-



శ్రీమతి జి.శ్రీదేవి
శ్రీ జి.భాస్కర రావు
దుండిగల్, రూ.25,000/-



శ్రీ బి.ప్రశాంత్ కుమార్
అమెరికా
రూ.20,000/-



శ్రీమతి ఎన్.సులోచన
శ్రీ డా॥ ఎన్.నరసింహారావు
వరంగల్



శ్రీమతి జె.విజయలక్ష్మి
శ్రీ జె.రాజలింగం
హైదరాబాద్



శ్రీమతి బి.విజయ
శ్రీ డా॥ బి.బాపూరావు
వరంగల్



చి॥ ఎస్.స్థితప్రజ్ఞ
హైదరాబాద్



శ్రీమతి జి.చంద్రకళ
శ్రీ జి.రాజేశ్వరయ్య
వరంగల్



శ్రీ కె.ఆర్.రమణ
శ్రీ కె.రవీంద్రనాథ్
చిత్తూరు




శ్రీమతి టి.విజయలక్ష్మి
శ్రీ టి.సురేశ్ కుమార్
హనుమకొండ



శ్రీమతి ఎమ్.వి.భారతి
హైదరాబాద్


శోభా యాత్ర


టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు
శ్రీ వినయ భాస్కర్











భద్రకాళీ మాత దర్శనం







GIRIDHARI Date of Posting is 1st of every month.
Postal L.C.No.H/RMY/05/2009-2011. Registered with Registrar of News Papers of India, New Delhi. Regn.No.44892/85-1/261/05/R-III
Dated 5-1-2006 Licensed to post without prepayment









Printed by M.V.Bhadra Rao, Published by Swami Sundara Chaitanyananda on behalf of Sarvagna Cultural Trust at Hyderabad and Printed at Sri Laxmi Ganapathi Binding Works, Kovvur. Editor: C.H.Padma M.A. (Litt).



గిరిధారి



శాశ్వత చందా
రూ.750/-
10 సం॥ లకు



మార్చి
2011



మహారాజ పోషకులు

రూ.10,000/-



శ్రీ వేముల నవీన్ కుమార్
కర్నూలు



శ్రీమతి వేముల విమల
శ్రీ వేముల నాగేశ్వర రావు
కర్నూలు



శ్రీమతి ఆర్.పద్మావతమ్మ
శ్రీ ఆర్.వీరన్న శెట్టి
కర్నూలు



శ్రీమతి ఆర్.సీత
శ్రీ ఆర్.హరి ప్రసాద్
కర్నూలు



శ్రీమతి ఎస్.సువర్ణమ్మ
శ్రీ ఎస్.వెంకటేశ్వర్లు
కర్నూలు



కుమారి కె.శోభారాణి
కర్నూలు



శ్రీమతి జె.ప్రభావతి
శ్రీ జె.వెంకటేశ్వర్లు
కర్నూలు



శ్రీమతి కె.శ్వేత
శ్రీ కె.కళ్యాణ్
కర్నూలు



శ్రీమతి జి.అరుణవతి
శ్రీ జి.నాగిరెడ్డి
హైదరాబాద్



శ్రీమతి బి.విజయలక్ష్మి
శ్రీ బి.అంజయ్య గౌడ్
నల్గొండ



శ్రీమతి పి.విజయ
శ్రీ పి.శ్రీనివాస రావు
హైదరాబాద్



శ్రీ గుండా శేషఫణి
కర్నూలు



శ్రీమతి ఇ.ఋషీశ్వరి
హైదరాబాద్



శ్రీ డి.కమలయ్య
హైదరాబాద్



శ్రీ ఎమ్.సుబ్రహ్మణ్యం
హైదరాబాద్




శ్రీమతి ఎమ్.లక్ష్మి
ఆదిలాబాద్



ప్రార్థన

నమస్తే అస్తు భగవ న్విశ్వేశ్వరాయ మహాదేవాయ
త్ర్యంబకాయ త్రిపురాంతకాయ త్రికాలాగ్ని కాలాయ
కాలాగ్ని రుద్రాయ నీలకంఠాయ మృత్యుంజయాయ
సర్వేశ్వరాయ సదాశివాయ శ్రీమన్మహాదేవాయ నమః॥

ఓ భగవంతుడా! నీకు నమస్కారము. సర్వజగత్ప్రభువును, దేవతలకు దేవుడును, త్ర్యంబకుడును, త్రిపుర నాశకుడును, త్రికాలాగ్ని కాలుడును, కాలాగ్ని రుద్రుడును, నీలకంఠుడును, మృత్యుంజయుడును, సర్వమునకు ప్రభువును, సదాశివుడును, శ్రీమన్మహాదేవుడును అగు రుద్రదేవునికి నమస్కారము.



ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి : 26 సంచిక : 4

వ్యవస్థాపకులు:

శ్రీ స్వామి సుందర చైతన్యానంద

సంపాదకులు: శ్రీమతి సి. పద్మ, M.A.

ఇందులో

ప్రార్థన	1
విషయ సూచిక	2
ఆప్త వాక్యం	3
సంపాదకీయం	5
పాహిమాం! ప్రభో! పాహిమాం!	11
నమో డైనమో!	13
వెలుగు నీడలు	15
భక్త్యంజలి	18
Sermons in Stones	19
హృదయ వీణ	28
మచ్చిత్త: సతతం భవ!	29
కైలాసపతీ! కరుణించు!	34
విశ్వనాథాష్టకం	37
ధన్య జీవితం (పాట)	40
చైతన్య ప్రభంజనం	41

ముఖచిత్రం :

కర్నూలు లో 210 వ జ్ఞానయజ్ఞం చిత్రములు

జీవిత సభ్యత్వం - రూ. 750 /-
(10 సంవత్సరములు)

డి.టి.పి. & కవర్ డిజైన్
సుందర చైతన్యాశ్రమం, హైదరాబాద్

ప్రింటింగు : బైండింగు
శ్రీ లక్ష్మీ గణపతి బైండింగ్ వర్క్స్, కొవ్వూరు

వివరములకు: సర్వజ్ఞ కల్చరల్ ట్రస్ట్, సుందర చైతన్యాశ్రమం,
దుండిగల్ రోడ్, హైదరాబాద్ - 500 043. ఫోన్ : (08418) 255777, 255355

Visit us at : www.sundarachaitanyam.org (*email : admin@sundarachaitanyam.org*)



ఆప్తవాక్యం

శివగురు వందనం

ప్రాకి ప్రాకి చీమ చేరును పారము.
ఎగుర నేర్వని పక్షి చేరు టెపుడు?
అందుకే,
"సాధనమున పనులు సమకూరు ధరలోన" అని అన్నాడు వేమన.
వేమన మల్లనలు, తిమ్మన తిక్కనలు ఎన్ని చెప్పినా, మన మేమిటో, మన దేమిటో తెలిసిన రోజే బ్రతుకంతా తెల్లన. మనసంతా చల్లన.

బిచ్చ మెత్తే ప్రభువు కన్నా, బిచ్చమును దానం చేసే బిచ్చగాడే వాస్తవానికి మిన్న.
కయ్య పండి నంత మాత్రాన కడుపు నిండాలని ఎక్కడుంది?
ఉన్నది మనది కాదు; పొట్టలో పడేదే మనది.
పెట్టుకున్నది మనది కాదు, పరులకు పెట్టుకున్నదే మనది.
ప్రక్కన పెట్టుకున్నది మనది కాదు; ప్రక్కవారికి పెట్టిందే మనది.

ఏదీ పెట్టక పోయినా చీవాట్లు పెట్టడమే అలవాటు కొందరికి.
అట్లు తినటం కన్నా చీవాట్లు తినటమే హాయి మరి కొందరికి.

పైరు పెట్టేవారు కొందరైతే, పోరు పెట్టేవారు మరికొందరు.
నారు పెట్టేవారు కొందరైతే, నీరు పెట్టేవారు మరికొందరు.

పని పెట్టేవారు కొందరైతే, పని పట్టేవారు మరికొందరు.
పెట్టి చూచేవారు కొందరైతే, చూచి పెట్టేవారు మరికొందరు.

అడిగడిగి తినేవారు కొందరైతే, అడుక్కు తినేవారు మరికొందరు.
కడుపుకు అన్నం పెట్టేవారు కొందరైతే, కొంపకు కన్నం పెట్టేవారు మరికొందరు.

ఏది ఏమైనా
పట్టేవా డుంటేనే పెట్టేవాడు ఉంటాడు.
పెట్టేవాడికి కీర్తి కిరీటం పెట్టేవాడు పట్టేవాడే.

మాతా! భిక్షాందేహి!
అక్షయ పాత్రను పట్టి అన్నం పెట్టమని అడుగుతాడు యాచకుడు.
అదెంత గొప్పో! కాకపోతే,

యతివరేణ్యుడు యాచకు డెందు కవుతాడు? గురువై యుండి గుమ్మం వద్ద గుర్తు లేనివాడిగా ఎందుకు నిలుస్తాడు? పళ్ళెం నింపుకోలేనివాడు పబ్బం గడుపుకోవటమా? అదెంత సుఖమో!

భిక్షాన్న మాత్రేణ చ తుష్టిమన్తః

భిక్షాన్నము భుజించి తృప్తి చెందుతాడట నిత్యతృప్తు డైన భిక్షువు. ఇదెక్కడి సంప్రదాయమో! ఎవరి సంప్రదాయమో!

ఇంకెవరిది? ఆదిభిక్షువు సంప్రదాయమే. ఆదిగురువు సదాచారమే.

కాకపోతే,

కైలాసపతికి కడుపే కైలాసమా! లేకపోతే, ఎందుకొచ్చిన భిక్షాటన?

పేరేమో లోకేశ్వరుడు - ఏం లాభం?

లోకుల కందరికీ లోకువే. లోగడ జరిగిన రగడ ఒకటి చెప్పనా?

అనగనగా ఒక కవి. పుట్టిన కవల పిల్లలలో రెండవవాడు. మొదట పుట్టింది దారిద్ర్య సహోదరి.

ఒకనాడు కవిగారు రాజుగారి వద్దకు వచ్చారు. "ఏం కావాలి? కోరుకో కవీశ్వరా!" అనే రాజు గారి సంబోధనకు పరవశించి, 'కవి'ని పడేసి 'ఈశ్వరు' డయ్యాడట.

అర్ధం దానవ వైరిణా గిరిజయాప్యర్ధం శివస్యాహృతమ్
దేవేత్థం జగతీ తలే స్మర హరాభావే సమున్మీలతి
గంగా సాగర మంబరం శశికలా శేషశ్చ పృథ్వీతలమ్
సర్వజ్ఞత్వ మధీశ్వరత్వ మగమ త్త్వా మ్మాం భిక్షాటనమ్ ॥

"జనేశ్వరా! ఏం చెప్పను? ఈశ్వరుని అర్ధ శరీరాన్ని విష్ణువు గ్రహించాడు. మిగిలిన అర్ధం వ్యర్థం గాకుండా అర్ధాంగి ఆక్రమించుకుంది. హరహరా! శివుడే లేనపుడు మే మెందుకు? అని భావించి గంగమ్మ పుట్టింటికి చేరిపోయిందట(సాగరం). ఇరుగు పొరుగు లేనపుడు ఇందుండి ఏమి లాభం అని ఇందుడు (చంద్రుడు) నింగి కెగిరాడట. ఇక శేషుడంటారా? 'పుటుక్కు జరజర డుబుక్కు' జరజర మని జారి నాగలోకానికి చేరాడు. ఆయన కున్న సర్వజ్ఞత్వం, సర్వశక్తిమత్వం, ఈశ్వరత్వం తమరిని ఆశ్రయించాయి. ఇక మిగిలింది భిక్షాటనమే గదా? అది నన్ను వరించింది" అని చెప్పకనే తన దారిద్ర్యాన్ని చెప్పి, యాచించకనే శివుని అడ్డం పెట్టుకొని ఆడవలసిం దంతా ఆడాడు.

ఎవరు ఏ ఆటలు ఆడినా అవి నర్తన సుందరుని నటరాజ మందిరం లోని పదలయలే. తిరిగి లయకర్త ఆలయాన్ని చేరే పదనిసలే.

స్వామి సుందరచైతన్యానంద

సంపాదకీయం

జేబు లోనే జవాబు

అది ప్రాతఃకాలం. ప్రశాంత ఆశ్రమ వాతావరణం. మంచు మెల్లమెల్లగా కరుగుతూ చీకట్లు తొలగుతున్న సమయం. సన్నని మామిడి పూత సువాసన ఆహ్లాదాన్ని నింపుతున్న తరుణం. ప్రార్థన అనంతరం ఆశ్రమవాసులు, భక్తులు గురుదేవులను కర్నూలు యజ్ఞానికి సాగనంపేందుకు ఆరుబయట బారులు తీరి నిలుచున్నారు. గురుదేవులు తమ సదనం నుండి చకచకా నడచి వెళ్ళి ఆలయంలో భగవానుని దర్శించుకొని, హారతిచ్చి, క్రిందికి దిగి వచ్చి ఆలయం ముందు భక్తుల మధ్య ఆగి ఉన్న కారులో కూర్చున్నారు. కారు తలుపు వేయబోతుండగా హఠాత్తుగా గుర్తు వచ్చి, 'నా కళ్ళజోడు ఎక్కడ పెట్టారో కనుక్కో' అని తమతో పాటు బయలు దేరుతున్న మరొక కారు వైపు చూపిస్తూ అన్నారు. పరుగున వెళ్ళి విషయం తెలుసుకొని వచ్చిన అమ్మాయి, మీ జేబు లోనే ఉందట స్వామీజీ! అన్నది. గురుదేవులు జేబు తడిమి చూసుకున్నారు. నిజమే. జేబు లోనే ఉన్నా తమకు తెలియలేదు. గురుదేవులు ఒక్క క్షణం ఆలోచించి, ఇటు తిరిగి చిన్నగా నవ్వి, 'జేబులో ఉన్నది తెలియనివాడు, దేహంలో ఉన్నది తెలిసిన వాడు సాధువు' అన్నారు. ఆహా, ఇంత చిన్న సన్నివేశంలో ఎంత గొప్ప సందేశం! అని ఆశ్చర్యపోతూ ఉండగానే మళ్ళీ, '*జేబులో ఉన్నది బాగా తెలిసిన వాడు, దేహంలో ఉన్నది అసలే తెలియని వాడు సంసారి*' అని పెద్దగా నవ్వి, 'ఈ సారి సంపాదకీయం దీని మీద వ్రాయి' అంటూ నన్ను మిశ్రమ భావాలలో ముంచేసి ముందుకు సాగిపోయారు. ఆశ్చర్యం, ఉత్సాహం, ఆనందం, సందేహం అన్నీ కలసి మనసు కదంబ మయింది. కలవరం మొదలయింది. ఇదే కదూ సంసార మంటే! అనుకున్నాను. ఏమి వ్రాయాలి? ఎలా వ్రాయాలి? మనసు సందిగ్ధంలో పడింది. ఏముంది! సంసార మంటే మన విషయం. సాధుత్వ మంటే స్వామీజీ విషయం అనుకొని మనసు మళ్ళీ కుదుట పడింది.

సంసారి అంటే గృహంలో ఉండేవాడు - సాధువు అంటే తపోవనంలో ఉండేవాడు అనేది సాధారణమైన జ్ఞానం. కాని, *నివృత్తి రాగస్య గృహం తపోవనం* - రాగం తొలగితే గృహమే తపోవనం అనేది శాస్త్రం యొక్క అభిప్రాయం. అంటే, రాగం తొలగిన గృహస్థుడు సాధువే అని అర్థం.

మనిషి ప్రేమ జీవి. ప్రేమ కోసమే జీవించే వాడు, ప్రేమ వల్లనే జీవించేవాడు మనిషి. నిజమే. కానీ, ప్రేమ అందనంత మాత్రాన మరణించడానికి ప్రేమ ప్రాణవాయు వేమీ

కాదు. ఒకరికి అంది ఒకరికి అందనిది ప్రేమ కాదు. మురిపించి, మైమరపించి మరణించేటట్లు చేసేది ప్రేమ కానే కాదు. అది రాగం. అహంకార మమకారాలకు ప్రతిరూపం. అర్థం కాని చోట అపార్థాలను, అవగాహన లేని వారిలో అపోహలను సృష్టించేది రాగమే. అపార్థాలకు, అపోహలకు తావివ్వనిది; సంయోగ వియోగాలకు అతీతమైనది ప్రేమ. పవిత్రమైన ప్రేమలో దుఃఖానికి చోటు లేదు. దుఃఖ పెట్టడం, దుఃఖ పడటం రెండూ తెలియని ప్రేమమూర్తి సాధువు.

తానేమిటో తెలియక, తాను కాని దానిని తాను అనుకునే వాడు సంసారి. తానేమిటో తెలిసి తన కన్నా అన్యమైనది లేదు అని అర్థమైన వాడు సాధువు. అందుకే, సంసారిలో అంతా రాగద్వేషాలే. సాధువులో అంతా ఔదాసీన్యమే.

వేళ్ళ వల్లనే వృక్షం నిలుస్తుంది. వేళ్ళ వల్లనే అది కదలలేక పోతుంది. దేహం వల్లనే మనిషి జీవిస్తాడు. దేహాభిమానం వల్లనే మనిషి బద్ధు డవుతాడు. 'నేను - నాది' అనే వేళ్ళతో దుఃఖ పంకిలంలో కూరుకు పోతాడు. అందుకే కాబోలు సంసారాన్ని వృక్షంతో పోల్చి సంసార వృక్షం అన్నారు. మరి సాధువో? ఆశాపాశాలు లేని స్వేచ్ఛా జీవిగా, వసంత ఋతువులా లోకహితంగా చరిస్తూ ఉంటాడు.

ఛత్రం ఉన్నంత వరకు ఛాయ ఉన్నట్లు, ప్రారబ్ధం ఉన్నంత వరకు దేహం ఉంటుంది. దహింప బడేది దేహం. కృశించి నశించేది శరీరం. దేహ లక్షణాలను తన యందు ఆరోపించుకొని నేను మరణిస్తానని మనిషి శోకిస్తాడు. ఆత్మ లక్షణాలను దేహానికి ఆపాదించి తాను ఎప్పుడూ దేహంగా ఉండాలని, ఉంటానని భ్రమిస్తాడు. ఈ శోకమోహాలే సంసారి సొత్తు. తన దేహం మరొక దేహం కాదు. దేహాల మధ్య భేదం ఉంది కనుక భిన్నదేహాల మధ్య సంబంధ బాంధవ్యాలు ఏర్పడి జీవుడి సంసార వృక్షం విస్తరిస్తూ ఉంది. దుఃఖఫలాలను అందిస్తూ ఉంది.

మరి సాధువో! అన్ని శరీరాలలో ఉన్న అశరీరి తానని, అనిత్యమైన దేహాలలో నిత్యమైన ఆత్మ తానని ఎరిగిన వాడు. 'తాను' అనే ఆత్మసాగరంలో అన్ని దేహాలూ అలలే. ఆత్మ అయిన తాను అనంతం. అనంతమైన తాను అద్వయం. ఏకం, అద్వయం అయిన స్వరూపంలో సంబంధాలకు అవకాశం లేదు కనుక, తానే గాని తన వారు లేని వాడు సాధువు. తన వారు లేనివాడు అంటే ఎవరూ లేని ఏకాకి అని కాదు. అనంతమైన తన స్వరూపంలో విశ్వమంతా ఒదిగి ఉంది కనుక అందరూ తానే, కానీ తాను ఎవరూ కాదు అని అర్థం. సాధువు ఎవరికీ దూరంగా లేడు. అలాగని, ఎవరికీ చేరువ కాడు.

కొన్ని మనస్సులు కొన్ని విషయాలను పట్టించుకోవు. కొన్ని మనస్సులు కొన్నిటిని విడిపించుకో లేవు. పట్టుకోనివాడు సాధువు. విడిపించుకోలేని వాడు సంసారి. జేబు ధ్యాస సంసారిది. ఆత్మధ్యానం సాధువుది.

ఒకరి సొత్తు మరొకరి సొత్తు కాదు. ఒకరి జేబులో ఉన్నది మరొకరి జేబులో ఉండదు. ఇది ప్రపంచం యొక్క పరిమితత్వం. కానీ అన్ని దేహాలలో ఉండేది ఒకే ఆత్మ. ఇది ఆత్మ యొక్క అనంతత్వం. జేబుకు జేబులో ఉన్న వస్తువుతో ఉండేది ఆధార ఆధేయ సంబంధం. మరి ఆత్మకు దేహంతో ఇలాంటి సంబంధమే ఉందా? ఆత్మకు దేహంతో సంబంధం ఉండటానికి జేబు వేరు, జేబు లోని వస్తువు వేరైనట్లు, ఆత్మ వేరు దేహం వేరు కాదు. అనంతమైన ఆత్మ కన్నా దేహం వేరుగా లేదు కనుక పరిమితమైన దేహం కూడా ఆత్మే; కానీ, అనంతమైన ఆత్మ పరిమితమైన దేహం కాదు. కారణం? ఆత్మ ఉంటేనే దేహం ఉంది. కాని, దేహం లేకపోయినా ఆత్మ ఉంటుంది. ఆత్మకు దేహంతో ఉన్న సంబంధం లేకనే ఉన్నట్లు ఉన్న సంబంధం. లేని పాముకు ఉన్న త్రాడుతో ఏర్పడిన కల్పిత సంబంధం. అదే మిథ్యా సంబంధం.

నీవు దేహం అనుకుంటే జేబు నీవు కాదు. నీవు ఆత్మ అని తెలిస్తే దేహము నీవే, వస్త్రము నీవే, జేబు నీవే, జేబు లోని వస్తువూ నీవే. అంతా తానైన సాధువులో ఆశలు పల్లవించే అవకాశం లేదు.

జేబు లోకి వస్తే సంతోషం - జేబులో నుంచి పోతే దుఃఖం. ఇవే సంసారిని కలత పెట్టే యోగక్షేమాలు. జేబు లోని వస్తువులు మారినట్లు దేహంలో ఆత్మ మారదు. తాను రాకపోకలు లేని నిత్యమైన ఆత్మయే కనుక సాధువు యోగక్షేమాలకు, లాభనష్టాలకు, సుఖ దుఃఖాలకు అతీతుడు.

తన జేబులో ఏముందని నిరంతరం ఆలోచించే సంసారి ప్రపంచం లోనే ఉంటాడు. తన దేహంలో ఉన్న దానిని ఒక్కసారి తెలుసుకున్న సాధువు సర్వత్ర నిండి పోతాడు. సర్వం తానై ఉంటాడు.

జేబును నింపుకొనే ప్రయత్నమే కానీ ఖాళీ కానివ్వని వాడు సంసారి. తాను ప్రపంచంలో ఉన్నది ఖాళీ చేసుకోవడానికే గాని నింపుకోవడానికి కాదు అని ఎరిగిన వాడు కనుక ప్రారబ్ధ క్షయమే గాని ఆగామి లేనివాడు సాధువు.

సంసారి అంటే భార్యాబిడ్డలు కలవాడని కాదు. రాగద్వేషాలు, సుఖదుఃఖాల మధ్య

కొట్టుమిట్టాడే వాడని అర్థం. అటువంటి సంసారి ఏదో ఒకనాడు సాధువు అవుతాడు. కానీ, సాధు వెన్నడూ సంసారి కాదు. త్రాడును దర్శించిన వాడు అది పాము అని మళ్ళీ భయ పడతాడా? కల నుండి మేల్కొన్న వాడు కల లోని విషయాల వల్ల కలత పడతాడా? ముత్తెపు చిప్పను గుర్తించిన వాడు అది వెండి అని ఆశ పడతాడా? పరుగు లెత్తడం ప్రవృత్తి. నిలువరించుకోవడం నివృత్తి. సత్యాన్ని దర్శించిన సాధువు ప్రవృత్తి నివృత్తులకు అతీతుడు.

జేబులో ఉన్న వస్తువు మనిషికి భారం. జేబులో లేని వస్తువు మనిషికి దూరం. ఈ దూరభారాలే దుఃఖం. నీకు నీ వెన్నడూ భారం కాదు. నీకు నీ వెప్పుడూ దూరం కాదు. కనుక, నీ వల్ల నీకు దుఃఖం లేదు. పైగా, నీ వల్లే నీకు సుఖం. అది - ఇది, ఏదీ తెలియని వాడు సంసారి. అది - ఇది, రెండూ తెలిసిన వాడు సాధువు.

కిం హేయం కిం ఉపాదేయం కిం అన్యత్ కిం విలక్షణమ్ ।
అఖండానంద పీయూష పూర్ణ బ్రహ్మ మహార్ణవే ॥

'నేను వదలదగింది ఏముంది? నేను పొంద దగింది ఏముంది? నా కన్నా అన్యంగా ఏమీ లేదే! దేనికీ నేను విలక్షణంగా లేనే! నేను అఖండ ఆనంద అమృత పూర్ణ బ్రహ్మ మహా సాగరాన్ని'. ఇట్టి ఆనందానుభూతి కలిగిన మహాత్ముడు *శరీరస్థ మపి ముక్తః* - శరీరంలో ఉన్నా ముక్తుడే. ఎలా? *ఘటస్థ గగనవత్* - కుండలో ఆకాశం లాగా!

అంతటా ఉంటూ దేనికీ అంటని ఆకాశం వంటి వాడు. చేతి అద్దంలో కనువిందు చేస్తూ చేతి కందని చందమామ వంటి వాడు. అందీ అందని అందమైన వాడు. తెలిసి, తెలియని ఆత్మ తానైన వాడు. సంసారానికి, సన్యాసానికి విలక్షణమైన వాడు. కేవల సాక్షీ స్వరూపుడు గురు భగవానుడు.

గురువు అంటేనే జ్ఞానం. పూర్ణజ్ఞానమే గురువు.

జై జై గురుదేవ!

సి. పద్మ




రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ T.G. వెంకటేష్ గారి స్వగృహంలో పాదపూజ




కర్నూలు కర్నూలు

రాజపోషకులు
రూ.5,000/-

కర్నూలు కర్నూలు



శ్రీమతి ఎమ్.శ్రీవాణి
శ్రీ బి.వీరన్న



శ్రీమతి టి.కోటీశ్వరమ్మ
శ్రీ టి.శివభూషణ రెడ్డి



శ్రీమతి ఎస్.సీతమ్మ
శ్రీ ఎస్.సాంబయ్య



శ్రీమతి జయంతి విజయ
శ్రీ జయంతి శ్రీరాములు



శ్రీ బి.పెద్దయ్య



శ్రీ జి.ఉమా మహేశ్వరయ్య



శ్రీ వేముల శేషఫణి



శ్రీమతి ఎన్.దుర్గాంబ



శ్రీ బి.[illegible]దేవ రెడ్డి



శ్రీమతి బి.సుబ్బమ్మ
శ్రీ బి.ఇ.లక్ష్మీనారాయణ



శ్రీమతి పి.లక్ష్మీకాంతమ్మ
శ్రీ పి.అచ్చయ్య



శ్రీమతి కె.సుభద్ర
శ్రీ కె.అరుణ కుమార్



శ్రీమతి కె.రతీదేవి
శ్రీ కె.బాబూరావు



శ్రీ కె.సాయిబాబా



శ్రీ జి.నాగిశెట్టి



శ్రీమతి పి.వనజమ్మ



శ్రీ ఎస్.రమేశ్



శ్రీమతి పి.లీలావతమ్మ
శ్రీ పి.సుబ్రహ్మణ్యం



శ్రీమతి వి.విశాలాక్షి
శ్రీ వి.లక్ష్మీనారాయణ



శ్రీమతి కట్ట వాసంతి
శ్రీ కట్ట వెంకట కృష్ణయ్య



శ్రీమతి ఎన్.పద్మావతి
శ్రీ ఎన్.ప్రసాద్ గుప్త



శ్రీమతి ఎ.కామాక్షి
శ్రీ ఎ.లక్ష్మయ్య

కర్నూలు కర్నూలు కర్నూలు కర్నూలు



పాహిమాం! ప్రభో! పాహిమాం!

స్వామి సుందర చైతన్యానంద

తాపం దేహాన్ని వేడెక్కించినట్లు, పాపం హృదయాన్ని వేడెక్కిస్తుంది. చల్లటి నీటిలో స్నానం చేస్తే, లేదా చన్నీళ్ళు పానం చేస్తే దేహం చల్లబడుతుంది. కాని, హృదయతాపాన్ని చల్లబరచడం, మండే గుండెలకు శీతలోపచారాలు చేయడం అందరికీ సాధ్యపడే విషయం కాదు.

వేడెక్కిన గుండెల్ని చల్ల బరచడానికి చల్లని దేవుడు, వెన్నెలలు చిందించే తెల్లని దేవుడు పరమేశ్వరుడు మన హృదయంలో వసించాలి.

ఆయన చంద్రమౌళీశ్వరుడు.

ఆయన తల మీద చల్లని చంద్రుడు ఉన్నాడు. నిండైన ప్రేమతో ముద్దముద్దగా తడిపే చల్లని గంగమ్మ తల్లి ఆయన తల పైనే ఉంది.

ఆయన నాగాభరణుడు.

చల్లని స్పర్శ గల పాములే ఆయన ఆభరణాలు. వాటితో పాటు హిమవంతుని కుమార్తె హైమావతీదేవి ఆయన దేహంలో చల్లగా సగభాగాన్ని ఆక్రమించి ఉంది.

పరమేశ్వరుని దేహమంతా చందనపు పూతలే. దానికి తోడు చల్లని ఉదకంతో అదే పనిగ మేనును తడిపే ధారాపాత్ర నిరంతరం ఆయన పైనే ఉంటుంది. అలాంటి చల్లని తెల్లని స్వామిని ఆహ్వానించి, మెల్లగా హృదయంలో పదిలంగా నిలుపుకోవాలి.

"హే శివా! పరమశివా!

నీ చుట్టూ అన్నీ శీతలోపచారాలే. వాటి ముందు నా అపచారాలు కరిగి పోకుండా ఎంత సేపు ఉంటాయి?

హే భగవాన్! పరమేశ్వరా! నీకు నేను శరణాగతుణ్ణి. నీవే నాకు శరణ్యం. నిన్ను పూజిస్తాను. స్తుతిస్తాను. ధ్యానిస్తాను. నమస్కరిస్తాను. శాస్త్రజ్ఞానం నాకు లేదు. కాని, శాస్త్రార్థం, శాస్త్రతాత్పర్యం నీవే నని నాకు తెలుసు.

నీవు నా దగ్గర ఉన్నావో లేదో నాకు తెలియదు. కాని, నీ పవిత్రమైన నామం మాత్రం నా దగ్గరే ఉంది". ఇలా హృదయాన్ని భగవంతునికి భక్తుడు నివేదించు కోవాలి.

మన పాపాలను ప్రార్థనలు కడిగేస్తాయి. స్తుతులు పాప ఫలితాలను తుడిపేస్తాయి. అందుకని, అలౌకిక కర్మలైన స్తుతి నమస్కారాలకు అదృష్టఫలంగా దయను వర్షించే మహాదేవుని సదా సేవిస్తూ ఉండాలి. ఈశ్వరభక్తి నిరంతరం సాగినపుడే ఈశ్వరకృప మనకు కలుగుతుంది.

పల్లవి : శివశివ యనరాదా శివనామము వినలేదా!
హరహర హరహర అనలేవా హర భక్తుడవు కాలేవా?

చరణము : ఏ క్షణమో ఏదో తుదిక్షణము
శివుని స్మరణమే అనుక్షణము
శంకరదేవుని మదిలో కొలిచిన
పాపము క్షయము ప్రాప్తించును మోక్షము ॥ శివశివ ॥

పరమేశ్వరుణ్ణి స్తుతించడం, లేదా ప్రార్థించడ మనేది భక్తిమార్గంలో శ్రేష్ఠమైన సాధన. పవిత్రమైన సాధన.

ఎందుకని?

ఈశ్వరుణ్ణి మరొక దానికొరకు మనము ప్రార్థించడం లేదు. ఈశ్వరుణ్ణి ఈశ్వరుని కొరకే ప్రార్థిస్తున్నాం. ఈశ్వరుని పొందాలనే ప్రయత్నంలో ఈశ్వరకృపను సాధిస్తున్నాం. అందుకే అది గొప్ప ఉపాసన అయింది.

ఉపాసన అంటే ఏమిటి?

'ఉప' అంటే దగ్గరగా అని అర్థము. 'ఆసన' మంటే కూర్చోవడం అని భావము. 'ఉపాసన' అంటే దగ్గరగా కూర్చోవడం అని అర్థం.

దగ్గరగా కూర్చొనే దెవరు? దేనికి దగ్గరగా కూర్చోవాలి? దగ్గరగా కూర్చోవలసింది మనస్సు. పరమేశ్వరునికి దగ్గరగా మనస్సు కూర్చోవాలి.

మనస్సు అలా నిశ్చలంగా కూర్చుంటుందా?


తప్పక కూర్చుంటుంది. భగవంతుడు మనకు ఏకైక అవసరమని తేలినపుడు మన ప్రేమ మరొకదాని మీదికి పోలేదు.

భగవంతుణ్ణి అర్థం చేసుకొనే శక్తి మనకు లేదు. కాని, మన దుఃఖాన్ని, దుఃఖ నివారణకు మనం చేసే ప్రార్థనను భగవంతుడు అర్థం చేసుకో గలడు. భక్తుడైన వాడికి ఇదే శ్రీరామరక్ష.

శివా! సర్వాంతర్యామి యైన నిన్ను అమాంతం నా మనస్సులో నింపుకో లేను. అందుకే నీ నామాన్ని నా మనస్సు నుండి దూరం కాకుండా చూసుకుంటాను. వెతికితే మాలో ఉన్నవన్నీ తప్పులే. కరుణించే వాడివి నీవు ఉన్నావు అనేదే మాకు ఓదార్పు. అదే మా గుండె మంటలను ఆర్పు.

తెలిసి తెలియక చేసిన పాపమెంతో!
తెలివి రాక నే చేసిన దోషమెంతో!
మోయలే నిక పాపాల భారమంతా
నీ అడుగుల కడ పడి ఉందు నీలకంఠా!

నమో, డైనమో!



శ్రీ వాకాటి పాండురంగా రావు,
మాజీ డిప్యూటీ ఎడిటర్
"ఆంధ్రప్రభ" సచిత్ర వారపత్రిక

కొన్నేళ్ళ క్రింద, ఒక ఆదివారం సాయంకాలం. మామూలుగా ఆదివారం అయితే ఇల్లు కదలని నేను, సికింద్రాబాద్ నుండి బస్సెక్కి టాంక్‌బండ్ దగ్గర దిగాను. దారి పొడుగునా అక్కడక్కడ "స్వామి సుందర చైతన్యానంద ప్రసంగం" అన్న పోస్టర్లు చూశాను.

బస్సు దిగాక ఒక గోడ మీద పోస్టర్‌ని దగ్గరగా చూశాను. ఎ.వి.కాలేజి అని ఉంది. దగ్గరే ఉండాలి అని కనుక్కుని వెళ్ళాను.

ఆ కాలేజి మైదానం తోరణాలతో కళకళ లాడుతోంది. లౌడ్ స్పీకర్‌లలో నుంచి "మన్దమ్ మన్దమ్ మధుర నినదై ర్వేణు మాపూరయన్తమ్" అన్నట్లుగా భక్తిగీతాలు గాలిలో తేలుతూ చెవులను తాకాయి. కుడి వైపు పుస్తకాల కౌంటరు. దాని నిండా రకరకాల ఆధ్యాత్మిక విషయాల మీద స్వామి వారి పుస్తకాలను వాలంటీర్లు అమ్ముతున్నారు.

"ఇదేదో పెద్ద వ్యవహారమే", అన్పించింది. కొన్ని పుస్తకాలు కొన్నాను. వెళ్ళి జంపకానా మీద ఒక ప్రక్కగా కూర్చున్నాను. అరగంటలో మైదానం నిండిపోయింది. వేదిక మీద ఆర్భాటమైన అలంకరణ. పుస్తకం తిరుగ వేస్తున్నాను.

వేళయింది. వేదిక ప్రక్కగా కారాగింది. చకచక నడచుకుంటూ వేదిక నెక్కాడా స్వామి.

చూశాను.

బలమైన పొడవాటి ముఖం. మెరిసే కళ్ళు. తలకో కాషాయాంబరం. నడవడంలో, కూర్చోవడంలో, శ్రోతలను అవలోకించడంలో ఒక రాజసం. ఒక విలక్షణత.

'ఓం' అన్నది వెయ్యివీణలు మంద్రస్థాయిలో మీటి నట్లున్న ఆయన గొంతు.

ప్రార్థన, భజన, ప్రసంగం. కాలం తెలియలేదు. మాటలు - హిమవత్ పర్వత సానువుల నుండి ఉరకలు వేస్తూ వచ్చే అలకానంద గలగలలు!

మందలింపులు - హెచ్చరికలు - దారి తప్పుతున్న బిడ్డలను దారికి మళ్ళిస్తున్నంత కాఠిన్యరేఖలు!

విమర్శలు - గురి తప్పని బాణాలు! గీతాలు, మాధుర్య లాలిత్యాపాతాలు - హఠాత్తుగా ముగిసింది. అదే వేగంతో నిష్క్రమణ. ఈయనను మళ్ళీ వినాలి - అంది మనస్సు. మరుసటి రోజు అదే అనుభవం.

ప్రవచనం అయ్యాక ఆయన కారెక్కారు. దాని చుట్టూరా భక్తులు. నేను నా చేతిలో వున్న "దిక్సూచి" పుస్తకం ఎలాగో ఓలాగు కారు కిటికీ లోకి జార విడిచాను. ఆపాటికే కారు వేగం పుంజుకుంది.

సికింద్రాబాదు పి.జి. కాలేజీ గ్రౌండ్స్‌లో భాగవత ప్రవచనం.

అసలే అది భాగవతం. రాసినవాడు మాటల కలకండల పోతన. ఆర్ద్రతతో, ఆవేశంతో, అర్థగాంభీర్యంతో, అనిమిషులు తలలూపే మార్దవమైన గానంతో ఆ భాగవతాన్ని స్వామి సుందర చైతన్యానంద చెబుతుంటే వినడం చెవులకు, మనసుకు పెద్ద పండగే.

కృష్ణుడు నుండి కబీరు దాకా, స్తోత్ర రత్నావళి నుండి నిర్గుణ మానసపూజ దాకా శ్రీ సుందర చైతన్యులు వ్యాఖ్యానించని సనాతన సాహిత్యాంశం లేదేమో? అనిపించింది.

ఒక వైపు ప్రసంగాలు, ఇంకో వైపు పర్యటనలూ, మరొక వైపు రికార్డింగులు, హైదరాబాదులో టి.వి. ద్వారా తరగతులు, గీత పుస్తకాలు - ఈయన కాలెండరు లోనూ సంవత్సరానికి మూడువందల అరవై రోజులే కదా? రోజుకు 24 గంటలే కదా?

"భక్షిస్తూ కూర్చుంటే
భక్షింపబడుట తప్పదు.
కుక్షిని చల్లగా వుంచు.
అక్షిని మెల్లగా కదిలించు.
అడుగులు ముందుకు వేయి.
పిడుగులు పడినా వెనుకాడకు" అంటారాయన.

ఆ బాటలలో తాను జీవిస్తూ అది గమనించలేని మనకు మళ్ళీ వివరించి చెబుతూ, చెప్పింది మరిచి పోతారేమో నని అచ్చు పోసిన అక్షరాలు మన ఎదుట వుంచుతున్నారు.

ఇది పుణ్యభూమి.

మనది సనాతన ధర్మం.

భూగోళం యింకా గోచీ కట్టడం నేర్వక ముందే దైవం మనుషుడై సంచరించిన అపురూపమైన మట్టి ఇది.

ఆరని జ్ఞానదీపం ఇది.

అయితే నేమి! దీపం క్రిందనే చీకటి వున్నట్లు మనం గ్రుడ్డివార మయ్యాం. పొరపాట్లు చేస్తున్నాం. కరుణ, త్యాగం, సేవ, జ్ఞానం లాంటి వాటిని చిలకల్లా పలుకుతుంటాం తప్ప ఆచరించము. స్వామికి దండం పెడితే చాలు; ఆయన మాటలు వింటే చాలు; ఆచరించక పోయినా ఫర్వాలేదు అనుకునే అజ్ఞానం మనది!

అందుకనే ప్రతి శతాబ్దం లోనూ బధిరాంధక శవాలైన మనకు ప్రాణం పోయటానికి ఎందరో మహానుభావులు పుట్టారు. మన చెవి నిల్లు కట్టుకుని పోరారు. ఆ పుణ్యగంగా తరంగాలలో ఒక్కటి ఈ చైతన్య వాణి.

"నడిచే దారి
కదిలే కాలు
పారే నీరు" అంటాను సుందర చైతన్యానంద స్వామి.

ఆ క్రియా శబ్దాలు గమనించండి.

అన్నీ చైతన్యం నిండినవే. మన వెంటపడి, పాటల బెత్తం పుచ్చుకుని తరుముతున్న ఆధ్యాత్మిక డైనమో ఈయన! **నమోన్నమః**

వెలుగు నీడలు

స్వామి సుందర చైతన్యానంద

ఏది ఉన్నా, అది అర్థమైనపుడే ఉన్నట్లు తెలుస్తుంది. అర్థం కాకపోతే, ఉండినా లేనట్లే ఉంటుంది.

వస్తువు కళ్ళ ముందే దోబూచు లాడుతున్నా చీకటిలో కనిపించదు. చీకటిలో ఉన్న వస్తువు లేనిది కాదు. ఉన్నట్లు తెలియనిది. వెలుగు వస్తే చాలు. ఉన్నది ఉన్నట్లు తెలుస్తుంది. మన మెవరో మనకు తెలిస్తే, మనకు ఉన్న వేమిటో, లేనివి ఏమిటో తరువాత తెలుస్తాయి. మనమే మనకు తెలియ నపుడు మనకు ఏవి ఉన్నాయని సంతోష పడాలి? ఏవి లేవని దుఃఖించాలి?

ఆలోచనలు మనస్సులో కదులు తున్నాయి. కాని, ఏ ఆలోచన కూడా చైతన్యానికి దూరంగా లేదు. ఏ అల కూడా సముద్రానికి దూరంగా లేదు.

అల లేస్తుంది. లేచిన అల పడిపోతుంది. ఆలోచన వస్తుంది. వచ్చిన ఆలోచన వచ్చినట్లే పోతుంది.

అల వల్ల అబ్ధికి అవరోధం లేదు. వృత్తి వల్ల చైతన్యానికి నష్టం వాటిల్లదు. అల సాగరాన్ని పరిమితం చెయ్యగలదా? ఆలోచన చైతన్యాన్ని ఎలా పరిమితం చేస్తుంది?
సముద్రము అల అవుతుందా? అని ప్రశ్నిస్తే,
సమాధానము ఔను అనే కాకుండా కాదు అని కూడా వస్తుంది.
సముద్రము అలకు దూరంగా లేదు.
కనుక ఔను అని చెప్పుకోవచ్చు.

కాని, అల పోయినా సముద్రం పోవడం లేదు.
అలా చూచినపుడు కాదు అనే చెప్పాలి.




సముద్రం లేకపోతే అల లేదు.
అల లేకపోయినా సముద్రం ఉంటుంది.
చైతన్యం లేకపోతే వృత్తి లేదు.
వృత్తి లేకపోయినా చైతన్యం ఉంటుంది.

నేను చైతన్యమే.
నీవూ చైతన్యమే.

సాగరానికి సంగత్వం లేదు.
నాకు కూడా సంగత్వం లేదు.
ఇదే అసంగత్వం.

సంగత్వం బంధం
అసంగత్వం మోక్షం.
ఆలోచనల నుండి విడిపడటం అసంగత్వం కాదు. అది యోగం. ధ్యానయోగం.
ఆలోచనలు ఉన్నా సంగత్వం లేదని తెలియడమే అసంగత్వం. ఇది జ్ఞానం. ఆత్మజ్ఞానం.



ఆలోచన లేకుంటే నీవు నీవుగా ఉంటావు.
ఆలోచన వస్తే ఆందోళన లేకుండా ఉంటావు.

నిశ్శబ్దాన్ని పాటించడం కర్మ.
నిశ్శబ్దమై ఉండటం జ్ఞానం.

నేను ఉన్నాను. నాకు దేహము ఉంది.
దేహం ఉంటే నష్టం లేదు.
దేహమే నేనని భావిస్తే లాభం లేదు.

దేహమే నేనైతే,
దేహావసరాలు తీరితే నేను ఆనందంగా ఉండాలి. అనుభవం అలా లేదు. దేహావసరాలు తీరినంత మాత్రాన మన అవసరాలు తీరినట్లు కాదని మన అనుభవమే ఋజువు చేస్తోంది.

జాగ్రదవస్థలో దేహం ఉంది.
ఈ దేహం స్వప్నావస్థలో లేదు.

దేహం లేనంత మాత్రాన మనం లేకుండా పోలేదు. జాగ్రదవస్థలో కళ్ళారా చూచి, ఆశించి, ఆరగించలేని రసగుల్లాను స్వప్నంలో తింటూ ఉన్నాం. జాగ్రదవస్థ లోని విషయాలను జాగ్రదవస్థ లోని దేహం లేకపోయినా స్వప్నంలో అనుభవిస్తున్నాము.

ఇంతకీ నే నెవరు?
దేహం మాత్రం కానే కాను (దేహం నాహం). దేహం లేకపోయినా నేను ఉండేటప్పుడు నేను దేహం ఎలా అవుతాను?

నా నీడ నాది కాదు. దేహానిది. ఇది అర్థమైతే, దేహం కూడా నేను కానని అర్థ మవుతుంది.

దేహం నేను కాకపోవచ్చు. దేహానికి యజమానిని అని చెప్పుకోవచ్చా? ఏమో? విచారించి చూడాలి. దేహానికి నేను యజమానిని అయితే నేను చెప్పినట్లు దేహం వినాలి. వింటుందా? వింటూ ఉన్నదా?

ముసలి దానివి కావద్దు అంటాము.
వింటుందా? అలా కాకుండా ఉంటుందా?

మృత్యువాత పడకు అని చెబుతాము.
అలా ఉంటుందా? చావకుండా ఊరేగుతుందా?

అలాంటప్పుడు నేను యజమానిని ఎలా అవుతాను?
దురదృష్ట వశాత్తు అభిమానిని అవుతాను.
దేహాభిమానిని అవుతాను.



దేహం నేను కాను.
దేహిని నేను.
ఇది అర్థం కాకపోతే దేహ బాధలన్నీ నావే.
దేహావసరా లన్నీ నావే.
దేహ సంబంధాలన్నీ నావే.
దేహం శిథిలం కాగానే
సంబంధాలన్నీ సంతాపాల్ని కలిగిస్తాయి.
చెట్టుకు నీరు పోయాలి.
చెట్టుకు నీరు పోస్తే మన దాహం తీరుతుందా?
ఆవుకు మేత వేయాలి.
ఆవుకు మేత వేస్తే మన ఆకలి తీరుతుందా?

దేహం ఉంది. ఆలోచన ఉంది.
ఆలోచన ఉంది. అహం వృత్తి ఉంది.
అహం వృత్తి ఉంది. అహం స్వరూపంగా ఉంది.
అహం వృత్తికి సాక్షిగా, సాక్షీ చైతన్యంగా ఉంది.
అదే నేనుగా ఉంది. కాదు; ఉన్నాను (అహమస్మి).

విషం దృష్ట్వా అమృతం దృష్ట్వా
విషం త్యజతి బుద్ధిమాన్
ఆత్మాన మపి దృష్ట్వాఽహం
అనాత్మానం త్యజామ్యహం ॥

విషాన్ని చూచి, అమృతాన్ని చూచి బుద్ధిమంతుడు విషాన్ని విడిచి పెడుతున్నాడు. అలాగే, నేను కూడా ఆత్మను దర్శించి అనాత్మను త్యజిస్తున్నాను అని ఉపనిషత్తులో మహర్షి ఉద్బోధించాడు.

ఆ బోధ మనకే
ఆ బాట మనదే. ధన్యోఽస్మి

భక్త్యాంజలి



శ్రీశ్రీశ్రీ స్వామి సుందర చైతన్యానందుల విశాఖ జ్ఞానయజ్ఞ శుభ సందర్భమున భక్తితో ప్రశ్రయముగా సమర్పించిన భక్త్యంజలి.

డా॥ శ్రీ దోర్భల ప్రభాకర శర్మ
ప్రిన్సిపాల్ (రిటైర్డ్),
ప్రభుత్వ సంస్కృత కళాశాల, **కొవ్వూరు**

నిత్యం నిర్మల మద్వితీయం మనఘం సత్యస్వరూపం శివం
శాన్తం నిశ్చల మిన్ద్రియాతిగ ముపా స్యారాధ్య తత్త్వాత్మకమ్ ।
శబ్దాతీత మనన్త సున్దర సుచైతన్యం మహానన్దచిద్
జ్ఞానబ్రహ్మ సమాశ్రయామ నితరా మద్వైత సార్వంసహమ్ ॥ 1

స్వామీ! మీరు ఈ ఉపన్యాసముల కార్యక్రమంలో నిత్యము, నిర్మలము, అద్వితీయము, నిర్దోషము, సత్యస్వరూపము, మంగళము, శాంతము, నిశ్చలము, ఇంద్రియాతీతము, ఉపాస్యము, ఆరాధ్యము అగు ఆత్మతత్త్వముగను, శబ్దాతీతము, అనంతము, సుందరము, చైతన్యపూర్ణము, మహానందము, చిన్మయము అగు జ్ఞానరూపమగు బ్రహ్మముగా భాసించినారు. అట్టి అద్వైత సార్వభౌములైన తమను తద్రూపముగా ఆశ్రయించుదుము.

య ద్వాగౌషధ సేవనం శ్రుతిముఖం సంసార తాపాపహం
నిత్యాభీతికరం మహాభయమయ ప్రాగ్రోగ నిర్మూలనమ్ ।
జాడ్యాజ్ఞాన నివారి సున్దర సుచైతన్యం మహానన్దచిద్
జ్ఞానబ్రహ్మ సమాశ్రయామ నితరామ్ అద్వైత సార్వంసహమ్ ॥ 2


శ్రుతి ముఖమగు ఎవరి వాగ్రూపమైన ఔషధ సేవనము సంసార తాపములను పోగొట్టునో, సదా అభయమును కలిగించునో, భయ మనెడు అతి పురాతన రోగమును నిర్మూలించునో, జాడ్యాన్ని, అజ్ఞానాన్ని నివారించునో, అట్టి సుందరము, చైతన్యపూర్ణము, మహానందము, చిత్స్వరూపము అగు జ్ఞానబ్రహ్మ స్వరూపమైన తమ అద్వైత సార్వభౌమ తత్త్వము నాశ్రయించుదుము.

వ్యామోహ ప్రశమాయ దుర్భర భవాశ్రీభార నిర్హానయే సంనుత్తయే
విశ్వప్రేమ వివర్ధనాయ వివిధ ద్వైతాత్యయాయ శ్రియే ।
హేతుర్యస్య దృశాఉద్య సున్దర సుచైతన్యం మహానన్దచిద్
జ్ఞానబ్రహ్మ సమాశ్రయామ నితరామ్ అద్వైత సార్వంసహమ్ ॥ 3

వ్యామోహము తొలగుటకు, దుర్భరమైన సాంసారికమైన అమంగళపు భారమును తొలగించుటకు, సర్వత్ర ప్రేమను వృద్ధి చేయుటకు వివిధ భేదములను, ద్వైతములను తొలగించుటకు, సర్వ సంపదలకు ఎవరి చూపు కారణమో, అట్టి స్వామి సుందర చైతన్యానందుల జ్ఞానబ్రహ్మ మయమైన అద్వైత సార్వభౌమ తత్త్వమును ఆశ్రయించుదుము.

SERMONS IN STONES

Swami Sundara Chaitanyananda



(It was when the first temple, 'my dream temple' was built in Dowlaiswaram Ashram. I had been to Jaipur myself along with few other devotees to bring the idol of Murali Krishna Bhagawan; and the natural love and empathy that I experienced there between the idol and me, I narrated on my return in this essay. I felt that who so ever entered the temple thereafter would learn the truth like Satyakeerti, through the eyes of the idol that spoke and I, as the person who consecrated the idol, would remain silent........ Swamiji)

When we look into the causes of disquietude and restlessness around us, we understand that the root of it is the sense of ego within ourselves. It is this sense of ego or the identification of the self with the body which creates all the misfortunes that we suffer today. Egoism pollutes the mind. It fills the mind with false notions and foul motives which result in thoughtless misdeeds and wrong actions. It makes us so partial, prejudiced, blind and irrational that we can neither look at the world as it is nor view life in its right perspective. The faulty conclusions, wrong inferences and erroneous judgements that result from it make our minds uneasy and restless. A restless man makes the world restless too.

He who does not create agitation in the world and who is himself not disturbed by it, is a true devotee who can have the vision of the truth.

Therefore, a person who has detached himself from the body, emptied himself of all notions and risen above all passions is said to

have renounced his ego. Such a man ceases to see duality and discordance in the world and thus ends all his sorrow. Having sublimated the mind he rests in a state of perfect calmness and tranquility.

Perfection is attained not in a wink but by slow degrees. Affliction comes to us not to make us sad and sorry, but to make us wiser. God tries our virtue by affliction and in dealing hard with us, He has no purpose in view but to perfect His people. As in nature, so in art, it is rough treatment that gives souls as well as stones their lustre. The more the diamond is cut the brighter it sparkles.

It was dawn. The rising Sun spread out his golden rays brightening the world with his brilliance. Satyakeerti felt endowed with life. Dressed in silk and radiant with youthful looks, he walked towards the temple in thoughtful silence. In the warm glow of the morning Sun, nature displayed a dazzling order of beauty that roused and stimulated his thoughts, and as he walked, his mind was awakened to the great truths that nature revealed through her silent beauty and splendour. As the sky grew brighter, he discovered that ignorance would melt before wisdom as darkness before Sun. A flight of birds high in the sky strikingly suggested that man could soar to great heights in the wake of wisdom. As he crossed the stream he contemplated on its serenity, generosity and the spontaneity of its flow. He thought that its clear blue water reflected the purity and tranquility of a saint's life.

Satyakeerti entered the temple and viewed the idol with veneration. He placed a lotus at the adorable feet of the deity and joined his hands in salutation. He felt happy and blessed, and as he gazed steadily at the idol he lost himself in a reverie of admiration. "What a magnificent idol! How sacred and divine. Scores of people come here everyday. They worship the idol with flowers, perfumes and incense, adorn it with gorgeous clothes and valuable ornaments. What makes it so

(see page . . . 25)









210 వ జ్ఞాన యజ్ఞము - కర్నూలు సమాపనోత్సవము

రాజపోషకులు
రూ.5,000/-



శ్రీమతి పి.పద్మావతి
శ్రీ పి.హనుమంత రావు
వరంగల్

శ్రీమతి ఎ.అనసూయ
శ్రీ ఎ.రాజమౌళి
వరంగల్

శ్రీమతి జి.రమాదేవి
శ్రీ జి.సత్యనారాయణ
వరంగల్

శ్రీమతి ఎమ్.వెంకటలక్ష్మి
శ్రీ ఎమ్.మల్లయ్య
హనుమకొండ



శ్రీమతి కె.రాములమ్మ
హైదరాబాద్

శ్రీ ఎస్.ధనశేఖర్
విశాఖపట్టణం

చి॥ ఎమ్.కావ్య
నెల్లూరు

శ్రీమతి వేదవతి
చెన్నై

శ్రీ కె.సుబ్బరత్నమయ్య
నంద్యాల



శ్రీమతి ఆర్.అనసూయ
శ్రీ ఆర్.తిరుపతి రావు
హనుమకొండ

శ్రీమతి సి.అనిత
శ్రీ సి.సురేందర్ రెడ్డి
వాఘాపూర్

శ్రీమతి డి.రాధ
శ్రీ డి.రామకిషన్
కోరుట్ల

శ్రీమతి బి.విజయలక్ష్మి
శ్రీ బి.మధుసూదన్
మెహబూబ్‌నగర్



శ్రీ వై.లక్ష్మీనరసయ్య
సిరిసిల్ల

శ్రీ జి.శ్రీధర్ బాబు
హైదరాబాద్

శ్రీ డా॥ ఎమ్.బాబూరావు
హైదరాబాద్

శ్రీ డి.ఆనందరావు
హైదరాబాద్

శ్రీమతి కె.రాజ్యలక్ష్మి
శ్రీ కె.సుధాకర్
గుంటూరు



శ్రీమతి ఎమ్.శేషమ్మ
హైదరాబాద్

శ్రీ పి.కిషన్
నిర్మల్

చి॥ ఎమ్.శ్రీనాథరాజు
ఆదోని

శ్రీమతి కాటమరాజు
మంగమ్మ
గుంటూరు

శ్రీమతి ఎమ్.జమున
శ్రీ ఎమ్.రమేశ్
తొర్రూరు

(continued from page . . . 20)




adorable in the eyes of the multitude?" He stood wondering. Suddenly he heard someone speak. Yes, it was the idol. "Shall I narrate my story?" The idol was asking him. Satyakeerti was struck dumb with strange surprise. A tale of an idol indeed! It was unbelievable. He nodded his consent.

The idol was silent for a while. It wore a pensive look as if recollecting the past. Slowly it began to speak. "Originally I was only a piece of stone encrusted with soil, rugged and unshapely, lying burried in the ground. Of course, it was a privilege bestowed on me by nature. For several years, I slept there peacefully until one day someone began to dig me out. I experienced a thrill of fear and begged him to stop, but in vain. He beat and battered me mercilessly till I could bear no more. I shrieked, screamed and wailed with pain, but he did not stop. How broken and miserable I felt. Atlast I was dug up and thrown on the ground. I was there unsheltered, despised by pedestrains and trampled upon by children. But inspite of all this my joy knew no bounds. Everywhere there was life, beauty and vivacity. I feasted my eyes on the beauty of natural surroundings. 'After all, my suffering was not without a purpose; it was a blessing in disguise', I thought looking back with contentment at the pain and torture I had suffered. But alas, it was a short lived happiness. Soon I was put into a cart and carried away, I knew not where. At the end of our journey, I realized that it was a workshop. Many more blocks of stone like me lay scattered all over the place. Shortly after, another man came to me with a chisel in his hand and ripped open my heart. It was his turn now

perhaps to torture me. He began to strike cruel blows with his hammer all over my body to scrape off my deformed and disproportionate limbs and also my accretion. He cut and wounded every inch of me with his chisel. The diverse sides of my body got chopped and began to drop off. O my Lord! I suffered excruciating pain then. This went on for a few months which seemed to me an eternity. At last the hammer blows stopped. I was now transformed into a beautiful statue; a mass of splendour. Then I looked much brighter than before. I was absolutely in good shape and form. Oh! I was very pretty then. The silent suffering added to the joy of being led immediately into the sanctum sanctorum. I was inspired and elated by my good fortune. Troubles enrich us, I thought, as the plough enriches the field.

My master put me up for sale. I was on display and many people came to see me. They scrutinized me from top to toe. It was all very embarrassing for me. Some struck my delicate body with their fingers to see if I could produce musical sounds. Some thought I was not very beautiful while others thought I was. Some said I was good but not worth my price. Those who wished to buy me bargained with my master. I felt sad and humiliated. "Why wasn't I not left to myself? Why was I dislodged from my place? Is there no end to my suffering?" I lamented.

At last a gentleman came forward to buy me. He seemed to have liked me but he too bargained for a while. I was deeply hurt. Finally, he bought me at the fixed price. When left alone with my new master I asked him, "Why did you bargain? Am I not worth my price?" He answered gently, "O beautiful one! It was not to estimate your value but only to show you my humble status." I was greatly impressed by his modesty. He paid some money in advance and ordered them to give my body a smooth finish. The workmen got busy once again. They laid me



on the ground and drenched me with water. They rubbed my body with stones. The torture again was beyond my endurance. It seemed as if my body was on fire. Lastly, they painted my body with beautiful colours.

My master was immensely pleased with me. He ordered them to pack me up for the journey. I was placed in a wooden box and covered with hay. One of the men stamped my face with his foot while others tied me up with strong ropes. I could not stir an inch. The gentleman who had invariably been providing me with light and life, was distressed to see me in such a sad plight. He was deeply moved with sympathy. Tears rolled down his cheeks. He wept silently for me.

We took up journey the next day. My master put me in a carriage. He boarded the carriage and sat beside me. He was a good singer and an orator. He sang melodiously and conversed sweetly. Our journey was a pleasant one. On reaching home, he rested me in a dark room. One fine morning he brought me out and at an auspicious moment consecrated me here in this temple. Now, I am no more a piece of stone or a mere statue but an idol. I have been transfigured into a deity. Thousands throng my temple to worship me and be blessed. He worships and adores me in all those multitudinous forms." Satyakeerti was listening with rapt attention.

"Did you listen to my tale of woe? Do you realize how many hardships I had to face and what sacrifices I had to make to reach this glorious and exalted state?" The idol asked and fell silent. Satyakeerti started thinking. His eyes filled with tears of joy and his heart overflowed with admiration and humble gratitude.

హృదయవీణ

స్వామి సుందర చైతన్యానంద

మనిషికి ప్రేముంది. అలాగే పలుకూ ఉంది. కాని, ప్రేమను పలుకుల్లో మడత పెట్టడం మనిషికి సాధ్యం కాదు. అందుచేతనే, ప్రేమకు అర్థమున్నా, అది శబ్దంలో ఇమడటం లేదు. మాటకు చిక్కని ప్రేమ, మనస్సుకు దక్కని ప్రేమ - హృదయానికి లభ్య మవుతుంది. భావానికి గమ్య మవుతుంది.

మనిషిని గాడిద అని పిలవటం తిట్టు. అదే సన్నిహితులు ప్రేమతో గాడిద అని పిలిస్తే అదొక గౌరవం. తండ్రి, గురువు, మిత్రుడు అలా పిలిస్తే, మనసుకు హాయిగా ఉంటుంది. బుద్ధిని బుజ్జగించిన ట్లుంటుంది.

జుట్టు పట్టి లాగటం, గిల్లటం, గిచ్చటం - ఇవన్నీ బాధించటమే అవుతుంది. కాని, పిల్లల విషయంలో మనం ఇవన్నీ చేస్తాం. పిల్లల్ని బాధించాలని ఎవ్వరూ అనుకోరు. ఈ క్రియలన్నీ పైకి బాధాకరంగా కనిపించినా, వ్యాకరణానికి అందక పోయినా, వ్యవహారంలో ఇవన్నీ ప్రేమకార్యాలు. భావపూర్ణాలు.

చిన్నవాళ్ళని 'నీవు' అని పిలుస్తాం. 'తమరు' అని కనుక సంబోధించా మంటే, వారేదో తప్పు చేసినట్లు అదోలా అయిపోతారు. ప్రేమలేని గౌరవాలు ఎవరికి రుచిస్తాయి? కళ్ళు తెరిపించటం పుణ్యం. కళ్ళు మూయటం నేరం. పాపం. కాని, స్నేహితులు మన వెనుక నిలిచి మన కళ్ళు మూస్తే, ఆ స్పర్శలో అనిర్వచనీయమైన సుఖాన్ని పొందుతాము.

తెల్లని వస్త్రాలు ధరించి వస్తున్న వ్యక్తిపై రెండు సిరాబొట్లు చిలికిస్తే, ఆ తరువాత రోదన అలా ఉంచినా, రాద్ధాంతం పెద్ద దవుతుంది. అదే వసంత నవరాత్రుల్లో రంగు నీళ్ళను ఎవరిపై క్రుమ్మరించినా, అంతటా నవ్వులే నాట్య మాడుతుంటాయి. ప్రేమ విషయంలో అదీ ఒక సిద్ధాంతంగా మారుతుంది.

ఇలా ఎంతైనా చెప్పుకొంటూ పోవచ్చు. అసలు ఉద్దేశ్య మేమిటంటే, ప్రేమున్నచోట, జ్ఞాన మున్నచోట స్థూలదృష్టి పనికి రాదు. శబ్దపుష్టి సరిపోదు. ప్రేమ అనేది మాటలో ఉండదు. వాక్కులో ఇమడదు. మనస్సులో నిలవదు. పనులకు పరిమితం కాదు. ప్రేమ హృదయానికి సంబంధించింది. జ్ఞానానికి సంబంధించింది. ప్రేమకు వెలుగులే కాని వెతలు తెలియవు. పూర్ణమే గాని శూన్యం అర్థం కాదు. ప్రేమకార్యాల్లో మాట, చేష్ట, మనుగడ అన్నీ ప్రేమే. అంతా ప్రేమకార్యమే.

మచ్చిత్తః సతతం భవ!

స్వామి సుందర చైతన్యానంద

ఎంత కాలంగా ఈ ప్రపంచం ఉందో, ఇక ఎంత కాలం ఉండబోతుందో ఎవ్వరూ చెప్పలేరు. కాని, ఈ ప్రపంచంలో మనం ఉండేది మాత్రం కొంత కాలమే నని ఎవ్వరైనా చెప్పగలరు. ఈ ప్రపంచంలో మనం ఎంత కాలం ఉంటామో తెలియదు. ఎంత కాలం ఉన్నా, ఏదో ఒకనాడు ఈ జగత్తును విడిచిపెట్టి పోవాలి అనేది మనందరికీ తెలుసు. అలా విడిచి పెట్టిన రోజు మనం ఏమీ లేని వాళ్ళంగా మిగుల్తూ ఉన్నాము.

ఏమీ లేనివాడు బిచ్చగాడు. కాని, అలా బిచ్చగాడి లాగా కూడా మిగలలేక పోతున్నాము. ఎందుకో తెలుసా!

బిచ్చగాడికి ఏమీ లేకపోవచ్చు. ఏదీ లేకపోవచ్చు. ఎవరూ లేకపోవచ్చు. కాని వాడైనా మిగిలి ఉన్నాడు. నాకు ఏమీ లేదు అని చెప్పేందుకు బిచ్చగాడు ఉన్నాడు.

కాని, పోయేనాడు మన పరిస్థితి వేరే. అన్నీ పోవడము అటు ఉంచి మనం కూడా మిగలకుండా పోతున్నాము.

మన దేహం పంచభూతాలతో తయారైంది. కనుక పాంచభౌతిక మైన ఈ స్థూల ప్రపంచమే మన శరీరానికి అధిపతి. పంచభూతాల నుండి ఉత్పన్నమైంది కనుక ఈ శరీరం తిరిగి పంచభూతాలలో కలసి పోతుంది.

మట్టి మట్టిలో, జలం జలంలో, అగ్ని అగ్నిలో, గాలి గాలిలో కలసి పోతున్నాయి. ఆ తరువాత మిగిలింది ఆకాశమే. ఆకాశం అంతా ఉంది.

ఇక మనకు ఏముంది? ఏమి మిగిలింది? అన్నీ పోయాయి. ఉండిన వన్నీ పోయాయి. ఇలా నేడు పోయినవే ఒకనాడు మనకు ఉండినవి. ఉన్నప్పుడు, అవన్నీ శాశ్వత మని భావించాము. కాదు, భ్రమించాము. మన కెన్నో ఉన్నాయని ఊగిపోతాము. మనకంటూ ఏవీ లేవని, మన కున్న వన్నీ ఇతరులవి అని ఒకే క్షణాన తేలిపోతుంది. ఆ క్షణమే జీవికి అంతిమ క్షణం.

వచ్చిన దెపుడో తెలియదు ఎవరికి
పోయే రోజుందని తెలియని దెవరికి?
దారాసుతులు ధన దాయాదులు
కలిసి రాలేని రోజు అది
మట్టిలో కాయము కలవాలి
తోడొచ్చే దేమిటో తెలియాలి
రామ రామ జయ రాజారామ్
రామ రామ జయ సీతారామ్

మనవి కాని వాటిని మనవి అనే తప్పుడు ఆలోచనలు అనేక జన్మలలో చేశాము. దాని

ఫలితంగా అనంత దుఃఖాన్ని అనుభవిస్తూ వచ్చాము.

ఇప్పుడు, ఇటీవల కొన్ని సంవత్సరాలుగా, కొన్ని మాసాలుగా, కొన్ని రోజులుగా సరి దిద్దుకొనే కార్యంలో ఉన్నాము. సరియైన ఆలోచనలు చేస్తూ ఉన్నాం. అదే విచారము. అదే ధ్యానము.

పవిత్రమైన ఈ ఆలోచనలు సాగకుండా, ధ్యానం కొనసాగకుండా ఎన్నో ప్రతిబంధకాలు, అవాంతరాలు అడ్డు తగులు తున్నాయి. అవి ఏవో కావు. (1) గతంలో చేసిన పాపాల జ్ఞాపకాలు (2) వర్తమానంలో ఎదురౌతున్న ప్రతికూల పరిస్థితులు (3) భవిష్యత్తుకు సంబంధించిన భయాలు.

ఇవన్నీ ఉన్నాయి. ఉన్నవాటిని ఉన్నట్లు అంగీకరించాలి. అప్పుడే బ్రతుకులో వెలుగును చూడగలం.

వికృతాలు ఎన్నున్నా, విడ్డూరాలు ఎన్ని ఎదురైనా, వివేకం ఉంటే అన్నిటిని అధిగమించ వచ్చు.

గుట్టలు దాటి గుంటలు నింపి
జలము నీరధిని చేరదా?
కర్మలు కరిగి మమతలు మరిగి
నా మది నీ దరి చేరదా?
ఎటులనో? ఏగుటేలనో?
ఆ పొరపాటు - ఈ గ్రహపాటు ॥ ఎటులనో ॥

గతాలు - జ్ఞాపకాలు

గతం ఎవరి దైనా బరువు గానే ఉంటుంది. బాధ గానే ఉంటుంది. గతంలో సుఖాలు లేవని కాదు. సుఖాలు ఉంటాయి. కాని, సుఖాల కన్నా దుఃఖాలే ఎక్కువగా ఉంటాయి.

చేయకూడని ఆలోచనలు గతంలో ఎన్నో చేశాం. చేయకూడని కర్మలను పని గట్టుకొని మరీ చేశాం. నిజమే. గతం అలాగే నడిచి ఉంటుంది. గతంలో నిర్దోషంగా జీవించి ఉంటే ఈ రోజు, ఈ జన్మలో ఇలా అలమటించే వాళ్ళం కాము కదా!

బుభుక్షితః కిమ్ న కరోతి పాపమ్?

ఆకలితో బాధపడే వాడు ఏ పాపం చేయడు? అనే అందమైన మాటను శాస్త్రం పలికింది. నిజమే. ఆకలి దుర్భర మైనపుడు మనిషి ఏ పాపమైనా చేస్తాడు. అదంతా ఆకలే చేయిస్తుంది. ఆకలితో ఉన్నవాడు పాపం చేసినట్లు, అజ్ఞానంలో అలమటించే వాడు దోషాలకు నిలయంగా మారుతాడు. అలాగే, అందరమూ గతంలో ఎన్నో తప్పులు చేసి ఉంటాము. చేశాము.

నిన్న తప్పు చేశాం. నేడు జ్ఞానం కలిగింది. జ్ఞానజలంతో పాప పంకిలాన్ని కడిగేసు కోవాలి. అంతేగాని, నిన్నటి పాపాన్ని చింతిస్తూ కూర్చుంటే, నేడు కూడా జారి పోతుంది.

ఒక్క మాట అడుగుతాను. ఇక్కడ ఉన్నవారు ఎవరు ఏ తప్పులు చేశారో, ఎన్ని తప్పులు

చేశారో అలా ప్రక్కన పెట్టండి. ఈ రోజు మనం ఉన్నాం. ఇలా ఉంటామని మనం ఊహించామా? మీరు ఊహించారా? నేను ఊహించానా? చెప్పండి.

మనం ఊహించక పోయినా జరిగింది. ఇందులో ఏదో ఉంది. మీకు తెలియనిది ఉంది. నాకు తెలియనిది ఉంది. ఏదో మనకు తెలియకుండా జరిగిపోతూ ఉంది. అదేదో జరగ నివ్వండి. కాస్త ప్రశాంతంగా ఉంది. దీనినే మనః ప్రసాద మన్నది భగవద్గీత. మానసిక తపస్సుగా అభివర్ణించింది.

మనః ప్రసాద స్సౌమ్యత్వం మౌన మాత్మ వినిగ్రహః
భావ సంశుద్ధి రిత్యేతత్ తపో మానస ముచ్యతే ॥ (17-16)

మనస్సును స్వచ్ఛంగా ఉంచుకోవడమే మనసు యొక్క ప్రసాదము లేదా ప్రసన్నత (**మనసః ప్రసాదః స్వచ్ఛ ప్రశాన్తిః, స్వచ్ఛతాపాదనం మనసః ప్రసాదః**).

గతాన్ని పూర్తిగా అంగీకరించాలి. జరిగింది జరిగి పోయింది. చేయ గలిగింది చేశాం. అలా చేయడం వెనుక కారణాలు ఉన్నాయి. అలాగే మనకు రాగలిగిందే వచ్చింది. అలా రావడం వెనుక కూడా ధర్మాలు ఉన్నాయి. ఇలా అర్థం చేసుకొంటూ జీవించాలి. ఇదే సరియైన జీవన మార్గము.

వర్తమానం - వరప్రదం

గతాన్ని ఎలా అంగీకరించామో వర్తమానాన్ని కూడా అలాగే అంగీకరించాలి. నేడు ఉండదగిన చోటే మనం ఉన్నాం. ఉండదగిన వ్యక్తులే మన చుట్టూ ఉన్నారు. మనం తయారు చేసుకున్న పరిస్థితులే మన చుట్టూ ఉన్నాయి. వీటన్నిటిని మనః ప్రసాదంతో ఒకేసారి అంగీకరించాలి.

ఇవి చూడటానికి చిన్న విషయలే కావచ్చు. వీటిని అర్థం చేసుకొని, తదనుగుణంగా జీవించ గలిగితే మనం పెద్దగా సుఖ పడతాము.

వర్తమానంలో నిరాశ లేకుండా జీవించడం అలవరచు కోవాలి. మనది ఒక్క రోజు జీవితం. ఈ సత్యాన్ని వివేకంతో అర్థం చేసుకోవాలి.

ఒక రోజు మనం ప్రపంచం లోకి వచ్చాం. ఒకనాడు ఈ ప్రపంచం నుండి నిష్క్రమిస్తాం. ఈ రోజు ఉన్నాం. అందుకే అంటున్నాను మనది ఒక్కరోజు జీవితం అని.

నేడు ఉన్నాం. రేపు ఉంటామో లేదో చెప్పలేము. ఉండక పోవచ్చు కూడా. అంత మాత్రాన చింత ఎందుకు? ఎలాగో ఒకనాడు పోయే వాళ్ళమే. నేడు ఉన్నందుకు సంతోష పడాలి. నేడు చేయ గలిగింది చేయాలి. నేటిని వినియోగించు కుంటే రేపు వస్తుంది.

నేడు ఎలాగైతే ఒక్క రోజో, రేపు అనేది ఒకవేళ వస్తే అది కూడా ఒక్క రోజే. ఇదొక అద్భుతమైన సత్యం. శ్రమించి బుద్ధికి పట్టించ వలసిన జీవన సత్యం.

అన్నం కావలసింది ఒక్క రోజుకే. బట్ట కట్టేది ఒక్క రోజుకే. అన్నం తినేది ఒక్క రోజుకే. నిజం చెప్పాలంటే ఒక్క పూటకే. ఒక్క రోజు హాయిగా, ఆనందంగా సాగిపోతే, బ్రతికి

నంత కాలం హాయిగా సాగిపోతుంది. మితిమీరిన భారాలు బ్రతుకును క్రుంగ దీస్తాయి.

గాలి పీలుస్తూ ఉంటేనే మనం బ్రతుకుతాం. మాసానికి, లేదా వారానికి, లేదా ఒక రోజుకి కావలసిన గాలి నంతా ఈ క్షణం లోనే పీల్చుకోవాలా? అది సాధ్యమేనా?

మనం గాలి పీల్చేది ఒక్క క్షణం. ఆ గాలి ఈ క్షణానికే. క్షణం క్షణం పీల్చుతూ ఉంటే ఎన్ని క్షణాలైనా బ్రతుకుతాం. అలాగే రోజు రోజు ఆనందంగా జీవించ గలిగితే ఎన్ని రోజులైనా ఆనందంగా బ్రతక గలం.

మన శక్తిని ఉపయోగించుకొని మనం చేయ వలసిన విహిత కర్మలను చేస్తూ పోవాలి. ఇతరులు మనకు సహకరిస్తే సహాయం తీసుకోవడంలో తప్పు లేదు. సహాయం అవసరమై ఉండి, ఎవరి సహాయము మనకు అంద నపుడు భగవంతుని ప్రార్థించాలి. అద్భుతమైన సహాయాన్ని అచ్యుతుడు అందిస్తాడు.

మనం చేసే కార్యాలు మనకు తృప్తి నిస్తే చాలు. ఇతరులకు మనల్ని మనం ఋజువు చేసుకో వలసిన అవసరం లేదు. మనం సన్మార్గంలో చరిస్తున్నా, ఇతరులు మనది దుర్మార్గం అని ఊహించుకుంటే, వాళ్ళను అలా ఊహించుకోనీ. అదంతా వాళ్ళ సమస్యే గాని మనది కాదు.

మోపే వారు నిందలు ఎందరో
మోసే వాడివి కాబోకు
కాకి కూతలు ఎవరికి మధురము
కోకిల రవమే కమనీయము
సహనమె సంపద పగయే ఆపద
సద్గతి కిదియే సోపానము
రామ రామ జయ రాజారామ్
రామ రామ జయ సీతారామ్ అని రామజోగి చిట్కా.

నా కేదో లేదు. నేను చాలా చిన్నవాణ్ణి అనే న్యూనత భావం కూడా దూరం కావాలి. అప్పుడే వర్తమానం ఆనందంగా సాగుతుంది.

న్యూనతలు, అభద్రతలు అసౌకర్యాన్ని కల్పిస్తాయి. సుఖం లేకుండా చేస్తాయి. మనకు ఏమి లేదని ఈ విచారము? లేక, ఎవరికో ఏదో ఉంది అనేది మన ఆరాటమా? ఎవరికి ఏదుంటే మన కెందుకు? మనకు అవసరం లేనివి ఎంత గొప్పవి అయితే మాత్రం ఏం ప్రయోజనం? భాగ్యాల పేరిట భారాల్ని ఎత్తుకోవడం తేలికే. కాని, బ్రతికినంత కాలం భారాల్ని మోయడం తేలిక కాదు.

uneasy lies the head that wears the crown

కిరీటం ధరించిన తలకు అసౌకర్యమే ఉంటుంది అంటాడు షేక్స్పియర్. ఇది అక్షర సత్యం.

ఇకపోతే, మనకు లేనివే మనకు నిరాశను కలిగిస్తాయి. మనకు ఏమి లేదని నిరాశ పడాలి? భగవంతుడు మనవాడు. ఇక మనకు లేని దేముంది? ఇది అర్థమైతే వర్తమానం వరప్రదమే.

భవితవ్యం భవత్యేవ

భవిష్యత్తును గూర్చి ఎవరు ఎన్ని కలలు గనినా అడ్డు తగిలేవారు ఎవ్వరూ లేరు. కాని, ఒక్కటి మనకు అర్థం కావాలి. రేపటిని గూర్చి ఊహాలోకాల్లో మనం తేలి పోవచ్చు. కాని, నేడు చేయగలిగింది మాత్రమే చేయగలం. నేడు చేయ గలిగింది చేస్తే రేపు చూడ గలిగింది చూస్తాం. జరగ వలసింది జరిగి తీరుతుంది (**భవితవ్యం భవత్యేవ**).

ఈ ప్రపంచం వింత లాలికే ఒక సంత. ఇక్కడ కొన్ని కొనేందుకు ఉన్నాయి. కొన్ని కనుగొనేందుకు ఉన్నాయి. నిజం చెప్పాలంటే, మొదటి వాటి కన్నా రెండవ కోవకు చెందినవే ప్రధాన మైనవి.

ఈ ప్రపంచ సంతలో మనం ఏమి చేస్తున్నామో మనల్ని ఇక్కడికి పంపించిన వాడు చూస్తూనే ఉంటాడు. ఇక్కడ ఎవరు దేనిని పొందినా దానిని అనుగ్రహించే వాడు మాత్రం తానే.

అతని దగ్గర ఎన్నో ఉన్నాయి. అన్నీ ఉన్నాయి. శ్రద్ధతో అడిగితే అతడు దేని నైనా ఇస్తాడు. అతడు అన్నీ ఇస్తాడు. కాని, ఒక్కటి మాత్రం ఇవ్వడు. ఎందుకని? అది ఎవ్వరూ అడుగరు కనుక. ఏమిటది? అది ఏదో కాదు. అది తానే. తానే అది.

మాకు అది ఇవ్వు - ఇది ఇవ్వు అని అతని వద్ద ఉన్న వాటిని అర్థించే వారే గాని, భగవాన్! మాకు అవన్నీ వద్దు. నీవే కావాలి అని అడిగే వారు ఎవరున్నారు? ఎందరున్నారు? ఎవరు, ఎందరు అని కాకుండా, ఎవరు అడుగుతారో వారే ధన్యులు (**తే ధన్యాః భువి పరమార్థ నిశ్చితేహాః**).

అవసరం లేని వాటిని విస్మరిస్తేనే, అవసరమైన దానిని స్మరించగలం. (1) గతాన్ని మరచి పోవాలి. (2) వర్తమానంలో ఆందోళన లేకుండా జీవించాలి. (3) భవిష్యత్తును గూర్చిన భయాలను మనసు నుండి దూరం చేసుకోవాలి.

ప్రపంచం బయట ఉంటుంది. కాని పరమేశ్వరుడు లోపల ఉండాలి. భుజాలపై సంసారం ఉంటే తప్పు లేదు. బుద్ధిలో భగవంతుడు దూరమైతే మాత్రం ముప్పు తప్పదు. విత్తం విశ్వానికి - చిత్తం విశ్వపతికి. . . ఇదే రహస్యం. కర్మయోగం రహస్యం.

చేతసా సర్వ కర్మాణి మయి సన్న్యస్య మత్పరః
బుద్ధి యోగ ముపాశ్రిత్య మచ్చిత్తః సతతం భవ ॥

అర్జునా! చిత్తము చేత (**చేతసా - వివేక బుద్ధ్యా**) సర్వ కర్మములను నా యందు (**మయి - ఈశ్వరే, పరమేశ్వరే**) సమర్పించి, మత్పరాయణుడవై, బుద్ధి యోగమును ఆశ్రయించి, సదా నా యందే చిత్తము కలవాడవు కమ్ము! (**మచ్చిత్తః మయ్యేవ చిత్తః, సతతం సర్వదా**) అన్నాడు గీతాచార్యుడు. అందరూ యోగులై, కర్మయోగులై, జ్ఞానయోగులై, జ్ఞానులై తరించెదరు గాక! **ఓం. . . ఓం. . . ఓం. . .**



కైలాసపతీ! కరుణించు




అసారే సంసారే నిజ భజన దూరేఽ జడధియా
భ్రమన్తం మా మంధం పరమ కృపయా పాతు ముచితమ్
మదన్యః కో దీన స్తవ కృపణ రక్షాతి నిపుణః
త్వదన్యః కో వా మే త్రిజగతి శరణ్యః పశుపతే ॥

పశుపతే=హే పరమేశ్వరా!, అజడ=అచేతనముల కన్నా అన్యమైన, పరమ=పరమాత్మా!, అసారే=సారహీన మైనది, నిజ భజన=నిత్య సేవకు, దూరే=దూరమైనది, సంసారే=సంసారము నందు, భ్రమన్తం=పరిభ్రమించు, అంధం=గ్రుడ్డివాడ నైన, మాం=నన్ను, కృపయా=కరుణతో, ధియా=బుద్ధి నొసగుటకు, పాతుం=రక్షించుటకు, ఉచితమ్=యుక్తము, దీనః=దీనుడు, మదన్యః=నా కన్నా మరొకడు, తవ=నీకు, కః=ఎవడు?, కృపణః=దీనులను, రక్షాతి నిపుణః=రక్షించుటలో నైపుణ్య మున్న నీవు, మే=నాకు, శరణ్యః=శరణ్యము, త్వదన్యః=నీ కంటే అన్యమైన వాడు, త్రిజగతి=ముల్లోకముల యందు, కః=ఎవడు?

భావము :- **హే పశుపతీ! పరమేశ్వరా! సారము లేనిది, నీ నిత్య సేవకు దూరమైనది అయిన సంసారము నందు మందమతినై తిరుగుచున్న గ్రుడ్డివాడను. నాపై అపార కరుణ చూపి కాపాడుట యుక్తము. నా లాంటి దీనుడు నీకు మరొకడు దొరకడు. దీనులను రక్షించుటలో నైపుణ్యము గల నీ వంటి దివ్యమూర్తి ముల్లోకాలలో నాకు మరొకడు లభించడు.**



యజ్ఞ సమాపనోత్సవం
పూజ్య గురుదేవులను ఊరేగిస్తున్న దృశ్యాలు











మెహబూబ్ నగర్ లో పూజ్య స్వామీజీ



కర్నూలు యజ్ఞమును
పూర్తి చేసుకుని ఆశ్రమానికి
అరుదెంచిన ఆచార్యులు



శ్రీవ్యాస మహర్షి విరచిత

విశ్వనాథాష్టకమ్



గంగా తరంగ రమణీయ జటాకలాపం
గౌరీ నిరంతర విభూషిత వామభాగమ్ ।
నారాయణప్రియ మనంగ మదాపహారం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్ ॥ 1

భవ్య భాగీరథీ కెరటములతో నిండి ముచ్చటగ ముడిబెట్ట బడిన జడల కొప్పుతో శోభిస్తూ, ఎల్లవేళలా శరీరమున ఎడమప్రక్క గిరిరాజ తనయ విరాజిల్లుచుండెడి విశ్వనాథుని, మన్మథుని మద మణచిన మురారిప్రియుని, వారణాసీ పురప్రభుని భజించు.

వాచామగోచర మనేకగుణ స్వరూపం
వాగీశ విష్ణు సుర సేవిత పాదపీఠమ్ ।
వామేన విగ్రహ వరేణ కలత్రవంతం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్ ॥ 2

మాటల కందని అగణిత గుణ స్వరూపుని, బ్రహ్మ, విష్ణు, దేవతల చేత ఆరాధించబడే అంఘ్రియుగ్మము గల వానిని, తన తనువున వెలుగుచున్న రమణీయ వామభాగము చేతనే 'భార్యా సమేతుడు' గ పిలువబడెడి విశ్వనాథుని, కాశీ పురాధిపతిని సేవించు.

భూతాధిపం భుజగభూషణ భూషితాంగం
వ్యాఘ్రాజినాంబరధరం జటిలం త్రినేత్రమ్ ।
పాశాంకుశాభయ వరప్రద శూలపాణిం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్ ॥ 3

అన్ని భూతగణాలకు అధిపతియైన వానిని, విషనాగులను అలంకరించుకొన్న విమలాంగములతో వెలుగొందు వానిని, పులితోలును బట్టగ జుట్టి, జడలు గట్టిన జుట్టును కొప్పు గట్టిన ముక్కంటిని, అంకుశమును, త్రాడును, అభయ వరద ముద్రను, త్రిశూలమును నాలుగు చేతుల యందు ధరించిన జగత్ప్రభుని, కాశీపుర నాథుని అర్చించు.

శీతాంశు శోభిత కిరీట విరాజమానం
ఫాలేక్షణానల విశోషిత పంచబాణమ్ ।
నాగాధిపా రచిత భాసుర కర్ణపూర్ణం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్ ॥ 4

చల్లని వెలుగులు వెదజల్లే చందురుని గలిగిన మకుటముతో విరాజిల్లు వానిని, నుదుటి కంటి మంటతో మన్మథుని మసిజేసిన వానిని, పెద్ద పెద్ద నాగరాజులు నిండుగ చుట్టుకొని ప్రకాశిస్తున్న కర్ణములు గల వానిని, కాశీనగర ప్రభువైన జగదీశ్వరుని పూజించు.

పంచాననం దురిత మత్త మతంగజానాం
నాగాంతకం దనుజ పుంగవ పన్నగానామ్ ।
దావానలం మరణ శోక జరాటవీనాం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్ ॥ 5

పాతకము లనే మద మెక్కిన ఏనుగులను చీల్చి చెండాడే సింహము యైన వానిని, దానవు లనే విషనాగుల పట్ల గరుత్మంతుని వంటి వానిని, జరామరణములతో కూడిన సంసారశోక మనే దట్టమైన అడవిని దగ్ధం చేసే దావాగ్ని యైన వానిని, వారణాసి పాలకుడైన విశ్వనాథుని ఆరాధించు.

తేజోమయం సగుణ నిర్గుణ మద్వితీయం
ఆనంద కంద మపరాజిత మప్రమేయమ్ ।
నాగాత్మకం సకల నిష్కల మాత్మరూపం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్ ॥ 6

గుణములతో కూడినది - గుణాతీత మయినది అయిన చైతన్యమయ మగు అద్వితీయ స్వరూపము తానే యైన వానిని, ఆనందమయుని, అజేయుని, సాటిలేని వానిని, పాములతో నిండిన దేహము గల వానిని, నిర్వికల్పుడైన పరిపూర్ణుని, ఆత్మ స్వరూపము తానే యైన విశ్వనాథుని, కాశీనాథుని ప్రార్థించు.

రాగాది దోషరహితం స్వజనానురాగం
వైరాగ్య శాంతి నిలయం గిరిజా సహాయమ్ ।
మాధుర్య ధైర్య సుభగం గరలాభిరామం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్ ॥ 7

తనను వేడిన జనులను అక్కున జేర్చుకొను వానిని, రాగద్వేషాది దోషముల కంటని వానిని, విరాగమునకు, ప్రశాంతతకు నెలవైన వానిని, చెంత పార్వతీదేవితో శోభించు వానిని, తన సుకోమల స్వభావము తోను, ధీరత్వము తోను మనోహరముగ తెలియు వానిని, కంఠముపై గరళపు మచ్చతో మంజులముగ గోచరించు కాశీపురపతిని, విశ్వేశ్వరుని స్తుతించు.

ఆశాం విహాయ పరిహృత్య పరస్య నిందాం
పాపే రతిం చ సునివార్య మనః సమాధౌ ।

ఆదాయ హృత్కమల మధ్యగతం పరేశం
వారాణసీ పురపతిం భజ విశ్వనాథమ్ ॥ 8

దురాశను దూరం చేసుకొని, పరనిందను పరిహరించి, పాపకర్మల లోని ప్రవృత్తిని పారద్రోలి, మనసును మననమున నిలిపి, హృదయ కమలమున కొలువై యున్న పరమేశ్వరుని, కాశీపతియైన విశ్వనాథుని ధ్యానించు.

ఫలం

వారాణసీ పురపతేః స్తవనం శివస్య
వ్యాఖ్యాత మష్టక మిదం పఠతే మనుష్యః ।
విద్యాం శ్రియం విపులసౌఖ్య మనంత కీర్తిం
సంప్రాప్య దేహవిలయే లభతే చ మోక్షమ్ ॥ 9

వారణాసీ పురాధిపుడైన పరమశివుని కీర్తించెడి ఈ పుణ్యాష్టకమును పఠించెడి నరులు జ్ఞానమును, ఐశ్వర్యమును, సకల సుఖములను, తరగని కీర్తిని పొంది మరణానంతరం మోక్షపదము నలంకరించెదరు.

విశ్వనాథాష్టకమిదం పుణ్యం యః పఠే చ్ఛివ సన్నిధౌ ।
శివలోక మవాప్నోతి శివేన సహ మోదతే ॥ 10

శివుని చెంత ఈ విశ్వనాథాష్టకమును పఠించెడివాడు శివలోకమును పొంది, మంగళకరుడైన శివుని సన్నిధిలో ఆనందమయుడై భాసిస్తాడు.

ఇతి శ్రీమహర్షి వ్యాస విరచితం శ్రీవిశ్వనాథాష్టకం

సంతాపము



శ్రీమతి జెవరలక్ష్మీ దేవి
సుందర సత్సంగ్, కర్నూలు

ధన్య జీవితం (పాట)

స్వామి సుందర చైతన్యానంద

పల్లవి : తీగకు పందిరి కావాలి
భక్తికి పుణ్యం ఉండాలి
మనిషికి కాంతి రావాలి
మదిలో శాంతి నిండాలి ॥ తీగకు ॥


చరణములు :

(1) పాటకు పల్లవి పువ్వుకు తీగ
ముందే నిలవాలి నెలవై యుండాలి
మోముకు చందనం హరికి వందనం
ముందుగా భక్తునికి అలవడాలి ॥ తీగకు ॥

(2) గుడిలో దీపం గుండెలో రూపం
నాలుకపై నిరతం గోవింద నామం
మదిలో స్మరణం మాధవ ధ్యానం
నియతిగా హారతిగా నిలిచి పోవాలి ॥ తీగకు ॥

(3) పువ్వులు విరిసేది పూజ కోసం
మురిసే మనసులు కృష్ణుని సొంతం
భక్తి ప్రవాహం అఖండ జ్ఞానం
మమేకమైతే ధన్య జీవనం ॥ తీగకు ॥

(4) కన్నుకు కునుకు నేలకు చినుకు
నింపును ఆనందం పంచును అమృతం
అర్చన అనుక్షణం సాధనే ప్రతి క్షణం
దివ్య ప్రసాదం నిత్య మోక్షం ॥ తీగకు ॥



చైతన్య ప్రభంజనం

శ్రీమతి సి.పద్మ

కర్నూలులో 210 వ జ్ఞానయజ్ఞము

కర్నూలు మున్సిపల్ హైస్కూలు ఎగ్జిబిషన్ మైదానములో జనవరి 30 వ తేది నుండి ఫిబ్రవరి 6 వ తేది వరకు పూజ్య గురుదేవులు తమ 210 వ జ్ఞానయజ్ఞాన్ని నిర్వహించారు. సాయంత్రం భగవద్గీత - 12 వ అధ్యాయము - భక్తి యోగముపై, ఉదయం శ్రీ ఆదిశంకరుల దక్షిణామూర్తి స్తోత్రంపై గురుదేవులు ప్రవచించి విశేషంగా జనావళిని ప్రభావితం చేశారు.

ప్రారంభ సభ

సుమారు ఆరు సంవత్సరాల అనంతరం కర్నూలు పట్టణంలో గురుదేవులు యజ్ఞం నిర్వహించడం వల్లనో ఏమో, జనులు అనూహ్యంగా స్పందించారు. ప్రారంభ సభకే మైదాన మంతా నిండిపోయి ఆధ్యాత్మికత పట్ల తమ ఆసక్తిని, ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఆకలి తీర్చే తల్లిగా, శిక్షణ నిచ్చే తండ్రిగా గురుదేవులు తమ శిష్య వాత్సల్యాన్నంతా కర్నూలు నగరవాసులపై కుమ్మరించారు. జనుల హృదయాలలో చెరగని, చెదరని ముద్ర వేశారు. ముఖ్యంగా ఉదయం తరగతులలో దక్షిణామూర్తి స్తోత్రాన్ని గురుదేవులు వ్యాఖ్యానించిన తీరు విశేషాదరణ పొందింది. అనితర సాధ్యంగా సాగిన ప్రవచనాలను జనులు సూది మోపిన నిశ్శబ్దంతో ఆలకించారు. అంత జటిలమైన, గహనమైన ఆధ్యాత్మిక లోతులను పూజ్య గురుదేవులు సశాస్త్రీయంగా, తాత్త్వికంగా, మరెంతో తార్కికంగా విశదపరచి జిజ్ఞాసువులను, ముముక్షువులను అమితంగా ఆకర్షించారు. ఇతర యజ్ఞాల కన్నా ఈ యజ్ఞం ఎంతో విలక్షణంగా, వినూత్నంగా సాగిందని, అదంతా గురుదేవుల కటాక్షమని, తమపై వారు కురిపించిన అనుగ్రహ వర్షమని నగరవాసులు ఉప్పొంగి పలికారు. శ్రోతలు చూపిన శ్రద్ధకి, వారి శ్రవణాసక్తికి గురుదేవులు కూడా ముగ్ధ లయ్యారు.

కర్నూలు సత్సంగ కార్యకర్తలు తమకు కలిగిన ఈ మహదవకాశాన్ని పూర్ణంగా వినియోగించు కున్నారు. అందమైన షామియానాలతో, చక్కటి తివాసీలతో, అద్భుత విద్యు ద్దీపాలంకరణలతో యజ్ఞస్థలిని ఒక శారదా మందిరంగా తీర్చి దిద్దారు.

ఫిబ్రవరి 4 వ తేది సాయంత్రం సభకు హాజరయిన ప్రముఖులు - పత్తికొండ

శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు శ్రీ **కె.ఇ.ప్రభాకర్** గారు మరియు కర్నూలు శాసనసభ్యులు, చిన్ననీటి పారుదల శాఖామాత్యులు శ్రీ **టి.జి.వెంకటేశ్** గారు - వేదిక పైన పూజ్య గురుదేవులకు తమ భక్తి ప్రపత్తులను ప్రకటించు కున్నారు. శ్రీ కె.ఇ.ప్రభాకర్ గారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ : "పూజ్య స్వామీజీ వారి బోధలు జనావళిలో గణనీయమైన మార్పును తెస్తాయి. కర్నూలు పట్టణానికి శ్రీ స్వామీజీ విచ్చేయడం కర్నూలు ప్రజల, ముఖ్యంగా భక్తుల భాగ్యం, పుణ్య ఫలవిశేషం' అని అన్నారు.

శ్రీ ***టి.జి.వెంకటేశ్ గారు మాట్లాడుతూ*** : 'రెండు దశాబ్దాలకు పూర్వం కర్నూలు పట్టణంలో పూజ్య స్వామీజీ నిర్వహించిన ప్రథమ యజ్ఞాన్ని ఆవిష్కరించే మహదవకాశం నాకు లభించింది. సామాన్యంగా వేదాంత మంటే ఏదో కృష్ణా రామా అనుకోవడం అని అందరి అభిప్రాయం. కానీ స్వామీజీ ఆధ్యాత్మిక ప్రబోధాలు వేదాంతాన్ని జనులు ఆచరించేటట్లు, జీవించేటట్లు చేస్తాయి. వ్యక్తులలో పరివర్తన తీసుకొని రావడం స్వామీజీ వారి ప్రత్యేకత.'

'స్వామీజీ వారిని గురించి ప్రధానంగా మీకొక్క విషయం చెప్పాలి. స్వామీజీ వారి క్రమశిక్షణ అనితర సాధ్యం. అది మరెక్కడ కనిపించదు. నేను ప్రారంభ దశలో వారి సభకు కొద్దిగా ఆలస్యంగా రావడాన్ని; ఆనాడు ఆ విషయంలో స్వామీజీ వారు ప్రదర్శించిన ధోరణిని నేను ఇప్పటికీ మరువలేను. ఆ కారణం గానే ఈ రోజు కార్యక్రమానికి నేను 6 గంటలకే, ఇంకా భక్తు లెవ్వరూ రాక ముందే వచ్చేశాను. ఇక్కడకు వచ్చిన తరువాత స్వామీజీ వారు ఆరున్నరకు గాని రారని తెలిసి ఇంటికి వెళ్ళి మళ్ళీ వచ్చా' అని భక్తుల నవ్వులు, కేరింతల మధ్య హాస్య, చతురోక్తులతో పలికారు.

అతిథులకు పూజ్య స్వామీజీ ఆశీస్సులిస్తూ, 'ప్రజలకు నిస్వార్థంగా సేవ లందించే రాజకీయవేత్తలు కర్నూలుకు నాయకులుగా ఉండటం కర్నూలు ప్రజల భాగ్యం. 25 సంవత్సరాల క్రితం జరిగిన సన్నివేశాన్ని ఇప్పటికీ మరువకుండా ఉన్న మంత్రిగారి స్వభావం, ఆయన ప్రజలను ఎప్పటికీ మరచిపోరు అనే దానికి నిదర్శనం' అని అన్నారు. ఆరు సంవత్సరాల క్రితం కర్నూలులో యజ్ఞం నిర్వహించి నపుడు శ్రీ కె.ఇ.ప్రభాకర్, శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి గార్ల ఇంటిలో బస చేసిన విషయాన్ని పూజ్య స్వామీజీ జ్ఞాపకం చేసుకున్నారు.


4 వ తేది సాయంత్రం మంత్రివర్యులు శ్రీ టి.జి.వెంకటేశ్ గారు పూజ్య స్వామీజీని తమ గృహానికి ఆహ్వానించి కుటుంబ సభ్యులతో కలిసి భక్తి ప్రపత్తులతో పాదపూజ నిర్వహించారు. 6 వ తేది ఉదయము దక్షిణామూర్తి స్తోత్రాన్ని పూజ్య గురుదేవులు రెండు గంటల పాటు అద్భుతంగా ప్రవచించి, గ్రంథాన్ని అనూహ్యంగా, అసమానమైన రీతిలో సమాప్తం చేశారు. పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ **కాటసాని రాంభూపాల్ రెడ్డి**

గారు కుటుంబ సమేతంగా సభకు విచ్చేసి, శ్రోతల మధ్య కూర్చొని ప్రసంగాన్ని ఆలకించి, ప్రవచనానంతరం వేదిక పైకి వెళ్ళి పూజ్య గురుదేవులకు పుష్పమాలను సమర్పించి ఆశీస్సులను అందుకున్నారు.

సమాపనోత్సవము

యజ్ఞ సమాప్తి నాడు సాయంత్రం 6.30 గంటలకే మైదానం వేలాది జనంతో క్రిక్కిరిసి పోయింది. పూజ్య గురుదేవులకు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. ఆ సాయంత్రం 2 గంటలు ప్రవచించి భక్తియోగాన్ని మహాద్భుతంగా, ఒక భగవద్విభూతిగా గురుదేవులు సమాప్తం చేశారు. ప్రవచనానంతరం సత్సంగ సభ్యులు పూజ్య గురుదేవులను ఘనంగా సత్కరించారు. శ్రీ అచ్చయ్య గారు గురుదేవులను శాలువతో సత్కరించగా, శ్రీ పెద్దయ్య గారు గురుదేవులకు నూతన వస్త్రాలు సమర్పించగా, శ్రీ వెంకటేశ్వర్లు గారు గురుదేవులను పుష్పమాలాలంకృతుల్ని చేయగా, శ్రీ సత్యనారాయణ రాజు గారు గురుదక్షిణ సమర్పించగా, శ్రీ బాబురావు గారు, శ్రీ లక్ష్మీనారాయణ గారు గురుదేవులకు ఫలాలను, మధుర పదార్థాలను సమర్పించారు. గురుదేవులకు కార్యకర్తలు గజమాలను సమర్పించగా, సత్సంగ అధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు గారు గురుదేవులను సువర్ణ కిరీటంతో అలంకరించారు. అనంతరం, ఈ యజ్ఞంలో పాల్గొని, గురుదేవుల బోధలను ఆలకించాలని ప్రత్యేకంగా అమెరికా నుండి వచ్చిన శ్రీ నాగేశ్వరరావు గారి కుమారుడు శ్రీ నవీన్ కుమార్ పూజ్య గురుదేవులకు సువర్ణ మురళిని సమర్పించారు. సన్మాన కార్యక్రమం సమాప్తమయిన తరువాత వేదిక వద్ద నుండి పూజ్య గురుదేవులను ప్రత్యేకంగా అలంకరింప బడిన ఒక సుందరమైన పూలరథంలో ఆసీనులను జేసి వేలాది మంది భక్తుల విజయఘోషల మధ్య, మంగళవాయిద్యాల సందడుల మధ్య ఊరేగించారు. ఇలా కన్నులపండుగగా, వీనులవిందుగా, **న భూతో న భవిష్యతిగా** కర్నూలు యజ్ఞం సమాప్త మయింది.

7 వ తేది ఉదయం 6.30 గంటలకు భక్తులు కన్నీటితో వీడ్కోలు పలుకగా, గురుదేవులు ఆశ్రమానికి తిరుగు ప్రయాణ మయ్యారు. మార్గమధ్యంలో మెహబూబ్‌నగర్ భక్తులు గురుదేవులకు స్వాగతం పలికి, శ్రీ మురళీకృష్ణాలయానికి తీసుకొని వెళ్ళారు. అక్కడ స్వామిని దర్శించుకొని గురుదేవులు భక్తులను, సత్సంగ సభ్యులను ఉద్దేశించి స్వల్పంగా ప్రసంగించి, వెంటనే బయలుదేరి మధ్యాహ్నం సుమారు 12 గంటలకు హైదరాబాద్ ఆశ్రమం చేరారు. గురుదేవులను వివిధ వాహనాలలో అనుసరించి వచ్చిన వివిధ సత్సంగ కేంద్రాల సభ్యులు ఆశ్రమం అందించిన ఆతిథ్యాన్ని స్వీకరించి, కొంత సమయం విశ్రమించి అనంతరం తమ స్వస్థానాలకు తిరిగి వెళ్ళారు.



పేదలకు వస్త్రదానం చేస్తున్న సుందర సత్సంగ్ - ఎ.టి.అగ్రహారం శాఖ



సుందర సత్సంగ్ - మల్కాజ్‌గిరి శాఖ నిర్మిస్తున్న
సుందర సత్సంగ్ భవనము - భగవాన్ శ్రీ మురళీకృష్ణ మందిరము

మహారాజ పోషకులు

రూ.10,000/-



చి॥ అఖిల్ వాతాత్మజ
అమెరికా



శ్రీమతి ఎమ్.రమాదేవి
మంచిర్యాల



శ్రీ ఎమ్.వెంకటేశ్వర శర్మ
వరంగల్



శ్రీమతి వి.లక్ష్మి నరసమాంబ
శ్రీ వి.వి.సుబ్బారావు
హైదరాబాద్



శ్రీమతి కె.శ్రీదేవి
సికింద్రాబాద్



శ్రీ కె.పవన్ కుమార్
గుంటూరు



శ్రీ వై.లక్ష్మీనారాయణ
బెంగుళూరు



శ్రీమతి సి.పద్మ
శ్రీ డా॥ సి.హెచ్.మోహనరావు
సికింద్రాబాద్



శ్రీమతి ఎమ్.పద్మావతి
శ్రీ ఎమ్.రంగనాథం
తిరుచానూరు



శ్రీమతి ఎ.భారతి
శ్రీ ఎ.రంగయ్య
హైదరాబాద్



శ్రీ పి. ప్రమోద్
అమెరికా



శ్రీమతి వి.విజయ
శ్రీ వి.రంగారావు
ఆశ్రమం



శ్రీ కె.జయపాల్
హైదరాబాద్



శ్రీమతి వి.సుబ్బలక్ష్మి
శ్రీ వి.వి.ఎస్.సీతారామం
హైదరాబాద్



శ్రీమతి పి.ఉమాదేవి
మంచిర్యాల



శ్రీమతి టి.శ్వేత
శ్రీ టి.కృష్ణ కుమార్
హైదరాబాద్